

శ్రీ శ్రీ శ్రీ విక్రమదేవవర్మ మహారాజావారు,
శ్రీ జయపురసంస్థానాధీశ్వరులు.

The Peerless Press, Madras.

PREFACE



The author of this poem, Kavisarwabhauma Sreepada Kristnamurty sastry garu requested me to write a preface to this the latest production of his poetic genius. I declined the request in favour of a more competent scholar from the Andhradesa: but the great poet, for his own reasons, insisted upon my writing it; and so, partly from my regard to this premier classical poet of our age, and partly out of loyalty to the great hero of this poem who is no less than H. H. Sri Rajah Vikramadeva Varma Maharajulumgaru, the present Rajah of Jeypore, I acceded to the request in spite of my sense of incompetance.

This poem which has been written on the lines of a Mahaprabhandham-does full justice equally to the brilliant genius of the illustrious author and to the versatility of the poet-prince who sits now on the throne of Jeypore and is, so to speak, the cynosure of the scholars and poets of the Andhradesa.

The life of Sri Vikramadeva Varma Maharajulumgaru-more particularly the historical event of his accession to tht throne of Jeypore- has been celebrated in this unique poem. Our great Kavisarvabhauma, who is a master-hand in his craft, has poetised this event with such great skill and imagination as make the poem truly wonderful; and I do not know whom to congralulate more- the poet in respect of the hero of the poem or the hero in respect of the

poet who has eulogised him. Each truly fits the other; and such worthy combination is rare in the annals of literature. The greatest Andhra poet of our day to describe the life of this Royal personage who is himself a poet, scholar, dramatist, critic, and a great patron of learning! This combination is reminiscent of the days of Sri Kristnadeva Raya and his poet Laureate, Allasani Peddanarya. May God, in the fullness ot time, vouchsafe a similar relation between H. H. Sri Vikramadeva Varma Maharajulumgaru and Kavisarvabhauma Sreepada Kristnamurty sastry garu!

The subject of the poem has been developed from the peculiarly Indian point of view. It must be remembered that our Kavisarvabhauma is the last great link with our ancient Andhra poetic heritage and, like his great prototype Srinadha, from whom he claims his literary inspiration, he blends, with equal felicity, the elements of realism and of idealism in his work.

The descriptions of the Geography of the Jeypore Samasthanam- of its countless hills and valleys full of mineral and other wealth and containing a great variety of animal and bird life, and of the much more interesting customs and occupations of its people- are true to nature and life so much so that one fancies he is only reading a lesson in verse from a book on Jeypore geography. So also about the history of the Jeypore Kings and their long lineage

tracing from the sun. Practically speaking, no mythological fables and no miraculous episodes have been interwoven in the plain and matter-of-fact story of the long line of the historic house of Jeypore.

Thus it will be seen that our Kavisarvabhauma, like his namesake of the fifteenth century has set before himself the creation of idealized pictures true to the lineaments of the originals. If you compare this poem with similar historical poems like "Krishna Raya Vijayam" and "Narapathi Vijayam" I think the palm of merit for historical and geographical reality and truthfulness should be given to this poem and, in this respect as in some others, the Kavisarvabhauma may be said to have set a new model for our Andhra poets to imitate. Descriptive realism of place and event rather than hyperbole and miracle should be aimed at by poets chiefly in their historical poems.

On one point, I fear, there may not be a complete concensus of opinion and that is the poetic background in which the life of the hero has been depicted. The struggle between Lakshmi and Saraswathi which forms the chief *motif* of the poem, the defeat of Saraswathi, and the flight of the Goddess of Fame- this manner of using the supernatural machinery to glorify the hero is essentially Indian, and though it is possible that there may be some who may not be quite convinced about the naturalness of this method of weaving the plot, yet it must be admitted,

in view of the abundance of the evidence produced by the author in his Preface, justifying his procedure, that he is in goodly company and that he must be judged as an Indian Classical poet following the traditions and taste of his country's literature.

This Poem has the supreme advantage of having been written after the long years of the poet's labour on the Mahabharatam; and the hand that singly finished the translation of the stupendous Epic has acquired an ease and facility- in addition to felicity-- in manipulating the swing of the metre and keeping up the flow of the verse. One meets everywhere, in the smoothly gliding verses, the strong native idiom and the rich harmony of the Telugu language.


As Pope said, "True ease in writing comes from art, not chance, As those move easiest who have learned to dance," so, in this pocm, the life-long poetic toil of the Kavisarvabhauma extending over a period of fifty years and ranging over every kind of literary form has left its imperishable and glorious record of effortless ease in thought and expression!

I fully trust that this noble poem is worthy of the patronage of the great Prince and Poet H. H. Sree Vikramadeva Varma Maha Rajulumgaru.

RAJAHMUNDRY,
23—7—32.

T. ACHYUTA ARO, M. A., L. T.,

విన్నపము



శ్రీశ్రీ విక్రమదేవవర్మమహారాజులుంగారిని నేను సుమారు నలువది సంవత్సరములనుండి యెఱుంగుదును. నాకలావతీపత్రికకు వారు కొన్నికొన్ని వ్యాసములు పద్యములు లోనగునవి వ్రాయుచుండువారు. నేనప్పు డప్పుడు వారిదర్శనము చేయుచుండువాఁడను. వారియందు నాకత్యంతగౌరవమును, నాయందు వారికిఁ బరిపూర్ణానుగ్రహమును గలదు. అట్టి మావిక్రమదేవవర్మగారికిఁ బరమేశ్వరానుగ్రహంబున జయపురరాజ్యము సంక్రమించినది. వారు మహాసంస్థానాధీశ్వరు లైరని వ్రాయుట కెంతయుసంతసించుచున్నాను. జయపురరాజ్యరమాధురంధరులైనంతనే నేకు లమ్మహారాజుపై ననేకవిధము లైనపద్యములు చెప్పుటయుఁ వీరు వారిని సత్కరించుటయుం దెలియ వచ్చినది. నేనును బట్టాభిషేకసమయమునఁ జదువవలయు నని కొన్ని సంస్కృతపద్యములును గొన్ని తెనుఁగుపద్యములును రచించితిని. ఇంతలో నామిత్రులు కొందఱు వారిపై నాటకములు, ప్రబంధములు వ్రాసినట్లు విని నపిమ్మట "అనేకు లమ్మహారాజుపై గ్రంథములు వ్రాయుచున్నారు. నేనిట్లు కొన్నిపద్యములు మాత్రమే వ్రాయుటంత పోలియుండ" దని యింతవితర్కించి తుద కొకప్రబంధము రచించు టొప్పునని నిశ్చయించుకొని విశాఖపట్టణంబున కుం

బోయినంతలో నట నాకుఁ జిరమిత్రు లైన బ్రా॥ ప్రభల లక్ష్మీ నరసింహము పంతులు బి. యె. బి. యల్ గారు నానిశ్చయము నకు మఱింత ప్రోద్బలముఁ గలిగించినారు. అవల నేను నాపురం బునకుం జనుదెంచి యొక్కరాత్రి భోజనానంతరమున శయనించి గ్రంథ మెట్టిదిగా నుండ వలయు నని విచారించుచుండగాఁ "కీర్తికాంతాస్వయంవర" మనుగ్రంథరాజము జ్ఞప్తికి వచ్చినది అది మైసూరుమహారాజు నుద్దేశించి వ్రాయఁబడినది. కీర్తికాంత ప్రపంచ మంతయుఁ దిరిగి యేప్రభువు నాశ్రయింపక మైసూరు మహారాజును వరించినది. ఇదియే యందలికథ. "ఇట్లుగా నొక గ్రంథము వ్రాయుదునా" అని .మొదటిసంకల్పము అంతలో—

"రాజన్ త్వద్వదనాంబుజే భగవతీ వాణీ సదా నృత్యతి
తాం ద్రష్టుం కమలా సమాగతవతీ లోలేతి బద్ధా గుణైః
కీర్తి చంద్రకరీంద్రకుందకుముదక్షీరోదహీరోపమా
త్రాసా దంబునిధీ న్విలంఘ్య తరసా సాద్యాపి విశ్రామ్యతి"

అనుశ్లోక మంతరంగమున స్ఫురించినది. కీర్తికాంత వరించినది యని చెప్పటకంటె నీశ్లోకమున నున్నట్లు దేశములు తిరిగిన దని చెప్పటయే మంచి దని నిర్ణయించి కీర్తికాంతాసంచారమునకు సరస్వతియు లక్ష్మియుఁ గారణ మని తలంచి జయపురరాజ్యలక్ష్మి విక్రమదేవుగారి నొందుటచేతనే వారికీర్తి జగం బావరించుటకుసాధక మగు నని యట్టె గ్రంథము చేయ నిశ్చయించి "విజయలక్ష్మీవిలాస" మను పేరితో శ్రీవారిచరిత్రము, సంస్థానచరి

త్రములోనగుసద్విషయములను క్రోడీకరించి యందుఁ జేర్ప నెంచి యారాత్రి యంతయు దానికిఁ దగినకథాసంవిధానము మనంబునం గూర్చుకొని మరునాఁటి రాత్రి మొదలుకొని యాఱురాత్రు లీ ప్రబంధము రచించి, సర్వజనగ్రాహకముగ దీనికి "విక్రమాభ్యుదయ" మని రెండవపేరు పెట్టి కొన్నినాళ్ళకు జయపురంబునకుం బోయి శ్రీవారి కాంతరంగికకార్యదర్శులును, కవితారసగ్రహణదక్షులును, కవిశేఖరమణులు నగు మ॥ రా॥ రా॥ సెట్టి లక్ష్మీనరసింహము బి. ఏ. గారి సమక్షమున శ్రీవారికి నాగ్రంథ మంతయు జదివి వినిపించితిని. స్తుతు లొల్లనివా రయ్యును వారు నాగ్రంథము పని యొంత 'కళంక' చేయక యానందించి రనియే నేను దలంచితిని. అందులకుఁ గారణము శ్రీవారు భారతాదిమహాపురాణము లన్నియుం దెలిసినపండితు లగుటయే.

ఈగ్రంథమందు విక్రమదేవవర్మగారు విష్ణ్వంశమునఁ బుట్టిరనియుఁ రాజ్యలక్ష్మి వారిని వరించిన దనియు. వారికీర్తి జగమెల్ల నెగఁబ్రాకిన దనియు లోనగుసంగతులు గలవు. ఒకమనుష్యు నిట్లు విష్ణునితోఁ బోల్చ వచ్చునా యని శాస్త్రద్రష్టలు కాని కొందఱు నవనాగరకులకు సందేహము పుట్టవచ్చును. శ్రీవిక్రమదేవవర్మగారు సామాన్యమనుష్యులుగారు. అయినచో నిట్టిమహైశ్వర్యము వారికిం బట్టదు. కొన్ని వేలమైళ్ళ వైశాల్యము గలజయపురసంస్థానమున కధీశ్వరులు. అనేకజనులను బోషించురాజేంద్రులు "అష్టాభిశ్చ సురేంద్రాణాం మాత్రాభి

ర్నర్మతో నృపగ" అనియు "నావిష్ణుగ పృథివీపతిః" అనియుం గలవు. నృపుఁ డష్టదిక్పతులయొక్క యంశములతోఁ బుట్టును. విష్ణ్వంశము లేనప్పుడు పృథివీపతిత్వము రాదు. వీరికిఁ బృథివీపతిత్వము, నృపతిత్వము వచ్చినది. కావున నే నిట్లు వ్రాయుటకుం గారణము కలిగినది. మఱియు నద్వైతమునం జేసి పురుషుఁడే పరబ్రహ్మస్వరూపుఁ డగుచున్నాఁడు. ఇదిగాక వీరితండ్రిగారు ముఖలింగక్షేత్రమునఁ బ్రతిదినమును శివపంచాక్షరి గలబిల్వపత్రములతో శివు నారాధించి తత్ప్రసాదమున వీరిం బడయుట సర్వజనవిదితము. ఎది యెట్లున్నను "మనుష్యమాత్రుఁ డగునొకరాజును, ఇంద్రుఁడు చంద్రుఁడు విష్ణు" వని వ్రాయుట తగ దని పలుకువారు శ్రీమహాభారత మారణ్యపర్వము 185 వ అధ్యాయములో నత్రిగౌతమసంవాదములోని కథ—వైన్యుఁ డనుమహారాజుకడకు అత్రి ధనార్థియై వచ్చి.

"రాజన్ ధన్య స్త్వ మీశ స్త్వం భవి త్వం ప్రథమో నృపః
స్తువంతి త్వాం మునిగణా స్త్వదన్యో నాస్తి ధర్మవిత్"

అని వేడగా నట నున్నగౌతముఁడు గర్హించుచు నిట్లు ధనార్థివై రాజును బొగడ రా దనెను. అట్లనఁగా నత్రి—

"అహ మేవ విధాతా హి యస్మై వేంద్రః ప్రజాపతిః"

అనెను. అంత రికిఁ బెద్దకలహము జరిగినది. అంతలో సనత్కుమారుఁ డట వచ్చి తీర్పరి యై

"రాజా హ్యైవ ప్రథితో ధర్మః ప్రజానాం పతి రేవ చ
స ఏవ శక్ర శ్శుక్ర శ్చ సధాతా చ బృహస్పతిః
ప్రజాపతి ర్విరా ట్సమ్రాట్ క్షత్రియో భూపతి ర్నృపః
య ఏభి స్తూయతే శబ్దైః క స్తం నార్చితు మర్హతి
ఆదిత్యో దివి దేవేషు తమో నుదతి తేజసా
తథైవ నృపతి ర్భూమా వధర్మా న్నుదతే భృశం
తతో రాజ్ఞః ప్రధానత్వం శాస్త్రప్రామాణ్య దర్శనాత్."

ఇట్లు ప్రజలం బ్రోచురాజు నింద్రుఁడు చంద్రుఁడు విష్ణుఁడు రుద్రుఁ డని చెప్ప వచ్చు నని తీర్మానించెను. ఈశ్లోకములయభిప్రాయము గ్రహింపఁ గలిగినచో నాయికాకల్పనము సమంజస మని గ్రహింపకపోరు. ఇందులకుదాహరణముగా విద్యానాథుఁడు ప్రతాపరుద్రీయములో వీరరుద్రుని రుద్రాంశమునను, విష్ణ్వంశమునను బుట్టె నని వ్రాసి యున్నాఁడు. అదియు నావాదమునకుపబలం బగుఁ గాక.

మఱియు నీగ్రంథమందు రాజ్యలక్ష్మి కీర్తికాంతను దేశదేశములు వోఁ దఱిమె నని వ్రాయఁ బడియున్నది. కీర్తికాంత యీదేశమునుండి యాదేశము నాదేశమునుండి యీదేశమును దిరిగిన దనఁగా మొదటిదేశమునఁ గీర్తి లేకపోయిన దని యా

హింప రాదు. వాయువేగమునఁ వేగింపల నలుదండు సంచారము
చేయుచు సర్వదేశములయందును వ్యాపించి తానున్న దనియే
తెలిసికొన వలయును. నా యీవ్రాతకు క్రింద దాని నుదాహరిం
చిన శ్లోకమే ప్రమాణము. ఇది గాక—

"లజ్జా కీర్తి ర్జనకతనయా శైవకోదండభంగే
తిస్రః కన్యా నిరుపమతయా భేజిరే రామచంద్రం
అంత్యప్రాణిగ్రహణసమయే జ్యాయసీ జాతగోషా
భూపైస్సార్థం ఖలు గతవతీ సత్య మాగా ద్దిగంతమ్"

కీర్తికాంత దిగంతములను బొందినది. సముద్రములను
దాటిపోవుచున్న దని చెప్పుటచే దిగంతములందు సముద్రము
లపైన నున్నది గాని తదితరస్థలముల లేదని యెట్లూహింప
రాదో నాగ్రంథమందు నట్లే యూహింప రాదు. మఱియుఁ
బ్రతాపరుద్రీయమందు—

"కీర్త్యా ప్రతాపరుద్రస్య విహరంత్యాం దిగంతరే
పృచ్ఛంతీ దుగ్ధసింధుం కుశల మనుసరం త్యాదరా చ్ఛంకరాద్రిం
స్థాంతే హారిదంతరేషు జగదానందా యశఃకందలాః."

ఇత్యాదులు వేనవేలు కలవు గావున నాకల్పనము సమం
జస మనియే లోకము విశ్వసించుఁ గాక. నే నీగ్రంథమందుఁ

గీర్తికాంత దినదినాభివృద్ధి నొందుచు విశ్రాంతి లేక సర్వత్ర విహ రించుచున్న దనియే వ్రాసితిని. ఆ భాగముం జూచియు నాకల్పన మంగీకరింతురు గాక.

నే నీగ్రంథము వ్రాయుటలో జయపురసంస్థానచరిత్రము శ్రీ విక్రమదేవవర్మగారిచరిత్రముం జెప్పుచు నపూర్వవిధంబున నిట్లు సంవిధానము సంతరించితి ననియు నిది సర్వజనరంజకం బగు ననియు నానమ్మకము. కానీ "ఆపరితోషా ద్విదుషాంనసా ధుమన్యే ప్రయోగవిజ్ఞానం" అని కాళిదాసుఁడు వ్రాసికొనిన ట్లు న్యాయైకదృష్టితో గ్రంథము పరిశీలించినపండితు లిద మిద్ధ మనువఱకు నాసందేహము తీఱనిదే యగుచున్నది. ఎట్లున్నను "లోకోభిన్నరుచిః" యనుటంజేసి యెవరికిఁ దోఁచినట్లు వా రనక మానరు. దానికి నాకింతయుఁ జింత లేదు. నాకు నాయాత్మయే సాక్షి. పండితకవుంహృదయాభిప్రాయములే సాక్షులు.

ఇట్టి నాగ్రంథమును రాజమహేంద్రవరమున బోధనాభ్యా సనపాఠశాలయందుఁ బ్రధానోపాధ్యాయులును, సంస్కృతాం ధ్రాంగ్లభాషావిశారదులును, విమర్శకాగ్రగణ్యులు నగు బ్ర॥ శేకుమళ్ళఅచ్యుతరావుపంతులుఁ యం- యే- యల్- టి గారు

విని నాకోరికపైఁ దా మింగ్లీషున నొకపీఠిక వ్రాసి దయచేసి నారు. దానివలన నా గ్రంథగుణాగుణములు లోకమునకు వెల్లడి కాఁ గలవని నే నిట విస్తరించి వ్రాయక యింతతో విరమిం చుచు లోకజ్ఞులగు పండితాఖండలు లీగ్రంథముం జదివి దీనిపై వారికిం దోఁచినయభిప్రాయమును బత్రికలకుఁ గాని నాకుఁ గాని వ్రాసి దయచేసినచో నే నెంతయుఁ గృతజ్ఞుఁడ నగుదు నని విన్న వించుచున్నాను.

The Nellore Progressive Union.

శ్రీ నెల్లూరు వర్ధమాన సమాజము

కీ॥ శే॥ ధరణికోట వరలక్ష్మమ్మగారి


జ్ఞాపకార్థము

శ్రీ ధరణికోట సుబ్రహ్మణ్యము

శ్రీ తూములూరు వెంకటశివరామయ్య

గారచే బహూకృతము.

విషయానుక్రమణిక



సవరణ

పుట.	పంక్తి	తప్పు.	ఒప్పు.
28	12	దులకరించి	దురగలించి
41	1	మమో	మహో
66	9	లందమ్ములు	లందలమ్ములు
100	6	క్రాగోట	క్రాంగోట
109	1	నాక	నౌక
133	15	గోతమ	గౌతమ
136	5	పట్టుపుఋంగు	పట్టిడుపుర్వు
143	16	యాచరించు	యాదరించు
147	17	అడకున	అడఁకువ
150	20	నుతిక్ష	మతిక్ష
165	4	బుగ	బున

శ్రీరస్తు.

విజయలక్ష్మీవిలాసము,

అను

విక్రమాభ్యుదయము.

ప్రథమోల్లాసము.



ఇష్టదేవతాప్రార్థనాదికము.

మత్సర్వచరాచరాత్మకజగజ్జాలం వహ౯ లీలయా
కుర్వా ణఉదయరక్షణాదిక మవిస్మృత్యా చర న్నేధతే
బ్రహ్మేన్ద్రాదిభి రంచితః పరశివ స్సోఽనంతమూర్తి స్సదా
పాయా ద్విక్రమదేవవర్మనృపతిం శ్రీకృష్ణచంద్రాత్మజమ్.

ఉ. శ్రీ గలభాగ్యశాలి యని చెప్పినమాత్ర నలంతికే మహా
ద్యోగ మెసంగఁ జేయుకలశోదధికన్యకఁ బెండ్లియాడి తే
జోగరిమంబునం దనరుశోభనమూర్తి త్రిలోకవర్తి వాం
ఛాగతిఁ బెం పిడున్ విబుధశర్మకు విక్రమదేవవర్మకున్. 2

చ. మగనియురంబు నాఁబడెడుమబ్బుపయిం బ్రసరించిమించునాఁ
బొగడితఁ గాంచి భక్తులనఁ బొల్చెడుచాతకకోటికిం గృపా
నుగతరసంబు చిల్కుచుఁ గనుంగవ హర్ష మెలర్పఁ బ్రోచునా
జగములతల్లి విక్రముహజారమున న్నివసించు నిచ్చలున్. 3

మ. తలిదండ్రుల్ భజియించుపట్టున విభేదం బింత లేకుండఁగా
వలయుం గాకనివిఘ్నరాజుగుహులుఁడున్ వాంఛింపనిచ్ఛాగతిన్
బొలఁతిం దాను నొకండుగాఁ గలసి స్త్రీపుంభావముం గాంచు వే
ల్పులవేల్పేలుతఁ గృష్ణచంద్రతనుజన్మున్విక్రమార్కప్రభున్.

చ. అరుణశరీరకాంతి దెస లంతర మింతయు లేక నిండుకోఁ
గరముల నాల్గిటం గళయుఁ గంజము పుస్తక మక్షమాలయుం
బరఁగ శివాంకసంస్థ యయి బాలిక వైఖరి భక్తకోటులన్
సురుచిరలీల నేల్ త్రిపురసుందరి విక్రమదేవు నేలుతన్. 5

మ. చతురాస్యంబులనుండి వేదము లజస్రంబుం శ్రవఃపేయ మై
ప్రతిపాదించుచు సుస్వరం బొలయ నాభాషామహాదేవితో
జతనై సర్గ మొనర్చుధాత జయపూస్సామ్రాజ్యసింహాసన
స్థితుఁ డౌవిక్రమదేవవర్మకు నిడున్ దీర్ఘాయురారోగ్యముల్. 6

శా. సీతారాములు రాధికారమణులుం శ్రీమాధవాంశప్రభో
ద్భూతుల్ నానెఱిఁగింపనాజయపురింబొల్పొంది తామొక్కచోఁ
బ్రీతిం భూతల మేలుచేల్పు లెపుడుం బృథ్వీతలాధీశ్వరుం
డై తళ్కొత్తెడువిక్రమప్రభుని నెయ్యం బొప్ప రక్షించుతన్. 7

మ. చతురాస్యంబులునుం జతుర్భుజములుం జంచన్మహాకుండలాం
చితకర్ణంబులు భోగిభోగవరకాంచీప్రాంచితశ్రోణియున్
స్తుతిపాత్రోన్నతకృష్ణగాత్రము దగన్ శోభిల్ల భల్లంబు ను
న్నతిమైఁ దాల్చి తలిర్చుకాళి కరుణన్గావుత న్విక్రమున్. 8

*మ. నయ మింతేనియు లేనికంచి విడి సేనావారము ల్గొల్చి రా
రయ మొప్పం గరి నెక్కి వచ్చి జయపూఃప్రాకారమధ్యంబునం
బ్రియమెచ్చ న్నివసించి మంచి నృపుల న్వేల్గొందుమర్గాంబ ని
ర్భయమున్ శ్రీయుజయంబు గూర్చ్చకరుణన్రక్షించుత న్విక్రమున్

తే. జయపురముకోటలోన విజయ మొసఁగుచు
నరపతులఁ బ్రోవ వెలసినపరమపురుషుఁ
డై నరాధామదనమోహనాహ్వయుండు
దేవుఁ డేలుత విక్రమదేవవిభుని. 10

♦మ. ఇభరాజమ్మున నెక్కి కాననము లద్రీంద్రమ్ములుం దాఁటి భూ
విభుఁ డానందపురీంద్రుచేఁ దగిలి ఠీవిం బూజితుం డై నవ
ల్లభనారాయణదేవుఁ డెల్లశుభముల్ సంధించి శ్రీవిక్రమ
ప్రభుచంద్రుం గరుణించుఁగావుత సమారంభంబులం దీర్చుచున్.

* కంచి విడి = ఈకనకదుర్గ మున్ను కాంచీపురిలో నుండునది. ఈకథ యీగ్రంథమునందు మఱియొకచోఁ గలదు.

♦ ఈకథయు నిందు మఱియొకచోఁ గలదు

మత్తకోకిలము.

వీరవిక్రమదేవనిర్మితవీరభూమివిహారుఁడై
గారవంబున భక్తకోటుల కిష్టార్థము లిచ్చుచున్
నీరజాసనసేవ్యుఁడై తగునీలకంఠుఁ డజస్రముల్
ధారుణీశ్వరుఁడైన విక్రమదేవరాయల న్విదళించుతన్. 12

తే. అష్టదిక్పతులు నవగ్రహములు గరుడ
పాంచజన్యచక్రాదులు ప్రత్యహంబు
శుభఫలప్రదు లగుచు శ్రీసూర్యవంశ
భూషణం బగువిక్రముఁ బ్రోచుచుండ్రు. 13

క. తలఁపునఁ జదురునఁ బెం
పలరెడునాల్కయె యనుగద్దె నాడుచుఁ గవులన్
వెలయింపఁ జేయు శారద
సలలితమతిఁ దలఁతు నే నజస్రము భక్తిన్. 14

క. శాంతు మునీంద్రసన్నుతని
శాంతున్ భక్తాంతరంగచయపరిశాంతున్
గాంతానంతనుతమహో
దంతున్ మతిమంతు నేకదంతుఁ దలంతున్. 15

ఆ. కావ్యశాస్త్రరస ఘను నాగలింగార్య
వర్యు స్మార్తగురుని బ్రహ్మసోమ
యాజి శ్రౌతగురుని వాజపేయాన్వయి
పాపసోమయాజిఁ బ్రస్తుతింతు. 16

*మ. సురభాషం గలభారతార్థములు సంశోధించి శుద్ధాంధ్రమం
దరయం జేసి మహోపకారము చేయం జాలి లోకంబునం
జిరకీర్తిన్ గణియించినట్టికవులన్ శ్రీనన్నపార్యాదులం
గరము ల్మోడ్చి నుతింతు నాకవిత విఖ్యాతిం బ్రవర్తిల్లఁగన్. 17

శా. నేనే గాని కవిత్వ మెవ్వరును సంధింపంగ లే రన్నచం
దానం గావ్యముల న్నిరంకుశగతి న్గల్పించె నేకోవిదుం
డే నెవ్వానికృతుల్ పఠించి కవి నై యిట్లుంటి నో వాని నా
శ్రీనాథు న్మది సన్నుతించెద గురుశ్రీవైభవం బేర్పడన్. 18

క. కవనంబుఁ గూర్చి విద్వ
త్కవు లే మని యన్నఁ గౌతుకంబ యొరుల్ కా
దవు నం చాడిన లోన వ
గవ నలరంగాఁ బ్రబంధకవులకుఁ బనియే. 19

వ. అని యిష్టదేవతాప్రార్థనాదికం బొనరించి గ్రంథముఖంబునం
గవుల కాచారం బగుటం జేసి. 20

కృతి ప్రశంస

ఉ. వ్రాసితి నూఱుకబ్బములు వ్రాసి ముగించితి భారతంబు నేఁ
జేసితి దేశదేశములఁ జెన్నలరార వధానముల్ కళా
భ్యాసము చిత్రచిత్ర మగుపద్ధతి నొప్పెడు నాకడన్ ననున్
భూసురవంశజుం దెలియఁ బోలును వైదికధర్మతత్పరున్. 21

*శుద్ధాంధ్రము = మంచి తెలుఁగునియర్థము.

సీ. మాతాతతాత శ్రీమందపాట్యన్వయ
మండలేశ్వరుచెంత మంత్రియయ్యె
మాతాతతండ్రి విద్యాతత్పరత దేశ
దేశదిగ్విజయంబు తెలియఁ జేసె
మాతండ్రితండ్రి యేమాన్యునిం జూడక
దీవ్యత్తపంబున దేహ మీఁగె
మాతండ్రి కోటరామమహీంద్రుచెంగట
మంత్రిపదంబున మహిమఁ గాంచె
తే. మాసహోదరుఁ డెల్లరమన్నన కగు
పరమవైద్యుఁ డాయుర్వేదపండితుండు
నాకుమారిత కవయిత్రి లోక మెన్నఁ
బదిసృతు లొనర్చె నింతకుఁ బ్రాజ్ఞులార. 22

తే. పాలకొల్లుమహాసభ పండితేంద్ర
పరిసరంబునఁ గవిసార్వభౌమబిరుద
మంది స్వర్ణాభిషేకము నొందినాఁడఁ
గృష్ణకవి యంద్రు నన్నుఁ బండితేంద్రులార. 23

వ. అని పూజ్యపూజాతత్పరుండనై నేనొక్కచక్కనిప్రబంధంబు
నిర్మింపం దలంచి యొక్కనాఁడు విశాఖపట్టనంబునకుం జని
యట నాకుఁ బరమమిత్రుండును సుగుణైకపాత్రుండును సం
స్కృతాంధ్రసాహిత్యవిశారదుఁడును వేదశాస్త్రపారంగతుం

డును న్యాయవాదియు నగు ప్రభలలక్ష్మీనరసింహపండితునిగృహంబున విడిచి యున్న సమయంబున నమ్మతిమంతుండు ప్రసంగవశంబున. 24

—♦ విక్రమదేవవర్మప్రశంస ♦—

♦ఉ. విక్రమదేవవర్మ పృథ్వీపతి నల్వదియేండ్లనుండియు
న్విక్రమదేవతుల్యుఁ డని నీవ యెఱుంగుదు నీకు మిత్త్రుఁడే
సుక్రమపద్ధతిం జనెడు సూరివరేణ్యుఁడు సత్యవాది ని
ర్వక్రపరాక్రమంబునను భాసిలురాజమహేంద్రుఁ డారయన్.

చ. అడుగకయున్న సత్కవుల కక్షరలక్ష లొసంగి ప్రోచుచుం
బుడమిని గల్పవృక్ష మనఁ బొల్చినభోజుఁడు సత్కవిత్వమం
దెడ గలఁ డయ్యు వెండియు మహీపతి విక్రమదేవవర్మ యై
పొడమె నటంచు వానిఁ గవిపుంగవు లెల్లవచింత్రు సత్కవీ. 26

సీ. రచియించియుండె నోఢ్రమున నాంధ్రమ్మున
గీర్వాణమున మంచికృతులు పెక్కు
వచియించి యుండె నవ్వారిగా లక్ష లీ
విశ్వవిద్యాలయవిభవమునకుఁ
బచరించి యుండెను బజ్జ విద్వత్కవి
వర్యులం బెక్కుర వాసి నిలిపి

విక్రమదేవతుల్యుఁడు = [illegible];

ప్రచురించి యుండెను బ్రజల నందఱఁ గన్న
ప్రజ లట్లు ప్రోవంగ భాషణములు
తే. అతఁడు సామాన్యుఁ డనుట గా దఖిలభరత
ఖండవాసులగొద లెల్లఁ బాఱఁ దోల
♦నవతరించినవిష్ణుఁడ యట్లు కాని
నాఁడు జగ మేలుజిష్ణుఁ డనంగ నొప్పు. 27

*సీ. విబుధపాలనమున వెలసిన జిష్ణుండు
ప్రజ కన్న మిడి ప్రోవఁ బరఁగినశుచి
శత్రుమిత్రుల నేల క్షమ నైనసమవర్తి
మునిజనంబులఁ గాచుపుణ్యమూర్తి
తృషితుల నోమ నై దిగుభువనేశుండు
దయ లోక మేల్జగత్ప్రాణకీర్తి
మనుజేచ్ఛలం దీర్చుమహితుఁ డౌధనదుండు
పృథ్వీశ్వరులకు మహేశ్వరుండు
తే. అనఁగ నెగడొంది భూతలమందు నష్ట
దిక్పతులయంశముల నృపతిలకుఁ డగుచు
నవతరించె విక్రమదేవుఁ డనెడుపేర
సాంద్రయశుఁడు రేఖాకృష్ణచంద్రులకును. 28

♦ పదగిఁపు = పరివర్తించు, నా విష్ణుః పృథివీపతిః; అష్టాభిశ్చసురేంద్రాణాం మాత్రాభిర్నిర్మితో నృపః. అనుటంబట్టి విష్ణుఁడని, జిష్ణుఁడని వ్రాయఁబడియె.

* విబుధులు = విద్వాంసులు, దేవతలు; జిష్ణుఁడు = జయశీలుఁడు, చంద్రుఁడు;

క. ముప్పదియేండ్లకుఁ బూర్వము
గొప్పయశంబునను జగతి గొన బై కళలన్
గుప్పెడునీదుకలావతి
నప్పుడు నప్పుడును వ్రాయు నతనిగొనంబుల్. 29

ఉ. ఆతనిపద్యకల్పనల నవ్వారపత్రిక మెచ్చుకొంచు నీ
భూతలవాసులం దెలియ బోధయొనర్చుట నే నెఱుంగుదున్
బ్రీతికిఁ గారణం బపుడ వెల్లడి యయ్యెను నీపయిం గడున్
బ్రీతి గలాఁడతం డనుచుఁ బెక్కులు వల్కఁగ నేటి కయ్యెడన్.

చ. జయపురరాజ్యలక్ష్మి నృపచంద్రుని విక్రమభూతలేంద్రునిం
♦బ్రియమునఁ బొందె నాఁటిసభ వేడుకకయ్యెను మండలేశ్వరుం
డయమును గోరుచుం బలికె నప్పుడు గొప్పకవీంద్రు లెందఱో
నయమునఁబద్యరత్నములు నాల్కలఁగాన్కలనిచ్చిరెచ్చఁగన్

తే. భారతీపత్రికం దాను వ్రాసినట్లు
ప్రభువులకుఁ గన్ను లుండవు పలుకు లుండ
వాలకింపఁగఁ జెవులు లే వట్లు కాక
ప్రజల నరయుదు నే నని పలికె నతఁడు. 32

శుచి = పవిత్రుఁడు, అగ్ని; సమవర్తి = పక్షపాతము లేక సమముగాఁ బ్రవర్తించువాఁడు, యముఁడు; పుణ్యమూర్తి = పుణ్యశరీరముగలవాఁడు, నిరృతి; భువనేశుఁడు = లోకేశ్వరుఁడు, వరుణుఁడు; జగత్ప్రాణకీర్తి = లోకమునకుఁ బ్రాణతుల్యమైన వాఁడను కీర్తిగలవాఁడు, వాయువు; ధనదుఁడు = ధనమిచ్చువాఁడు, కుబేరుఁడు; మహేశ్వరుఁడు = గొప్పప్రభువు శివుఁడు;

♦మండలేశ్వరుడు = డిస్ట్రిక్టు కలెక్టరు.

తరళవృత్తము.
కవులపాలిఁటి కమ్మహీపతి కల్పవృక్షము విద్యలన్
భువి విమర్శముతోడ నెందును బోషణించెడు ధర్మముల్
తవువిధంబున నిల్వరించు నధర్మముల్ విదళించు నిం
దవతరించినవిక్రముం డతఁడౌట విక్రముఁడై తగెన్. 33

మ. సుకవీంద్రుండును బండితేంద్రుఁ డగునాక్షోణీకళత్రుండు దా
నొకమాత్రైన నకారముం బలికిన ట్లూహింపఁగా రామిచే
సుకలుం డాదొరనాల్కఁ గాలిపియె సంస్యూతంబు గానట్లు స
ర్వకవీంద్రుల్మది నిశ్చయించిరి కవీంద్రా! నమ్ము నావాక్యమున్.

మ. శివపంచాక్షరి బిల్వపత్రములపైఁ జిత్రించి వేవేలు గా
శివదేవు న్ముఖలింగదేశమున నాశ్రీకృష్ణచంద్రుండు శా
స్త్రవిధిం జేసినపూజకున్ ఫలముగా జన్మించె నిట్లుర్వినా
ధవరేణ్యుండయి విక్రమార్కవిభుఁ డేతన్మాత్రుఁడే చూడఁగన్.

చ. ప్రభువుల మేమటంచును బ్రభం బ్రకటించుచుఁ గన్నుఁగాన కీ
త్రిభువనమంతయుం దమరె తేల్చి భరించుచు నుండువారు నా
రభసముఁ జూపుచుం బ్రజలరాచుచు నుందురు కొందఱమ్మహా
ప్రభువటుగా కలంతి నని పల్కుచునుండు జనప్రియుండునై.

ఉ. వేషము వేయఁ బోఁ డెపుడు వేడుక లొల్లఁడు సద్గుణంబులన్
భూషలు దాల్చి సర్వజనపూజితుఁడై సుజనైకబోధ్యుఁడై
పోషకతాస్వభావమునఁ బొల్పెసలారుచు నుండు నాఢ్యుఁడై
భాషలు వేయు నేమిటికిఁ బండితుఁ డాతఁడు విక్రమార్కుఁడే.

చ. చదివిన దింతయుం బెలియఁ జాలము వీధిబడిం రవంతయేఁ
జదివెనొ లేదొ శాస్త్రములచర్చ యొనర్చును వేదవాది యై
పొదలును సత్కవిత్వమును బోషణసేయును రాజకీయముల్
సదమలరీతి మంత్రులకు సంతనసేయు న దేమి చిత్రమో. 38

♦మ. ఉదయస్నానము చేసి ప్రత్యహముసంధ్యోపాసనాకృత్యమున్
బదిలం బై నమదిం బొనర్చి వెనుకం బాలామహామంత్రముం
బద నెచ్చం జపియించి దేవళమునం బ్రార్థించి పద్మాలయా
హృదయేశుం భజియించి పిమ్మట నతం డేతెంచు నాస్థానికిన్. 39

మ. చెలఁగ న్నేమము పూర్వజన్మమున నాశ్రీరేఖ తా నెట్టినో
ములు గావించెనొ కాని సద్గుణములం బొల్పొందునవ్విక్రము
న్వలయం గాంచిననాఁటగోలె జను లావిద్యావతి న్నాఁటికో
సలరాజాత్మజ యీమె యంచు వినుతుల్ సాఁగింతు రుర్వీస్థలిన్.

*సీ. సత్సంతతుల నిల్పుజై వాతృకుఁడు సర్వ
చక్రంబులను నేలు సత్ప్రభుండు
దోషాకరుఁడు గానియోషధీశుం డెప్డు
సన్నగింపనికళాశ స్తమూర్తి
యకలంకుఁ డై నమహావిధుం డెందు ని
శాటత్వ మొందనియట్టిరాజు

♦ఉదయము = సూర్యోదయమని యర్థము.

* సత్సంతతులు = పండితసమూహము, నక్షత్రసమూహము, జైవాతృకుడు = ఆయుష్మంతుఁడు, చంద్రుఁడు, చక్రము = భూచక్రము, చక్రవాకము,

గురుగద మొందనికువలయమిత్రుండు
విషరాశిఁ బొడమనివిశదకీర్తి
తే. అతఁ డనఁ బితృపైతామహ మైనరాజ్య
మును దమము వోవఁ బాలించుచును ధరిత్రి
నఖిలధర్మపరాయణుం డగుచుఁ గృష్ణ
చంద్రవిక్రమరాజేంద్రచంద్రుఁ డలరు. 41

తరువోజ.
అతఁ డాశ్వయుజమునం దందుఁ బట్టంబు
నానాఁటికిని బండితాఖండలులును
క్షితిపతుల్ గాయకాగ్రేసరుల్ సుకవి
కేసరుల్ పెక్కురు క్రిక్కిఱియంగ
క్షితి యీనె నో యనఁ జేరుదు రటకుఁ
జెప్ప నేమిటి కయ్యా! శ్రీజయపురము
శతమన్యుపుర మట్లు సర్వసౌభాగ్య
సంపదలుం గల్గి సొరందుఁ గృష్ణ. 42

సత్ప్రభుఁడు = మంచిరాజు, చంద్రుఁడు; దోషాకరుఁడు = దోషములకాకర మైనవాఁడు, చంద్రుఁడు; ఓషధీశుఁడు = ధాన్యాద్యధిపతి, చంద్రుఁడు; కళలు = ఇతిహాసాదులు, కాంతులు; కలంకము = కలుషము, లాంఛనము; మహావిభుఁడు = గొప్పపద్ధతులు గలవాఁడు, పూర్ణచంద్రుఁడు, నిశాటత్వము = రాక్షసత్వము, రాత్రిసంచరించుధర్మము; రాజు = ప్రభువు, చంద్రుఁడు; గదము = ఉభయత్రరోగము, కువలయము = భూవలయము, కలువ; విషరాశి = విషసమూహము, సముద్రము; తమము = అజ్ఞానము చీఁకటి;

క. ఆనాఁటికి నొక గ్రంథము
జానొందం జేసి నీవు చనుదే వలయున్
నానీకు మిత్రుఁ డౌతం
డై నందుల కదియె కాన్క యందము సుకవీ. 43

వ. అని చెప్పిన నే నప్పరమమిత్రునిం దిలకించి. 44

ఉ. పండితవర్య! నీనుడులు పర్వము లయ్యెడుఁ గాని యెందఱో
పండితు లెందఱో కవులు వచ్చెద రచ్చటి కంటి వెందఱో
పాండితి మీఱ గద్యములు పద్యములున్ హావణించి కబ్బముల్
పండితుఁ డైనవిక్రమునిభావ మెలర్పఁగఁ జేయ నం ద్రటన్.

క. అసలువురముం దే ననఁ
గా నెంత నలంతి నాదుకవనంబునకున్
మానవనాథుఁడు మెచ్చెడు
నే నక్కకు దేవలోక మేగం జనునే. 46

వ. అయినం బరమమిత్రాదేశంబు గా దనం గాదు గావున నేను నానేర్చిన తెలుంగున నేదే నొక్క గ్రంథంబు గావింతు నది యెట్టిదిగా నుండవలయు నానతి మ్మనిన నమ్మతిమంతుండు. 47

సీ. నవల రచింపు మన్నం బింగళికపీంద్రు
వెనుక నెవ్వఁడు లేఁడు విడుము దాని
నాటక మన్ననో నాఁటి కొక్కఁడు సేయ
నోపుదు వామాట యుండ నిమ్ము

కావ్యము గావింపఁ గల వన్న విషయసం
దర్భము గా దని తలఁపు వచ్చె
వరపురాణ మొకండు వ్రాయు మన్న న దెంత
యఖిలముదావహం బగునొ కాదొ
తే. ఇన్నియును నేటి కే నొక్కఁ డెసక మెసఁగఁ
జెప్పెదను గ్రొత్తకథ యొండు సేకరించి
ప్రకృతమున కను వగునట్లు ప్రతిభఁ గూర్చి
యొకప్రబంధము గావింపు మొప్ప మిగుల. 48

వ. అది పురాతనాధునాతనసంప్రదాయసిద్ధం బై నియమబద్ధం బై సర్వలక్షణలక్షితం బై ధర్మసంరక్షితం బై మృదుమధుర భరితం బై కవీంద్రసమ్మతచరితం బై క్రియాయోగి యై ప్రకృతోపయోగి యై యుండ వలయు నవల శతాధికగ్రంథకర్తవు నీకుం జెప్ప నేమిటి కనిన నే నట్ల యగుం గావుత మని నాతోఁ చినవిధంబున సంవిధానంబు సంగ్రహించి క్రొత్తమార్గం బను సంధించి యొక్కచక్కనిప్రబంధంబు నిర్మింప నిశ్చయించి గృహంబున కరుదెంచి యొక్కనాఁడు నిధ్యాననిశ్చలమనస్కుండ నై లోలో నించుకకాలం బాలోచించి మదిష్టదైవతం బగు శ్రీబాలాత్రిపురసుందరి నాకుఁ దోఁపం జేసిన తెలుఁగుచఁ గథా నాయకుం గృతినాయకుం జేసి. 49

క. శ్రీమజ్జయపురరాజ్య
శ్రీమహితుం డగుచు సుకవిశేఖరుఁ డగుచున్
♦హేమించువిక్రమార్క
క్ష్మామండలపతికి సకలసన్నుతమతికిన్. 50

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పం బూనినవిజయలక్ష్మీ
విలాసం బనునపూర్వప్రబంధంబునకుఁ గథావిధానం బెట్టి దనిన
నానావిధరాజన్యకథాశ్రవణకుతూహలాయత్తచిత్తు లగునుత్త
మశ్రోతలకు సకలకలాకుశలుం డగుకథకుం డి ట్లనియె. 51

కథా ప్రారంభము.

ఉ. నారదమౌనిచంద్రుఁ డొకనాఁడు జగత్త్రయవృత్తదర్శనే
*చ్ఛారతి సంచరించుచు రసాతలముం గన వచ్చి యిచ్చమై
భారతవర్షమం దయినభాగము లన్నియు మెట్టి మెట్టి త
ద్భూరితరాత్యయంబులకుఁ దోఁపనిచిత్తము తత్తఱింపఁ గన్.

శా. ఏదేశం బెటు లున్న నేమి యగుఁ బో మ్మేనంత చింతింపఁ బో
నీదేశంబు సమస్తధర్మముల కెంతేఁ బుట్టినిల్లన్ యశః
ప్రాదుర్భావముకల్మి మేల్మిఁ గని దివ్యర్షిప్రసేవ్యంబు నై
భూదేవాదృతమై తలిర్చెడు నయో మున్మున్న కాలంబులన్. 53

వ. అని భారతభూమిం దలంచుకొని. 54

♦హేమించు = ప్రకాశించు.

*రసాతలము = భూలోకము

భారతవర్ష ప్రశంసం

సీ. రామకృష్ణాదీశ్వరవరాంశసంభవుల్
ప్రహ్లాదశుకముఖభక్తవరులు
కాళిదాసాదిసత్కవిరాజచంద్రులు
శంకరాదిమతసంస్కారగురులు
పాణినిప్రముఖశబ్దప్రపంచజ్ఞులు
జనకరాజాదివిజ్ఞానఘనులు
శిబికర్ణముఖదాతృశేఖరులును వివే
కానందముఖ్యమహామహులును
తే. త్యాగరాజాదిగానవిద్యావిశార
దులు మహాత్ములు పెక్కండ్రు తొల్లి నీవు
కన్నబిడ్డలు నీయశం బెన్నఁ దరమె
దివ్యసద్గుణసముపేత దేశమాత. 55

సీ. శూరాగ్రగణ్యుఁడై వైరులఁ దెగటార్చి
ప్రతిభఁ గన్నశివాజిపార్థివుండు
కటకాదులను గెల్చి కవులసన్నిధిఁ బేర్మి
నందినకృష్ణరాయప్రభుండు
బంగారువర్షము రంగారఁ గురిసి పే
రెన్నికఁ గొనుకాకతీశ్వరుండు
డిల్లిసుల్తాను నోడించి పేరందిన
ఘనుఁడల్లమంత్రియుగంధరుండు

తే. భోజుఁడును విక్రమార్కుఁడు రాజరాజు
శాలివాహనుఁడును దొట్టిశౌర్యనిధులఁ
బెక్కురం గన్నదానవు వీరమాత
వెన్న సామాన్యమే నిన్న హిందుమాత. 56

సీ. మాసోపవాసి యై మంత్ర మనుష్ఠించి
యిష్టార్థసిద్ధియై నెసఁగె నొకఁడు
పవనాశి యై నిష్ఠ బహుతపఃకృతి మూర్తి
నరచేతఁ బట్టి యింపలరె నొకఁడు
పర్ణాంబుభోజి యై పరమేశుఁ గీర్తించి
నిశ్చలచిత్తుఁ డై నెగడె నొకఁడు
ధృతి నిరాహారి యై సతతవ్రతస్థితిఁ
బరమపదం బంది వఱలె నొకఁడు

తే. మీఁదఁ బుట్టలు వెట్టుట యాద లేక
యెపుడుఁ గదలక మెదలక యెండ్లు పూండ్లు
తప మొనర్చి పరాత్పరుఁ దనిపె నొకఁడు
నీకడుపునంద పుట్టి రోలోకజనని. 57

వ. అని మిగుల వగలం బొగలుచు మఱియును. 58

చ. ప్రతియుగమందుఁ బెక్కుతడవల్ చను దెంతును సంతసింతు నీ
క్షితి విడనాడి పోవుటకుఁ జిత్తము పుట్టక యుండు ద్వాపర
ప్రతిభ యడంగ నియ్యుగము వచ్చినపిమ్మట వచ్చి పోయితిన్
గతి యిటు మాఱిపోనెపుడుఁగాంచి యెఱుంగనయో కలిప్రభల్.

తే. బౌద్ధచార్వాకజైనముఖోద్ధతమత
విస్తృతింజేసి యొక్కలివేళ ధర్మ
విధులు చెడి యున్నపట్ల నావిర్భవించి
శంకరుం డుద్ధరించె ముక్తిప్రభావములు. 60

ఆ. ఇట్టివేళ నేఁడు పుట్టు నెవ్వాఁడు వేద
శాస్త్రధర్మవిధులు క్ష్మాతలమున
నిలువఁ బెట్టి వర్ణములు నాల్గు మనుచునో
కర్మభూమి కెట్టిగతి గలుగునో. 61

వ. అని యత్యంతచింతాకులస్వాంతుం డై కొంతవడికి. 62

క. ధర్మగ్లాని యొసంగి య
ధర్మాభ్యుత్థాన మైన తఱి విష్ణుం డి
కర్మభువి నవతరించి వి
నిర్మలగతి గలుగఁ జేయ నేఁ గల నఁడే. 63

వ. కావున నే నిపుడ వికుంఠంబునకుం బోయి వైకుంఠునితో
నియ్యుదంతం బంతయు నెఱింగించి ప్రార్థించెద నని తలంచి
తత్క్షణంబ విష్ణులోకంబునకుం జనియె నదియును. 64

విష్ణులోకవర్ణనము

మ. హరిసేవార్థసమాగతేంద్రప్రముఖదేవాధీశసంభాగ సం
భరితం బై హరిచందనాఢ్యపవనవాసితాన్వితం బై సుధా

పరిశుద్ధోన్నతసౌధచంద్రనిలయప్రాంచత్ప్రభాకీర్ణ మై
సిరితో నొప్పువిఘంత మొప్పెఁ గలశశ్రీవార్ధిచందంబునన్. 65

మ. కులమందారవనాంతరప్రవిలసత్కుల్యామృతాబ్జోచ్చల
త్కలహంసప్రతికూజితోన్నతరవాక్రాంతాచ్ఛసౌధోపరి
స్థలకేళీచలనాతిలాలసమరుద్బాలామణీవాక్య సం
కులశబ్దార్థపునఃపునశ్శ్రవణరక్తుల్ విష్ణుభక్తుల్ పురిన్. 66

ఉ. ఆనగరీలలామమున నద్దమరేఁ జని యాలకించినన్
జానుగఁ దోఁచు శాస్త్రములచర్చయు నర్చితవేదపాఠముల్
కానని వస్తుప్రం గనెడుగాథలబోధలు సాధుసంస్తుతుల్
జ్ఞానకథాప్రసంగములు సంతతము న్వరసౌధవీథులన్. 67

♦సీ. గంగాదితీర్థముల్ గని యెఱుంగనిచెట్టఁ
డడుగునఁ బుట్టించు నమరగంగఁ
గూడుగుడ్డలు లేక కుతిలఁ గుడుచునిస్వుఁ
డాఢ్యుఁడు లక్ష్మీకటాక్షమునకుఁ
పుట్టుపోఁగులును లే కట్టిట్టుపడువేద
కౌస్తుభహారముం గడకఁ దాల్చు
నడుగెడు నడ లేమి నలసెడుబడుగు మేల్
పులుఁగుఁద త్తడి నెక్కి మెలఁగు చుండుఁ

♦ ఇందు విష్ణుసారూప్య మభివర్ణితము.

తే. గత్తెఁ గని జంకుపిఱికి చక్రంబు వట్టు
వెన్నుఁ డనుమాట యొకమాటు విన్న యేని
తిరుపతులయందు నెమ్మను దొరఁగ నేని
యిట్టివా రందు నెందు నున్నట్టివారు. 68

ఉ. అందఱు నూర్ధ్వపుండ్రధరు లందఱు చామనచాయమేనివా
రందఱు శంఖచక్రధరు లందఱు పన్నగవైరి నెక్కువా
రందఱు నల్వఁ గన్నదొర లందఱు నాలుగుచేతు లున్నవా
రందఱు సర్వలోకపతు లందఱు వైష్ణవమూర్తు లప్పురిన్. 69

శా. పూర్ణాస్వాదనముం బొనర్చి వనులం బూఁదేనెలం దుమ్మెదల్
కర్ణాహ్లాదకరంబు గా నెపుడునుం గానంబు గావింప నా
కర్ణింపంబడు విష్ణునామకకథాకావ్యానులాపంబు లా
వర్ణింపం దగు నవ్వైకుంఠనగరీవర్యం బవార్యం బగున్. 70

సీ. లోలోపలికి ఘాలలోచనుఁ డరుదెంచి
వనజాక్షుఁ డెం ... నుచు నడుగు
నంతిపురముచెంత కబ్జజుం డేతెం..
హరిదర్శనార్థి యై యచట నిలుచుఁ
జేరోలగమునకు నారదాదులు వచ్చి
కృష్ణురాకకుఁ బ్రతీక్షించుచుందు
రలహజారముకడ కాగతు లింద్రాదు
లాజ్ఞకై వేచియుం డ్రందు నందు

తే. నట్లధికభక్తిఁ బ్రత్యహ మమరు లెల్లఁ
దన్నుఁ బూజించుచుండ నాదానవారి
క్షీరసాగరకన్యతో గారవార
నధివసించు మహావిభవాంచితుఁ డయి. 71

శా. ఏతాదృగ్విధభాగ్యవైభవముల వీక్షింపఁగా నొప్పి వి
ఖ్యాతిం గాంచినదానిఁ గాంచి మదిలోఁ గౌతూహలంబంది యా
భూతవ్రాతసృడాత్మజుం డెఱిఁగి తత్ప్రాసాదమధ్యంబునన్
జేతఃప్రీతి ఘటించువిష్ణునగరి న్వీక్షించె లక్షించుచున్. 72

క. వరహారమధ్యమణిమం
దరళము వలె సుప్రకాశితం బ్రిజగంబుం
బరఁగించుచు నధికయశో
భరితం బై వెలుఁగుచుండుఁ బ్రాసాద మటన్. 73

వ. అట్టిమహావైభవంబునం బొలుపొందుప్రాసాదరాజంబున నిం
దిరాసుందరీమనోవల్లభుం డై యుండుశ్రీమహావిష్ణువున్ దర్శింపఁ
గోరి ధర్మతత్పరుం డగునాయమునివుఁ డీశాగానంబు సేయుచు
విజయంచేసి హజారంబుకడ జయవిజయులం గాంచి. 74

నారదుఁడు విష్ణులోకమున కరుగుట.

తే. జయవిజయులార! దేవర్షి నయిననేను
నారదుండను విష్ణుసందర్శనంబు

గోరి వచ్చితి సమయంబు కూడి యున్న
చెప్పఁ డిప్పు డాప్రభు వేమి చేయుచుండె. 75

చ. అనవుడు ద్వారపాలకు లహా! మునిచంద్రమ! చంద్రశేఖరుం
డును ద్రుహిణుండు దేవవిభుఁడున్ దిగధీశులుచంద్రసూర్యులున్
మునులును వేల్పులుం గొలువ మోదముతో హరిమాసమేతుఁడై
ఘనతరవైభవంబుతొలుకాడఁగఁ గొల్వయియుండెనియ్యెడన్

క. అని విన్నవింపఁ జతురా
ననతనయుఁడు నెమ్మనమ్మునం బొంగుచు నేఁ
జనుదెంచినఘనకార్యము
వినుచుట కను వయినవేళ విన నయ్యె నహో. 77

వ. అని సంతసించుచు వారిం గాంచి. 78

క. దౌవారికులారా! యీ
నావచ్చుట విష్ణుదేవునకు నెఱిఁగింపం
గా వలయు ననుడు వా రటు
గావింతు మటంచుఁ బోయి కడువేగమునన్. 79

క. చనుఁదెంచి సెలవు వుట్టిం
జను మోమునిచంద్ర! లో నెసంగెడుసభకుం
గనకాసనంబు నీకై
యునిచిరి హరిసన్నిధిన్ సమున్నతగరిమన్. 80

వ. అనిన నారదుండు. 81

ఉ. నారదుఁ డంటిగో నలువనందనుఁ డంటిరొ పోరుకూటికిం
జేరెడుప్రోడ యంటిరొ వచింపుఁడు మీరుడు లాలకించి యే
రే రెటు పల్కిరో ముద మదెట్టి తెఱంగున నుండెనో వినం
గా రహిఁ జేసితిం దెలుపఁగాఁ దలఁపోయుఁడు మీర లిత్తఱిన్.

వ. అనినన్ జయవిజయులు. 83

ఉ. నారదుఁ డేగుదెంచె నని నాల్గ వెలార్చె మనంతలోనె హా
హా రమణించునట్టిసమయంబున నందఱు మెచ్చునట్లు వ్యా
హారము సేయ నేర్చు గలయట్టిఁడు వచ్చెను నంచు నెల్లరుం
గోరిక నాడి రచ్యుతుఁడు కొంచక పంచు మనెం గనుంగవన్.

వ. అమ్మాటలకు నెమ్మనమ్మున సంతస మ్మిగురొత్త నత్తాపసోత్తముండు తత్తరంబున లోనికిం జని మూర్తిత్రయంబునకు మోడ్పుఁగే లర్పించి మించినవేడ్కన్ గీర్వాణుల నెల్ల బహుమానదృష్టిం గలయఁ బరికించి సభాసదులయనుమతంబునఁ దనపే రంకించిన సువర్ణాసనంబున నాసీనుండై యున్నసమయంబునఁ ద్రిలోకేశ్వరుం డగునింద్రుం డతనిం దిలకించి యిల్లనియె. 85

శా. ఈపేరోలగమందుఁ బొందుపడుచా రెల్లన్ భవన్మూర్తివీ
క్షాపేక్షం బచరింతు రందునను నే నాహ్వానముం జేసితిన్
మాపై వత్తువు కేపె వత్తు వనుచు న్మాటయ్యె నెం దేత్రో
నీపట్లన్ శుభ మయ్యెనే పయన మోనిర్నిద్రతేజోనిధీ. 86

క. కలహాశనుఁ డనుపే రీ
తల వ్రాసిరి కాని నీదుదక్షత త్రిజగం
బులతమము వాపఁ దపనుని
బలెఁ దేజము గాంచుఁ గాదె బ్రహ్మాంశభవా 87

ఉ. మాఱటస్వర్గమో యనఁగ మాటకు వచ్చి మునీంద్ర సేవ్య మై
మీఱినధర్మకర్మములు మిక్కిలి యై భువనైకవేద్య మై
మాఱని వైభవంబునను మాయురె నాఁ జనుమర్త్యలోకముం
దేఱిచిఁ జూచి వచ్చితె యెటె నీదగుపుణ్య మగణ్య మెన్నఁగన్.

ఆ. మర్త్య లింత కూడు మాకుఁ బెట్టెద రని
గంపెడంత యాస గలిగి యుందు
మే మ దేమొ కాని యీలోన మాయాస
పూర్ణ ఫలము నొందఁ బోవ దనఘ. 89

తరళవృత్తము.

భరతఖండమునుండి నిచ్చలు వచ్చి ముచ్చట నాపురీ
వరముఁ బ్రవిహరించుచు న్వెలిఁ జాగు పుణ్యకృదగ్రగుల్
సురమునీశ్వర! వాగ లెప్పటిచొప్పునం గన రారు నేఁ
డరయఁ గారణ మేమియో విన నాసఁ జేసితి నెమ్మదిన్. 90

వ. అని యడిగినంతఁ బురందరు నాత్మజుం డుస్సూ యని వెట్ట
నిట్టూర్పు నిగిడించుచు నూరకున్నం గని గోవిందుం డతని
దిక్కుమొగం బై యి ట్లనియె. 91

చ. అడిగెఁ ద్రిలోకవల్లభుఁ డయారె! యిదే మిదమిత్థ మంచు నే
ర్పడ నవఁ జోవు నా కెఱుఁగ రా దస వే నెఱిఁగింప రా దనం
దొడరవు పిమ్మటం దెలుపుమన్ సయిరింపు మటంచుఁ బల్కి వి
వ్వడమువున నూర్పు వుచ్చుచు వివర్ణుగి కై వడి యుండె వేల్పుకో.

వ. అనిన నతం డతని కభివందనంబు చేసి యభిముఖుండై లేచి
యి ట్లనియె. 93

శా. జేజేరాయనియంతవాఁ డసుగ నేఁ జెప్పంగఁ జో కుందునే
రాజవాహ! ధరాతలక్రమము దుష్ప్రారంభమై దుష్టమై
తేజోహీనగతి న్వలార్చుచుఁ గడుం దీనంబ యై పోయె నం
చీజిహాగ్రము పల్కఁ లేదిదగు టెనిట్లుంటిఁ జేస్పాటునన్ 94

క. నా విని తత్తటపాటున
గోవిందుఁడు ధర్మహాని కుతలమునందుం
దావల మగుటకు వగచుచు
దేవర్షిం గాంచి యనియె దీనాననుఁడై. 95

*సీ. రావణాదులఁ బోలురాక్షసాపశదులు
చెలరేఁగి ధరతలఁ జెఱచినారె
కుతల మంతయుఁ ద్రవ్వికొని పోయి సీర్వామి
లోసలఁ గలియంగఁ జోపినారె

---

* ఇందుఁ గొన్నియవతారములు సూచితములు.

వేదశాస్త్రంబులఁ గా దనక హరించి
భూసురోత్తములతో రాసినారె
కొడుకులం దండ్రులు క్రూరులై హింసించి
చెట్టకార్యంబులు చేసినారె

ఆ. నెలకు మూఁడు వర్షములు గురియమిఁ బాడి
పంట లెల్లఁ జెడఁగఁ బ్రజ కృశించి
పోయెనే వచింపు మోయతీశ్వర! నాదు
చిత్తము త్తలపడు తత్తఱించి. 96

వ. నావుడు నావాచంయమి ధరాతలంబునం బ్రబలుదురా
చారంబు లన్నియు నానుపూర్వికగం జెప్పెద నవధరింపు మని
యి ట్లనియె. 97

కలిధర్మవర్ణనము

మ. కలికిం బంచసహస్రవర్షములు లెక్కం జొచ్చిన ప్పూర్వరం
గలధర్మంబులు పోయి వర్ణములు సాంకర్యంబు పాలై దురా
చ్ఛలువర్తిల్లెద రెల్లచోటుల మహాత్ముల్ పోదు రంచుక్ శ్రుతుల్
పలుకున్ సత్యము లయ్యె నప్పలుకు లోపద్మాలయావల్లభా. 98

తే. మఱియు జైనచార్వాకాదిమతము లెసక
మెసఁగు టే కాక బ్రహ్మాదిహీనమతము
లెన్నియో క్రొత్తగాఁ బుట్టి బన్నము లిడు
నుత్తముల కెల్ల నే మందు సోమురారి. 99

మత్తకోకిలము.

వేదశాస్త్రము లన్నవారలు వెక్కిరించుటె కాదు త
ద్వేదపాఠకు లన్నఁ జీ యని తిట్టి కొట్టి బహిష్కృతిం
గాదు నాక పొసర్చుచుందురు కాశ్యపీసురుఁ డన్న నో
వాదు లాడి తృణంబు గాఁ గని పట్టి త్రోసెద రుగ్రతన్. 100

మ. తమవంశంబులయం దనుశ్రుతముగాఁ దర్క్షిత్తువేదమ్ము శా
స్త్రము పోకార్చఁగ సప్తతంతువులమార్గం బెట్టిదో చూడఁ కే
సమయంబందును లౌక్యవర్తనములన్ సంధించి సంధ్యార్చనా
క్రమము న్మాని ద్విజాఘము ల్పరమతప్రాపిష్టులై రక్కటా!

ఉ. బాపఁడు బట్టు నా కచటిబాలకు లెల్లరు స్వీయధర్మముల్
ద్రోపడఁ జేసి హూణకళతోఁ దులఁదూఁగుచు నన్యధర్మచ
ర్యాపరులై ఋషిప్రవచనాదులయందు ననాదరాత్ములై
పాపము పుణ్యమం చనక వర్తిలుచుందురు దుష్టవర్తనిన్. 102

ఉ. మాలఁడు బ్రాహ్మణాంగనఁ గ్రమంబఱి పెండిలియాడు బాపఁడున్
మాలెత నంటగాఁ దివురు మాతయుఁ గూఁతురు నక్క సెల్లెలన్
జోలి యొకింతయుం దలఁపఁ జూడక యోడక గ్రామ్యధర్మమే
పోలు నటంచు దుర్గతులఁ బోవుచు నుండిరి భారతంబునన్.

ఉ. జందెము తీసి వేయుటకు జంకనివారును దండ్రిశ్రాద్ధ మే
మం దొకజన్నిగట్టునకు నర్చన యే మని మానువారు నీ

యందఱు నొక్కదేవునకు నై రొకఁ డంటఁగరాకయుండునా!
మందమతు ల్వచింతు రని మూలల నంబెడువారు నై రటన్.

మ. కులగోత్రంబులు లేవు చూ కనుచు ముక్తుల్ తాను సాజ్ఞాని నాఁ
బలుకం బూనుచు బ్రహ్మ మే ననుచు సర్వంబుక్ సమంబన్న వ
ల్గుల కెందుం గఱ వింత లే గతిమై కూళల్ ప్రసంగించుచుం
జెలులన్ రోయుచుఁ జెల్లువారి ధనముం జేకొంద్రు లోలోపునక్.

సీ. బోడులై మే నెల్ల బూదిపూఁతలు పూసి
కొసఁ గట్టు గోఁచులు కూడఁ దీసి
కాషాయవస్త్రముల్ గట్టి గోఁచులు వెట్టి
యోగిదండ బుల నొడిసి పట్టి
చంకలఁ బులితోలులం కొంగ నగిలించి
తుంబిచెంబులు చేతఁ దులకరించి
కకపాల లాతామునను వ్రేలఁగాఁ గట్టి
పావకోళ్ళం గాళ్ళు పట్టి మెట్టి
తే. జ్ఞానపత్ర మటంచు గంజాయిఁ ద్రావి
చాటుచాటునఁ గల్లు మాంసము మెక్క
మాయబూటకములు పన్ని మహిని దిరుగు
నట్టివారు మహాత్ము లై నట్టివారు. 106

మహాస్రగ్ధరావృత్తము.

వనితాస్వాతంత్ర్యమింతేవలదని విబుధుల్ పల్కుచుండంగవారల్
మనమందుక్ సిగ్గుసుంతేమసలనికతనక్ మానినీత్వంబు వోఁదో

డును గీషం జూడ కేవేశకలకుఁ దమరై డొంక కేదేశ మైనం
జనియుద్యోగంబులొందనభలమెలఁగనిచ్చం బ్రవర్తింతురుర్విన్

చ. మగఁడు మృతింప మార్గగనిమంగళసూత్రము గట్టికొందు రా
మగఁ డసమర్థుఁ డైన విడి మార్గనువుంగొనుచుందరుత్తమం
బగుతమవంశధర్మ మెడయంగ రజస్వల లైన వెన్కనే
మగువలు పెండ్లియాడునటు మానని వయ్యెను శాసనమ్ములున్.

తే. ఉత్తమబ్రాహ్మణుం డయ్యు నూడిగమ్ము
నాచరింప వేదము నన్న మమ్ముకొనఁగఁ
గన్నియల నమ్మి శుల్కము గైకొనంగ
నుండు వరశుల్కమును వృద్ధి నొందు చుండె. 109

క్రౌంచపదవృత్తము.

బాటలు గొట్టెన్ బేఁటలు మెట్టెన్
ప్రబలినధనికుల పస చెడ నెట్టెన్
బోఁటులఁ బట్టెన్ మేటులఁ గట్టెన్
బురభవనములకు బోరియలు వెట్టెన్
ఏటుల కోర్చెన్ బోటు లమర్చెన్
హితులకుఁ గడువెత లెడిఁగియ కూర్చెన్
గూటికి నార్చెన్ మాటికి నేర్చెన్
గుజనులపజి యలకుతలమునందున్. 110

మ. ధరణీదేవకులంబునం బొడమి వేదంబుల్ ప్రమాణంబు గాఁ
బరులంగూర్చి వచించుచుం బయికి సద్భావంబు చాటించుచున్

సురబ్రాహ్మణ గోగణంబులు మొదలు నీచులు వేధింపంగ సం
కరమం దిచ్చగలాఁడయై జనుఁడు దుష్కార్యంబులం దూఁగుచున్

మ. ఎవఁడో నీచుఁడు నీచకార్యముల కై యిట్లున్న నవ్వానిని
దవు నట్లాడి బహిష్కరించుట తగు న్నా దాడ నిట్లుండగా
కవనిన్ బ్రాహ్మణుఁ డన్నమాత్ర సతనిం గష్టంబులం గూర్చి దు
ష్టవచస్సంగతి దూరుచుండి రితరుల్ శ్వశ్రేయస భ్రష్టులై 112

క. దేవబ్రాహ్మణ భక్తియు
నావేదములందు భక్తి యడుగంటుట కా
కేవిధియుఁ దమకుఁ గా దని
యావిధికర్తలను దూర నై రట నధముల్. 113

మ. కలవా రయ్యును లేనివారలకు నల్కం తే నిడం బోక మే
డలు మిద్దెల్ మదనాగముల్ తురగముల్ నారీమణుల్ భూషణం
బులు వేషంబులు తామ కై కొనియు రేపు ల్మాపు లిచ్ఛారతుల్
సఖపంబూని పరంబుగానకథముల్ వర్తింత్రి హింబెంచుచున్.

మ. కలవాఁ డై కులధర్మకార్యము లెదం గైకోక మార్గేంద్లికిం
గులటాసంగతికిం గువాదములకుం గ్రూరస్వభావాళికిం
గులధర్మచ్యుతికిం గుభేదగతికిం గో ల్పిచ్చు నస్వ ప్రశ్యాలం
గలియుం బోయినవారి గౌరవమునం గాంక్షించుఁ గాలాత్ముఁడై.

సీ. కూటసాక్ష్యము లిచ్చుఁ గులసతులను బుచ్చుఁ
గుజనులఁ గని మెచ్చుఁ గులము వ్రచ్చు

బూటకోటులను బల్కు మాటల సుధఁ జిల్కు
బూటకంబునఁ గుల్కుఁ బున్నె మల్కు
బాటసారులఁ గొట్టు బోఁటులఁ జెఱఁ బట్టు
మేటులఁ గోదఁ గట్టు మిగులఁ దిట్టు
మధుమాంసములు మెక్కు మర్యాదలకుఁ డక్కుఁ
బోరాటముల కెక్కుఁ బోరిగ నిక్కుఁ

తే. బోతరించుఁ బరార్థముల్ మ్రుచ్చిలించు
జూదముల మాడుఁ గులటల సురత మాడు
సత్క్రియల రోయు దుష్క్రియల్ సలుప డాయు
దుర్జనవ్యూహ మయ్యెల దుర్జయ మయి. 116

క. భావకవిత్వం బనుచు న
భావకవిత్వంబు సెప్పి పండితులకడన్
ఠీవి విడిచి మెలఁగుకవు లా
భూవలయమునందు నేఁడు పుట్టి రధిపా. 117

ఉ. వాడుకభాష గ్రామ్యమదివాడి ప్రబంధము సేయు టెంతయున్
గూడ దటంచుఁ దొంటికవికుంజరు లాడినమాట లన్నియున్
బూడిదపాలుచేసి పలుపోకలఁ బోవుచు "నెల్త కొత్తడ"
న్నాడుపదంబులం గృతు లొనర్చెదువా రిపు డైరి ధారణిన్.

క. జ్యోతిశ్శాస్త్ర మపార
మ్మేతన్మాత్రంబు నాఁగ నేరికిఁ గాదా

భూతలమున నిపు డది మృష
యై తిరలెడునట్టి దయ్యె ననభిజ్ఞులచేఁ. 119

శా. నాడిజ్ఞానము లేదు ధాతువుల నెన్నం జాల రోగ మే,
జాడం గూడెనొ పట్ట లేరు సకలజ్ఞత్వంబు చాటించుచున్
గూడుం గుడ్డలు లేక వెజ్జులయిమూర్ఖుల్ మృత్యుదూతాభులై
యీడంబోవక సంచరింతు రవనిన్ హీనాతిహీనస్థితిన్ 120

వ. అని చెప్పి మఱియు ననేకదురాచారంబు లితరవర్షంబులందుం బలెఁ దత్సంబంధంబున భరతవర్షంబునందును బ్రబలి యుండె ధర్మంబు నశించె నధర్మం బభ్యుత్థానంబు నొందె నెల్లవర్ణంబులును సంకరంబు లయ్యె వేదవేదాంగంబులకుఁ బ్రవర్తకంబు లేక యుండె నగ్నిష్టోమాదు లంతర్ధానంబు నొందె దయా సత్యశౌచంబులు గగనకుసుమంబు లయ్యె దేవబ్రాహ్మణభక్తి పటాపంచ లయ్యెఁ దనయుండు తల్లిదండ్రుల హింసించునట్టి డయ్యె నంతేవాసి గురుం దిరస్కరించువాఁ డయ్యె భార్య భర్తం బరిభవించె భర్త భార్యం బరిత్యజించె నన్నదమ్ము లొండొరుల నన్యాయంబు గావించిరి న్యాయస్థానంబులు నేతిబీర లయ్యె జపతపస్స్వాధ్యాయంబులు నామమాత్రావశిష్టంబు లయ్యె వేయేల సర్వధర్మంబులును గలిప్రభావంబునవిభ్రష్టంబు లయ్యె నియ్యవసరంబున నెల్లధర్మంబులం బాలించి భూలోకం బుద్ధరించుటకు భారంబు నీయధీనం బై యున్నయది "యదా

యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత, అభ్యుత్థాన మధర్మస్య
తదాత్మానం సృజా మ్యహ " మని ని వచనంబుగలదు
గాపున దానిం బురస్కరించుకొని. 121

సీ. పెనుచేప వై తొలిమినుకుఁదెక్కలికాని
రక్కసిఁ బెన్నీట రాపి తీవు
తాఁబేల వై నీటఁ దరికొండ మునుఁగకుం
డగ నెత్తి వీఁపున డాఁపి తీవు
పోత్రి వై పాతాళమున దూరి బంగరు
కంటిపోఁకునిఁ జావ గంటి తీవు
నరసింహమూర్తి వై నరఁగి భక్తులఁ బ్రోవ
సురవైరి వ్రేల్మిడిఁ దఱఁగి తీవు

తే. వటుగ వై యబ్బలీంద్రు నుక్కడఁచి తీవు
భార్గవుఁడ వై దురాత్ములఁ బాపి తీవు
రాముఁ డై రావణాదులఁ రాసి తీవు
కృష్ణు డై కంసముఖ్యులఁ గెడపి తీవు. 122

క. భారతవర్షంబున కగు
ఘోరవిపత్తులను నీవు కొని యపు డపుడున్
దీరిచి పుచ్చుచునుం టవ
తారంబుల నెత్తి యెత్తి దనుజవిదారీ. 123

క. ఇపుడు మహోపద్రవ మా
విపులాస్థలి నిట్లు పుట్టి వివిధాచార
వ్యపకృతిఁ బొనర్చునది యై
విపరీతం బయ్యెఁ గావవే భూప్రజలన్. 124

వ. అని విన్నవించిన శ్రీమహావిష్ణు వత్యంతకృపారసపోషిష్ణుం డై బ్రహ్మరుద్రేంద్రాదుల దిక్కు మొగంబు వెట్టుటయు నట్టె కాంచి బ్రహ్మదేవుం డి ట్లనియె. 125

విష్ణుని దేవతలు ప్రార్థించుట

క. వేదములు లేని దేశం
బేదే నది మాలపల్లె యే యనఁ జెల్లుక్
గా దన కచ్చటిజనుల స
మాదరమునఁ జూచు టొప్పు నంబుజనాభా. 126

వ. రుద్రుం డి ట్లనియె. 127

తే. వీరశైవవ్రతాచారవిధులు లేని
విషయ మయ్యది చైతన్యవిరహిత మగు
బొందెకుం బురు డయ్యెడు నిందిరేశ!
నీ వవతరించి దానినిఁ బ్రోవ నొప్పు. 128

వ. ఇంద్రుం డి ట్లనియె. 129

క. హోమములు లేనిదేశము
హేమమునకు నెత్తు వచ్చి యెఁసగెఁడునదియే

నే మగు వర్ణాభావం
బై మలమల మాడిపోవు నరయుము దానిన్. 130

వ. దేవత లి ట్లనిరి. 131

చ. ఇలపయి సప్తతంతువులు హీనము లై శ్రుతిచోదితక్రియల్
గలుగమి దేవలోకములు కారియ నొందెడుఁ దిండి లేమి మై
మలమలమాడిపోయెదరమర్త్యులు సర్వముశూన్యమయ్యెడు
జ్జలరుహనాభ! భూతలమునం దలసూపెదు వేగ మాఁగవే.

వ. పితృదేవత లి ట్లనిరి. 133

క. ఇలలో మావంశస్థులు
తిలతర్పణ మాచరింపఁ దివ్వురమి చు మి
త్తలమునఁ దృషితుల మైతిమి
జలజేక్షణ! మమ్ముఁ బ్రోవ సలుపవె కరుణన్. 134

వ. అని దేవ లెల్లరు నెల్లవిధంబులం దెలియ విన్నవించి ప్రార్థించినం బ్రసన్నుం డై పుండరీకాక్షుండు నారదమునీంద్రుదెస్స మొగం బై. 135

శా. నే నింద్రాదిదిగీశ్వరాంశములతో నిర్నిద్రతేజంబు సం
ధానింపం దగి మర్త్యలోకమున విద్యాశీలసద్వృత్త వి
జ్ఞానానందమయంబు విక్రమమహైశ్వర్యాన్వితం బైనపృ
థ్వీనాథాన్వయమందు విక్రముఁడనం బే రంది జన్మించెదన్.

క. నాయవతారంబున కను
వై యొప్పినరాజవంశ మది యెయ్యది యో
యేయది యత్కుల గలదై
తీయం బిడుదేశమగునొ తెలియం జెపుడా. 137

వ. అని యడుగుటయును. 138

ఉల్లాసాంతము.

మ. కవిరాజై కావ్యముల్ రచించి బుధుల్ కైవారముల్ సేయనై
భవ మొప్పం బ్రభువై ప్రభుత్వగరిమన్ భాసిల్లి దానంబునన్
భువిఁ గల్పద్రుమ మన్ యశంబునకు నై పొల్పొందు శ్రీకృష్ణచం
ద్రనరత్నస్ఫురణీ కృపా ప్రభ ప్రదాతస్ఫూర్తి వర్ధిల్లుతన్. 139

గద్యము.

ఇది శ్రీమత్కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి
ప్రణీతంబైన విజయలక్ష్మీవిలాసం బను
నపూర్వప్రబంధంబునఁ
బ్రథమోల్లాసము.

శ్రీ

శ్రీరస్తు.

విజయలక్ష్మీవిలాసము

అను

విక్రమాభ్యుదయము.

ద్వితీయోల్లాసము.

మజ్జయపురరాజ్య
శ్రీమహితుఁడు సూర్యవంశశేఖరుఁడు గుణ
స్తోముఁడు విక్రమదేవ
క్ష్మామండలవిభుఁ డెసంగు శశ్వత్కీర్తిన్. 1

వ. అక్కథకుండు శ్రోతల కి ట్లనియె న ట్లడిగిన శ్రీమహావిష్ణువు విష్వ
మొగం బై చతుర్ముఖుం డొక్కించు కంతర్దృష్టిం దిలకించి యి
ట్లనియె. 2

జయపురాభివర్ణనము.

ఉ. భారతవర్షభాగమున వంగకళింగలమూల లంటి యొం
తే రమణీయ మై నిషధదేశ మెసంగెడు నట్టిదేశమం

దారయ వచ్చెడిన్ జయపురాఖ్యఁ దలిర్చెడురాజధాని నా
నారుచిరాద్రిభూరుహవణాయితనవ్యకలావిలాస మై. 3

ఆ. అలమహేంద్రగిరికి నపరదక్షిణదిశ
దూరదూరముగను దూరుపుంగ
నుమ లనంగఁ బర్వతములపంక్తు లంటి
రాజధాని జయపురం బెసంగు. 4

ఉ. పెట్టనికోట మై పురికిఁ బేర్మి నొసంగెడుకొండచాళ్ళపైఁ
బట్టినమబ్బులం దనిసి పాంథులకుం దిగు లావహిల్లఁ గా
నట్టువపిట్టతండములు నాల్గుకెలంకుల లంకె వెట్టుచున్
గట్టిగఁ గూయ దేవతలకాహళులో యన నిచ్చు ముచ్చటన్.

చ. జలమయపర్వతాగ్రముల సౌరుగఁ దీరినభూరుహంబులన్
గలకుసుమంపుఁదావులను గై కొని వ్రేకన గాక వాఁకలం
బలపల నౌతరంగములభాతి నటించుచుఁ బిల్లవాయువుల్
సలుగడ వచ్చి తాఁకెడు ననారతమెల్లరు హాయిఁ జెందఁగన్.

ఉ. ఆపురిచుట్టునుం గలుగునద్రుల నుండినచందనద్రుమో
ద్దీపితపుష్పవాసనలఁ దెచ్చి సమీరకుమారుఁ డప్పురిన్
జేపులు మాపులుం గలయ జిమ్మి చనంగఁ దదీయసంగతిన్
భూపద మిష్టగంధమునఁ బ్రొల్చెసలారు నజస్ర మెల్లెడన్. 7

ఉ. ఆమని దీమసం బయినయప్పు డనం బని లేదు తత్పురో
భూముల గున్నమామిడులు పూలును బండ్లును లేనియప్పుడున్

గోమలతం బ్రకాశిలుచుఁ గోరిక లీరిక లెత్తఁ జేసి యెం
తో మదికింపుచేర్చుచువియోగులనేర్చు విరాళిఁగూర్చుచున్.

చ. మడవల లోయల స్రిగుల మాఁగి తమంతన వీగి నేలపైఁ
బడి వడి విచ్చుపెంబనసపండ్ల స్రవించెడువేస మొండొకం
డడ గొని జాఱుకప్రపుటనంటులగుంజును రాల్తరందముల్
జడిఁ బడుజుంటితేనియలు జాల్కొని డిగ్గియ తాఁ బురాద్రులన్.

మ. వనమాకందములం జివుళ్లు ప్రియ మొప్ప న్మేసి పుంస్కోకిలల్
వనితల్ దాముసు గూడివేడుకఁ గుహూనాదధ్వానంబురోదోంతరం
బున నిండ న్విడకుండఁ గూయ విని తత్పూర్వాసు లెల్లప్డు హా
యని సంతోష నిమగ్నులై వెతకు డాయం బోవ నీరాత్రులన్.

మ. మును నందాపురరాజధానిగను బెంపుం గన్నతిద్రాజ్య మా
♦ వనదేశంబున నిట్టు నట్టు గుణియింప న్మూఁడువేలైక నౌ
ఘనగవ్యూతివిశాల మై తనరు నాకాశస్పృగద్రీంద్రకా
ననసంచ్ఛాదితసూర్యరశ్మి యయి నానాగ్రామభూయిష్ఠమై.

స. ఇంపొందు నేపురి కీశాన్యమున నీల
కంఠేశ్వరుఁడు మహాకాళితోడఁ
దళుకొత్తు నేయూరి దక్షిణ దిగ్భూమిఁ
బంచముఖేశ్వరస్వామిగృహము

12.01 చదరపు మైళు

భాసిల్లు నేప్రోలిపశ్చిమంబున జగ
న్నాథసాగర మహాన్నాథవరము
మేటిలు నేపీటికోటలో సవితభ
క్తజనైకవర్గ శ్రీకనకదుర్గ

తే. అట్టి జయపురం బొప్పు రాజాధిరాజ
రాజశార్దూలసేవ్య మై రాజలోక
విజయకారణ మై జగద్విశ్రుత మయి 12
♦ రాజభూసమంచిత మయి తేజరిల్లి.

తే. అచట రాధామదనమోహనాలయమున
రాధయును రుక్మిణియుఁ దొట్టిరమ్యవిగ్ర
హములు పెక్కుసాలగ్రావసముదయములు 13
కలవు దర్శనమాత్ర నఘము లడఁచుచు.

మ. పదియార్చేతులతోడ హైమవతి తత్ప్రాకారపర్యంతభూ
పదమం దుండి సముద్భవించి నృపతుల్ భక్తిఁ భజింపఁగ నా
పద లేతెంచెడుపట్ల వానిఁ దలఁపూపం బోవనీ కెప్డు సం
పదలం గూర్చి యనుగ్రహించు రిపులన్ఖండించి తత్రస్థులన్.

ఉ. కోటకు దక్షిణంబునను గోటను మించిన వైభవంబునం
బాటిలి దివ్యసౌధములఁ బ్రస్తుతి కెక్కి సుధావినిర్మితం

♦ రాజభూసమంచితము — నాల్గువర్ణములవారికి నుచితము లగుప్రదేశము లు గల వని శాస్త్రము చెప్పుచున్నది.

♦బోటని సందియంబిడుచు నుండెసుసూర్యమహ ల్మమోన్నతి
న్నాటికి వై జయంతమును మచ్చరమెచ్చఁగ మించునోయనన్.

మ. సకలోర్వీస్థలి నిష్టు నాగరకతల్ స్థాపించుసద్వస్తు వై
ప్రకటింపంబడి సర్వసేవ్య మగుచుల్ భాసిల్లుకాశీసుధల్
సుకరంబై లభియింపఁజేయుటకునై చూపట్టుతోఁపుల్ మహో
త్సుకతంగూర్చుచునేత్రపర్వమగు నందుల్ సర్వభాగంబులన్.

సీ. ఆజయపురరాజ్యమం దిష్టు పదియు నె
న్మిది యగుపరగణాల్ పొదలుచుండు
మల్కనగిరియు, నుమ్మర్కోట, బొరిగుమ్మ,
పొట్టంగియును, గొరాపుట్టి, మాడు
గుల, రామగిరియును, గొట్టపాడును, నంద
పురమును, నవరంగపురము, మోటు,
రాయఘుడయును, నారాయణపట్టణం
బును, గుడారియు, గునుపురము, బిసము

తే. కటకు, కల్యాణసింగుపూర్, కలియ జయపు
ర మ్మనెడుపేళ్ళ నలువొంది కొమ్ముపనుల
నినుపసామానులను లక్కపనులఁ గఱ్ఱ
పనులఁ బొలుపొందు నెంతయుఁ బ్రతిభమీఱ. 17

♦ సూర్యమహల్ — పేష గావున నిట్లు ప్రయుక్తము.

తే. ధాన్యపుంగింజలన్ జగన్మాన్యములగు
పళ్లెరంబులు కురిచీలు నిళ్ళు వినస
కఱ్ఱలును మేజుబల్లలు బుఱ్ఱలు మొద
లై నవస్తువుల రచింతు రాస్థలముల. 18

తే. గోపురము నాపునాపురగోపురములఁ
జెలఁగుసౌవర్ణసాలభంజికలు ప్రోలి
మేలుసింగారమును జూచి మేను మఱచి
మ్రానుపడియున్నయచ్చరచానలనగ. 19

మ. అడవిం బట్టినవారణంబులకు విద్యాబుద్ధులం జెప్పి తో
డ్పడఁ గావింతురు మావటీండ్లవి యటన్ వాహ్యాళిగావించుచుఁ
ప్పుడు నీలాభ్రము లట్టు మెట్టెడుమహాభూధ్రంబు లట్టుం గనం
బడి తత్పత్తనభాగ్యవైభవములన్ బాటించి చాటించెడున్.

శా. బ్రహ్మణ్యుల్ బహుశూరులక్షయధనుల్ ప్రాంచద్ధలశ్రీయుతుల్
బ్రహ్మన్ భార్గవు నర్థినాథు బలునిన్ బాటింప కర్థిం బర
బ్రహ్మం బెంచి శరంబు లూని కృతుల నర్థించి పై ర్వెట్టి యా
బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రజనముల్ భాసిల్లు నెల్ల స్థలిన్. 21

తే. అచటిభటనటికారథహస్తితురగ
ధేనువృషభాపగావనుల్ తేజరిల్లు
నశనిరంభాసుమేరునీలాద్రివాయు
నందినీనంద్యమృతనందనములఁ దెగడి. 22

శా. ఏతాదృగ్విధవైభవంబున జగద్వ్యాప్తాకరం బై ప్రజా
గీతం బై ధర యెల్ల మ్రోయుజయపూర్ కీర్తిప్రతిష్ఠాదులం
బ్రీతిం జేయుచు సూర్యవంశజులు కాశ్మీరంబుల న్వీడి వి
ఖ్యాతం బౌపురి కేగుదెంచి విజయక్ష్మానాథు లై రవ్వలన్. 23

తే. తరణివంశోద్భవులు భరద్వాజగోత్ర
వరులు వారొప్పి రఖండదుర్ఘాదుపాల
నం బొనర్చిరి నిషధదేశంబున నగు
జయపురంబున రాజ్యసంస్థాపనంబు. 24

నందాపుర రాజ్యప్రశంస

క. జయపురము రాజధానిగఁ
బ్రియమునఁ గైకొనక మున్ను విశ్రుతు లాక్ష
త్రియవీరులు నందాపురి
నయమున రాజ్యం బొనర్చి రరిఘస్మరు లై. 25

క. ఆనందాపుర మొకనాఁ
డానందాస్థాన మగుచు నలరారెను న
న్నైనం గుగ్రామం బై
మానటి యీనాఁట నయ్యె మనుజవిరళ మై. 26

ఉ. మాడుగులుం బ్రగల్భ నృపమార్గములున్ వరసౌధవీథులున్
మేడలు మిద్దెలుం గలిగి మేల్మి వహించినప్రోలటంచు నీ

నాఁ డట భూమిఁ ద్రొవ్వినఁ గనంబడు జాలును గట్టడంబులున్
గోడలునుం బునాదు లిదిగోఁ దెలియుం డని చెప్పనొప్పఁగన్.

చ. సెనగలు రాశిఁ బోసినటు చెన్నలరారెడు నొక్కపర్వతం
బను వగు దానిమీఁదఁ జదు నైనప్రదేశము నందు నెక్కఁ డి
గ్గను దగి చల్వజాతిపని గల్గినముప్పది రెండుమెట్లతో
ఘన మగుమంటపం బొకఁడు గ్రాలెడు నిప్పుడునొప్పుగుల్కుచున్.

తే. మున్ను రాజులు నవరాత్రములను దాని
పై నధిష్ఠించి సామంతు లైనరాజ
వరుల రప్పించి కప్పముల్ వారివలనఁ
గొనుచు నుండెడివా రని వినఁగ వచ్చు. 29

క. దేవీనవరాత్రములన్
భూవరులం బిలిచి కప్పములు గొను టుచితం
బై వెలయుజయపురంబున
నీవేళకు ఫాదుషాలయేల్బడియందున్. 30

మ. తొలుతన్ గ్రీస్తుశకాదికాలమునయందున్ శైలవంశీయరా
జులు నందాపురరాజ్య మేలి జగతిన్ శోభిల్లి రవ్వారిలో
పల గంగప్రభు వుత్తరుం డయి రిపువ్రాతంబులం దోలి భూ
తలదేవేంద్రుఁ డనంగఁ బేర్వడసె నిత్యశ్రీవిభుత్వాఢ్యుఁ డై.

మ. ఘనుఁ డాతం డరులన్జయించి జయమున్ గైకొంచుఁ జేఖడ్గమున్
వనధిన్ నెత్తురు వోవఁ గాఁ గడిగి తత్ప్రాంతంబునం గూర్చునా

ఘనతుఁ గాకతపల్లె నిచ్చి క్షితినాథుం డై ప్రజం బ్రోచి పెం
పున భాసిల్లె జగజ్జనప్రణుతసంపూర్ణప్రభావాఢ్యుఁ డై. 32

మత్తకోకిలము.

పుత్రసంతతి లేనియాప్రభుపుంగవుండు నిజైక మా
పుత్రి కామణితో స్వరాజ్యము పూషవంశజుఁ డుత్తమ
క్షత్రియుండు భుజాబలాంచితశౌర్యధైర్యవినిర్జిత
క్షత్రియుండు వినాయకుం డనువిశ్రుతేంద్రుని కిచ్చె మున్. 33

తే. ఆ వినాయకదేవరాజాగ్రగణ్యు
డే జయపురసంస్థానమహీశు లైన
వారికిన్ మూలపురుషుఁ డై వన్నెగాంచె
గంగవంశమునకు నాయకమణి యగుచు. 34

వ. శిలావంశజుం డైనప్రతాపగంగప్రభువునకు జామాతయు నందాపురాధినేతయు జయపురరాజన్యమూలపురుషుండు నగు వినాయకదేవుని జన్మకారణం బైనరాజవంశానుక్రమం బభివర్ణించెద నవధరింపుము. 35

పూర్వరాజవంశానుక్రమణిక

సీ. మూఁడుమూర్తులకును మూల మై యేమూర్తి
విరిసి ముజ్జగముల వెలుఁగు చుండు
నఖిలలోకాధార యగువేదమాతృక
కేవేల్పు తండ్రి యై యెసక మెసఁగుఁ

దమ ముజ్జగించి విశ్వమునకుఁ గన్నిచ్చి
కాలస్వరూపుఁడై క్రాలు నెవఁడు
తనతేజునం గ్రహతతికి నగ్నికిఁ తేజ
మిచ్చి వెలిఁగించెడు నేఘనుండు

తే. అలరు నాతఁడు జగముల కాదిదేవుఁ
డఖిలలోకములకు మిత్రుఁ డరుణమూర్తి
విష్ణుపదదివ్యరత్నము వేదపేటి
రేవెలుంగులదొరతోడు వేవెలుఁగు. 36

వ. ఆ సూర్యదేవునకు మనువు నందనుండై పుట్టె నతని కిక్ష్వా
కుఁడుపొడమి వంశకర్త యయ్యె నతనివంశంబున నక్రమంబుగ
వికుక్షి, కకుస్థుఁడు, ననేనసుఁడు, పృథువు, యువనాశ్వుఁడు,
ధుంధుమారుఁడు, సేనజిత్తు, మాంధాత, పురుకుత్సుఁడు, నన
రణ్యుఁడు, సత్యవ్రతుఁడు, త్రిశంకుఁడు, హరిశ్చంద్రుఁడు, లో
హితుఁడు, హారితుఁడు, సుదేవుఁడు, సగరుఁడు, నసమంజసుఁ
డు, నంశుమంతుఁడు, భగీరథుఁడుఁ, నాభి, మైత్రాయువు,
ఋతుపర్ణుఁడు, సౌదాసుఁడు, విశ్వసహుఁడు, దీర్ఘబాహుఁడు,
రఘువుం బుట్టి పట్టభద్రు లయిరి రఘువుకారణంబుననిక్ష్వాకు
వంశంబురఘువంశంబునాఁబడెరఘువున కజుఁ డజునకు దశర
థుఁడు, దశరథునకు రాముఁడు, రామునకుఁ గుశుఁడు బుట్టిరి.
కుశునివెనుక నతిథి, నిషధుఁడు, పుండరీకుఁడు, క్షేమధన్వుఁడు,

దేవానీకుఁడు, వజ్రనాభి, హిరణ్యనాభి, సుదర్శనుఁడు, బృహా
ద్బలుఁడు, బృహద్రథుఁడు, ప్రతివ్యోముఁడు, భానుమం
తుఁడు, సుప్రతీకుఁడు, పుష్కరుఁడు, బృహద్రాజు, బర్హి,
కృతంజయుఁడు, రణంజయుఁడు, సంజయుఁడు, శాక్యుఁడు,
శుద్ధోదుఁడు, లాంగలుఁడు, ప్రసేనజిత్తు, సురథుఁడు, సుమి
త్రుఁడు లోనగు పెక్కురు రాజన్యులు పుట్టి సాకేతంబు రాజ
ధాని గా పూజ్యరాజ్యపాలనంబు గావించి రంత సుమిత్రు
నన్వయంబున విక్రమార్కుండు విఖ్యాతుం డయ్యె. 37

మ. అతఁడాక్రీస్తునికంటెఁబూర్వమునసూర్యాత్తాన్వవాయంబునన్
స్తుతిపాత్రుం డయి దుష్టులైన శకులఁ దూలించి బాహాబలో
న్నతి దేశవ్యథలూడ్చి పైచి శకముం స్థాపించి రాజేంద్రుఁడై
క్షితి కయ్యుజ్జయనీపురి న్నిలిచి రక్షించెం బ్రజావారమున్.

వ. ఆవిక్రమార్కునియనంతర మతనివంశంబున మహారథి, యతి
రథి, యచలసేన, కనకసేనప్రభృతులు పుట్టిరి. 39

తరళవృత్తము

కనకసేనుఁడు క్రీస్తుపిమ్మటఁ గల్గె సార్ధశతాబ్దముల్
చనినయప్పు డతండు లాహురుచక్కినొప్పుచు ఘూర్జరం
బును జయించి రచించి ద్వారకపొంత వల్లభిపూరటన్
జనపతిత్వ మొసంగఁ జేసెను జాలకాలము లీలమై. 40

వ. ఆకనకసేనునిసూనుండు మహామదనసేనుఁ డాతనిసుతుండు సుదంతుఁడు సుదంతునిపుత్త్రుం డజయసేనుం డతనికుమారుండు గంభీరసేనుం డతండు వల్లభీపురంబున నుండి కాశ్మీరదేశము జయించి జమ్మూనృపాలుం డయ్యె నతనికొడుకు యశోవంతుఁ డాతనివెనుక ననుక్రమంబున మెహర్బానసింహుఁడు, బాలకృష్ణుఁడు, శుభకరణుఁడు, బలభద్రుఁడు, వ్రజలాలుఁడు, హీరాలాలుఁడు, నందలాలుఁడు, మాణిక్యలాలుఁడు, నవలాలుఁడు, మోహానసింహుఁడు, భీమసింహుఁడు, చతురసింహుఁడు, కృపాళుఁడు, జయరాముఁడు, నజయసింహుఁడు, విజయసింహుఁడు, దానసింహుఁడు, సుఖరామసింహుఁడు, సాలగ్రామసింహుఁడు, భక్తిసింహుఁడు, రామభక్తిసింహుఁడు, రాజరాజసింహుఁడు, దీర్ఘబాలసింహుఁడు, సహదేవసింహుఁడు, శివరామసింహుఁడు, నగరాజసింహుఁడు, మహారాజసింహుఁడు, పద్మనాభసింహుఁడు, చమూపతిసింహుఁడు, బలఖండిసింహుఁడు, మదనసింహుఁడు, నతనితమ్ముఁడు సదనసింహుఁడు, సదనసింహునికి నజసింహుఁడు, వానిసంతతిం గ్రమమ్మునఁ గిశోరసింహుఁడు, హృదయేశనందసింహుఁడు, దేవలక్ష్మీసింహుఁడు, కలసింహుఁడు, మాధవసింహుఁడు, నుదయసింహుఁడు, భావసింహుఁడు, శివదానసింహుఁడు, దీననాథసింహుఁడు, భగవాన్‌సింహుఁడునుంబుట్టి ప్రభువులైరి భగవాన్‌సింహుఁడు మల్లికదేవుండు నా వ్యవహరింపఁబడి

క్రీస్తుశకము పదమూడునూర్లతోంబదియెనిమిది లెక్క నడచు
చున్నప్పుడు రాజ్యపాలనంబు గాంచె. 40

జయపురరాజ మూలపురుష చరిత్రము

సీ. మల్లికదేవభూమండలేశ్వరునకుఁ
గుంభరా జనియెడు కొడుకు పుట్టెఁ
గుంభరాజేంద్రునకు స్వరూపసింహుఁ డ
నంతరము వినాయకాహ్వయుండు
యుగళదేవుఁడు నాఁగ ముగురు పుత్రులు పుట్టి
రగ్రజుం డవనికి నధిపుఁ డయ్యె
యుగళుఁ డగ్రభ్రాతఁ దగిలి యుండె వినాయ
కుం డట్లు సేఁతకుం గుదురుకొనక
తే. రాజపుత్రుఁడు గావున రాజ్యహీనుఁ
డగుట కెంతయు సంతాప మంది కుంది
యన్నచాటున నుండుట కనుమతింప
నట్టిచిత్తమునం దిట్టు లాతఁ డెంచె. 41

చ. ఒకరుఁడు పెట్టఁగాఁ దినుచు నుండుట యుత్తమవృత్తి గాదు నే
నొకనికిఁ బెట్టఁగా వలయు నొక్క మహీవలయాధిరాజ్యమున్
బ్రకటభుజాబలంబున నరాతుల గెల్చి గడింపఁ గా నగుం గదా
దికమకలాట మాని పరదేశములం గను టొప్పు నొప్పఁగన్.

క. అలి [illegible] నా
వేళకు లేకుంట మేత వీక్షించి [illegible]
కాల [illegible]
గాలిం [illegible] ప్ర [illegible] 43

వ. [illegible] స్వర్గం జెప్పకుండ నొక్కనాఁ
[illegible] ప్రమత్తమత్త [illegible] ంబులం గొన్ని
నా [illegible] భాగీరథీ జలంబులం దీర్థ
[illegible] తత్ప్రదేశంబున నొక్కవో
[illegible] ంబున నాపేను [illegible]
[illegible] ంద్రియవ్యాపారంబు చా
[illegible] కంఠరంగంబునఁ
[illegible] ప్రార్థించె. 44

శ్రీ మహాపురుషుఁ డీశ్వరుని స్తుతించుట

కవిరాజవిరాజితము.
జయజయ ఘోరతర త్రిపురాసురదారణకారణశౌరిశరా!
జయజయ హైమవతీ [illegible]! నాంద్రజటాధృతగాంగఝరా!
జయజయ సర్వజగత్పరిపాలక! శర్వ! మహేశ్వర! పర్వతశా!
జయజయ చంద్రదినేశ కృశానువిశాలవిలోచన! విశ్వపతీ! 45

భుజంగప్రయాతము.
నిరస్తోద్భవాస్తా! మునిస్వాంతమోపాస్తా!
స్థిరాంచత్సమస్తా! నదీగ్రస్తమస్తా!

[illegible]భ[illegible]నా[illegible]!
[illegible]నా[illegible]కేశా! [illegible]. 46

[illegible]. [illegible] స[illegible]ల[illegible]
[illegible] స[illegible] [illegible] [illegible]
[illegible] [illegible]
[illegible]. 47

కరి[illegible]ము.

[illegible]శ్వర! గిరీశ్వర! [illegible]శ్వర! వర! స
[illegible]దయాకర! [illegible] [illegible] [illegible]!
[illegible]! [illegible]
[illegible]! [illegible] శరణే. 48

మ. భవసంసృష్టిన! పార్వతీధవ! కవిప్రస్తూయమానోన్నతా!
భవ! [illegible]భవ! దేవదేవ! సముదృక్తాఘపాటవి
దవ! [illegible]భవ! [illegible]భవ! [illegible]భై
రవ! లోకప్రభవా! [illegible]భవ! సంరక్షింపు న న్నోశివా!

పంచచామరము.

పిపీలికాద్యజాంత మై ప్రవృత్తి యై నివృత్తి యా
ప్రపంచగోళ మెల్ల నిన్నభావ మీవు కాని దే

రుపఁ గరవంత యేని లేదు రూఢి విశ్వనాథ! నీ
కృపారసంబ మూల మయ్యె నెంతకుం బరాత్పరా! 50

చ. కలితచరాచరాత్మకజగత్ప్రచయం బుదరాంతరంబునన్
నిలిపియు తత్స్వరూప మగునిన్నుఁ బరాత్పరుఁ బ్రస్తుతింపఁగా
జలరుహసంభవాదులకు శక్యము గా దనుచో జడుండ నేఁ
దలఁపఁగ నెంతవాఁడ నెడఁదన్ దయనిల్పు ముమామహేశ్వరా.

సీ. జయ గిరీశసుతేశ ! జయ ఖతీనాశ !
జయ నుతత్రిదివేశ ! జయ గిరీశ !
జయ జగద్భరణాశ ! జయ కృత్తభవపాశ !
జయ జితభవనాశ ! జయ మహేశ !
జయ సర్వవిశ్వేశ ! జయ గౌరవరవేశ !
జయ గుప్తలోకేశ ! జయ హృదీశ !
జయ కలితరమేశ ! జయ కృతబలనాశ !
జయ గతవికాశ ! జయ నదీశ !

తే. జయ సకలభూగతనిదేశ ! జయ సతీశ !
జయ మనోజ్ఞగగనకేశ ! జయ ఋషీశ !
జయ జగద్గతహృత్కోశ ! జయ మహేశ !
జయ రతీశతనువినాశ ! జయ మహేశ ! 52

దండకము. శ్రీమన్మహాదేవ! దేవాదిదేవా! దివౌకస్స్తుతానంత
దివ్యప్రభావా! భవోద్బంధహృన్నామ! దీనావనోద్యత్కీర్తి

భావా! పృథివ్యబ్వాయువ్వాయుతేజోమయమూర్తుండవై విష్టపాంతర్బ
హిర్వ్యాపకత్వంబునన్ సచ్చిదానందరూపుండవై సర్వపూర్ణుండ
వై సర్వవాఙ్మానసాగోచరాత్యంతసూక్ష్మాతిసూక్ష్ముండవై నిర్వి
కల్పుండవై స్వప్రకాశంబున న్వెలుఁగుసర్వేశ్వరా! సర్వపూర్వా!
సమస్తంబు నస్తంగతంబైన నేకాకివై లోకముల్ జోక
గావించి లోనేకముం జేయులోకేశ్వరా! నీకుఁ గాంక్ష కింత
యుఁ లేదు లోకంబులన్ బ్రహ్మవిష్ణ్వాదిరూపంబులం దాల్చి
బ్రహ్మాండకోటుల్ విని ర్మించి రక్షింతు వీశా! సురేశా! భవద్దివ్య
పూర్ణానుకంపాకటాక్షేక్షణంబుం గొనం గాదె బాణాసురుం
డుత్తరుండై వెలుంగొందుటల్ రాజరాజాఖ్యుఁడై పొల్చు
టల్ శ్రీమృకండాత్మజుం డాపదల్ వాయుటల్ వేల్పులల్పేతర
క్ష్వేళదావాగ్నిదాహంబునన్ ప్రగ్గ కింపొందుటల్ గల్గెను
న్నిమహత్వం బనంతంబు లోకత్రయాతీత మత్యద్భుతం
బీవ సర్వేశ్వరేశుండ వెన్నంగ నీయట్టిదేవుండు లేఁడెందు
ని న్నెన్ని వర్ణింప బ్రహ్మాదిదేవాదిదేవుల్ మహాభావులుం
జాల రంచున్ శ్రుతుల్ మాటికిం జాటు నాబోఁటితా మేటి
యేపాటివాఁ డిట్లు ప్రత్యక్షమై యుండుటల్ నాదు
భాగ్యంబు నీదాసదాసానుదాసున్ ననుం బ్రోచి రక్షింపు
మో దేవతాచక్రవర్తీ! మునీంద్రాంతరంగప్రవర్తీ! నమస్తే
నమస్తే నమః. 53

వ. అని యనేకవిధంబులం బ్రస్తుతించి మఱియును. 54

మ. జగతీభారము పూన క్షత్రియుఁడ నై జన్మించితిం గాని పెం
పుగ రాజ్యంబు భరించి భూమిజనులం బోషింప లే నైతి నా
దగుజన్మం బిది వ్యర్థ మయ్యె నని దుఃఖాక్రాంతచిత్తుండ నై
తెగి దేశంబు పరిత్యజించి నిను నర్థింపంగ నే వచ్చితిన్. 55

క. నాకాంక్షితంబు దీర్పుము
కాకుండిన నీదునొసటికంటఁ గని నే
కాకసమజన్మ మీఁగెదు
ప్రాకామ్యము గలుగ నిమ్ము భక్తునియెడలన్. 56

వ. అని ప్రార్థించుచుం దదేకదీక్షుఁగా నేకవింశతిదినంబు లట్లు నిరాహారి నై నియమవ్రతంబు పూని యున్నసమయంబున నొక్క-నాఁడు స్వప్నంబున. 57

ఈశ్వరుఁడు సాక్షాత్కరించుట

సీ. మేలైనమగఱాలడాలు డీలింపఁ జాల్
మేనితో సామేన సానితోడ
వెన్నెల వెదజల్లు క్రొన్నెల సిక నల్లు
పువ్వుతో మువ్వంపునవ్వుతోడ
వెల్లనఁ దల నల్లకల్లోల మాతెల్ల
వాఁకతో హత్తితోల్కోకతోడఁ
చెనుపల్కు-లొల్లనినెన రొల్కు-చల్లని
చూపుతో దొర లేసిరూపుతోడ

తే. నిటలతటముల నంజలిపుటి ఘటించి
వరపితామహశక్రాదిసురులతోఁ
నెమ్మి సేవించు ప్రమథగణమ్ముతోడ
నెదుట సాక్షాత్కరించె నుమేశ్వరుండు. 58

వ. ఇట్లు సాక్షాత్కరించి సాష్టాంగదండప్రణామంబు గావించి ముకుళితకరకమలుండై యున్న రాజకుమారుం గాంచి కరుణాతరంగితాంతరంగుండై గంగాధరుం డిట్లనియె. 59

చ. వినుము కుమార! నీహృదయవీథి నెనసిన వాంఛితార్థ మేఁ
గని విని లో నెఱుంగుదు నిఁకన్ విను మాఁగి మహేంద్రపర్వతం
బునకు నవార్ధ్రశక్తి సిరులం బొల్చెడు నప్పురంబు తద్విభుం
డనఘుఁ డపుత్రకుండు కల దాత్మజ యొక్కతె పెండ్లి కోరుచున్.

స్త్రీవర్ణనము

తే. ఘనుఁడు ప్రత్యగ్రఁ దగునధరాంచలఁ దెఁ
బ్రతను బరివృఢు గెలిచి తదాస్పదమైన
పదవి నాక్రమించె నన నాసుదేహ
మునను బాల్యంబు జాఱి యౌవనము నిండె. 61

క. పెట్టనికోట వె జవ్వన
మట్టె శరీరంబునందు నలుము కొనంగా
నట్టిపదుమెఱుఁగు తెఱఁగున
నట్టిమెడఁ జనులకంటె కాయము దోఁచెన్. 62

క. నవయౌవనంబు కల్మిన్
సువిభక్తం బగుమృగాక్షి సుందరదేహం
బు విభాకరకరవికసిత
మవ్వనరుహ మట్లు దనరె నతికోమల మై. 63

తే. జానుగుల శ్రీ ల్పిఱుందుల దా నడుమున
ళా నుదుటఁ గ్రార పొక్కిటి గోన బొట్టు
ఘ్రాణమున నొత్తు కేం దీర్ఘమును దోఁప
రమణి బుధు లెంతు రక్షర బ్రహ్మ ముఖము 64

తే. కోడెకాండ్రమనుల వట్టఁ గోరు మరుఁడు
పన్నియుంచినవల చుమీా కన్నెకురులు
గాన బెళుకుబేడిస లన నైనకన్ను
లేవు. గాఁబోలు జానుగులాఁగ లంట. 65

క. పున్నమచందురుఁ డగు నా
కన్నియనెమ్మోము బొట్టు కందగు నగ వ
వెన్నెలలు గాయు నెల్లర
కన్నుంగలువలను విచ్చి కనుపిరె నలరున్. 66

తే. మేటితమ్ముంతోడనో లేటవిప్రు
గములతోడనో కడుఁ బోరఁ గలుగునట్టి
యీాపుతోఁ బుట్టి నాఁగ నాయింతియమగు
లరము. గా నొప్పుఁ బోరుబాము ముగనుమ. 67

ఉ. ఆనడ లాయెయొయ్యారములు నాహొంగ సాబలునీటు లాబెండ
గానెఱిచూపు లావగలు నాపస లాతగునేర్పు లాపొరం
బౌనగుమోము నాతళుకు లాపెనువన్నెలు చిన్నెలెన్నఁగా
నానవలాక చెల్లు నది యామరు నేలెడుబోఁటి గాఁ దగున్. 68

వ. అట్టిసౌందర్యవతి యగుకన్యాకాంతామణిం గన్నతండ్రి ప్రతాప
గంగదేవుం డనుకూలవరాన్వేషణంబు సేయుచున్నవాఁడు నీ
వటకుం బొమ్ము నీ కఖిలార్థసిద్ధులుం బొందవచ్చు నని నిర్దేశించి
యర్ధేందుశేఖరుం డంతర్ధానంబు నొందుటయు వినాయక
దేవుండు పరమానందకందళితహృదయారవిందుం డై సుందరీ
వదనేందు సందర్శనేచ్ఛాసందర్భంబు డెందంబున సందడింప
సంభ్రమించి మించినవేడ్క విశ్వేశ్వరానుజ్ఞం బడసి నందాపుర
ప్రయాణోన్ముఖుం డయ్యె నంత నక్కడ నాఁటిరేయి స్వప్నం
బున నందాపురీవల్లభనందన కిందుశేఖరుండు పొడకట్టి. 69

ఉ. కన్నియ నీకు భద్రమగుఁ గావుత జమ్ముపురమ్మునుండి నీ
కన్నివిధంబులం దగినయట్టేఁడు దిట్టఁడు రాజనందనుం
డిన్నగరంబుఁ జూచుటకుఁ నింతటిలో నరుదెంచు వానిసొం
పెన్నఁగ నెంతవారుఁ దగ రించుక చెప్పెద నాలకింపుమా. 70

పురుషవర్ణము

చ. గమగమలాఁడు కుందనముకన్నను మిన్న యనంగ నొప్పు రా
కొమరునిమేనిసోయగము కొన్నిదినంబుల వెల్గుచూమిపై

రహిఁ [illegible] మొ[illegible] మూర్ఛ[illegible]
[illegible] [illegible] నృపాలయు[illegible] కరా౯

చ. పటిమ వెలుగుచుండె [illegible] వెడలిన [illegible]
వరుసలు దీరు [illegible] బద్ధిర [illegible] బాలఁ [illegible]
[illegible] [illegible] నెఱఁ [illegible]
[illegible] [illegible] ప్రముల్

మ. [illegible]

[illegible] నాని [illegible] విశాల [illegible]
యుండు [illegible] మై [illegible]
[illegible] కనుప [illegible]
నిండు [illegible] వేసుల [illegible]. 73

తే. [illegible]
నయనంబులఁ జూచినయంత నతఁడు
మత్స్య [illegible] దిమ్య [illegible]
ములఁ జెలంగినవారె గాని పోల్ప వచ్చు. 74

వ. అని చెప్ప శిరో [illegible] ప్రతాపగంగభూపాలునిస్వప్నంబు
[illegible] బాందెక్కి. 75

క. ఇనకులరాజకుమారు౯
[illegible] డొకసుందరాంగిఁ దెరువెంచెను నిక౯

గనుపిచ్చు వానిం...
వినుతింపం గాం ... 76
సీ. పురుడించు వరితేజమ ... దినకరు
శూరత వాసవ ...
దలపించు గురుబుద్ధి దైవతాచార్యు
...
బాలుపొందిం దను ... వెలుపలం ...
చూపు మారుని ...
సరిపోలు ధైర్యంబున ... హిమ ...
గాంభీర్యమున ...
తే. దమము శమమును శాంతియు దాంతి ...
తపము దానంబు బ్రాహ్మణతర్పణము
శౌచము ... సానుస్మృతి
యలసియ దెక్క కన్యులయందు లేవు. 77

వ. నీ కాలంబున జామాతవైన నీవు ధన్యుం ... వరులంబు
ధన్యతమం బయ్యెం డని ...
డయ్యె నంత నట వినాయకచేవుంప ... మహాంత్ముల
వింధ్యపర్వతంబు దాంటి గోదావరి నుత్తరించి దక్షిణమార్గంబు
పట్టి నడచుచు సరిన్యాసికై భవంబు లోచన ... బగులం
జేసి ... శ్రీమా ... బునకు — ...

దోదూయమానాంతరంగుం డై పరిపరివిధంబులం బరిదేవనంబు
సేయుచు. 78

విరహావర్ణనము

ఉ. చూడకయున్నఁ జూచినటు సుందరిరూపము నామనంబునన్
సూడినయట్లు సొచ్చి నను స్రుక్కఁగఁ జేయుచునుండె నక్కటా!
చేడియ యెద్దియే మహిమ చేకొని యుండెనొ యేమొ కాని-చో
ప్రిడనితాప మిట్లు పచరించి చలింపఁగఁ జేయఁ జాలునే. 79

ఉ. పూవిలుకానివిం డ్లగును బోలిచి చూడఁగఁ జేడెకన్బొమల్
గావున దృష్టిబాణములు గాటముగామెయిఁజొచ్చి నాదుహృ
ద్గ్రావము భిన్నభిన్నములుగా నొనరింప వికార మొంది నే
నీవగఁ జేష్టలం దొఱఁగి యిట్లయి పోతి నిఁకేమి చేయుదున్.

వ. అని మఱియు నతం డనేకవిధదీనాలాపంబులం బచరించుచు
నతిప్రయత్నంబునఁ బ్రయాణంబు సాఁగించుచుండెనంత
నక్కడ నక్కాంతామణియు. 81

క. మనసిజతాపజ్వరమున
మన సెఱియఁగ నెదిరిఁ దన్ను మఱచినగతి గాఁ
దనచెలులు పలుకరించిన
విని విననటులై పొనర్చె వెడఁగుంజెయ్వుల్. 82

చ. ప్రియమునఁ జెంతఁ జేరి కడుబిగ్గరఁ దన్నుఁ గవుఁగిలించె నా
ప్రియుఁ డని మే నెఱుంగ కొగి వెంగలి చేతులు సాచి పట్టిపెం

బయలు గవుంగిలించి తమి వాతెఱకై తనమోము వొగ్గి యే
మిఱుఁ గనరామికిఁ దెలిసి మిక్కిలి గా వగచె న్విరాళియై. 83

ఉ. సరగున లేచి యాకసము సందిటఁ జేర్చెను మోవిపానకం
బరయఁగ మోముఁ ద్రిప్పెడుఁ బ్రియంబున నేమియొ పల్కరించెనున్
జురచురఁ జూచెనుఁ గినిసి పోలెను వ్రాలెను నవ్వెనుం గనుఁ
విరహము నొందెనుం దెలివి వీఁగి నెలంత పురంతచింతయై. 84

వ. ఇట్లు నితాంతచింతాసాగరంబున మునింగి తా నొక్కతయు నొక్కయుపవనంబునకుం బోయి యొక్కపూఁబొదరింటం బడి బడిబడి యడలుచు శరీరపరవశత్వంబున నగపడినవాని నెల్ల నడిగికొనుచు నుండున త్తఱి ధైర్యం బొత్తిగిల్ల బిత్తరి చిత్త విభ్రమంబు నొందినచందం బెఱింగి యదియ సందని యచ్చంపు పచ్చవిల్లు గలపచ్చిబోయ క్రచ్చుకొని వచ్చి విచ్చలవిడిఁ బెచ్చు పెఱిఁగి హెచ్చరికఁ దెచ్చుకొని నిడుదగేదంగి పిడి నడరు వెడఁద చిగు రాకుటమ్మిదమ్మును జుమ్మని తలది మ్మిమ్మని నాలి భూతమ్ము లగు తుమ్మె దలం గ్రమ్మినవారి నారె తీఱి జంట యగు తుంటవిల్లును దళుకు లొలుకు చికిలిచౌవంచములుకులును మేలుగేదంగి వాలుం బలక యుం గొని సుందరంబగు బొందళంబు దొడి తొడిబడ మీను మొసలిసిడంబుల నడరు గులుకుచిలుక తేజీ యరదం బెక్కికొని చిక్కనగుతనదళంబులం గోఁ బుడమితేనిపట్టం జుట్టుముట్టి కట్టిఁ డితనంబున కొడిగట్టి యిట్టట్టనరాని కట్టల్కఁ గలుగ కడకుఁ

గని నాల్గుపెట్టంపసెలకట్టియల [illegible] గొడెచి గట్టిగాఁ గొట్టి
చక్కులా వెట్టం దిట్టె పెఁ మని శేదగా నోమూయమూపమానస
మై మా[illegible]పతి మ[illegible]ల నబాన [illegible]వి[illegible]యన్నై వ్రా
పోరలుబు డా [illegible]విరహానాగిరంబు వెల్లివిరిసె నో యను
వగిది నేత్రగోళంబులఁ గజ్జలాంచిత బాష్పధారాపూరంబు
తోర మై బోరునం దిగఁ గారి కాలువ గట్టి చయుకట్టులం బడి
వెట్టుగని మిట్టిపడి పృథివిఁ బడి హా యిమ్మంచఁ గోకిల కాకు
కాకలిస్వరంబుగ నేడ్చుచుఁ జెచ్చెర [illegible]లఁ జెయిఁ [illegible]
చిప్పలు పడి [illegible]హారంబులు భారంబు లగుట మాడ్చి
నైచి [illegible]లకు [illegible] విప్పి [illegible]
బోసికొని [illegible] పరుగు తగు తిని [illegible] మునిమాప
కేళావిలాసంబులు హృదయంబునం దిడి [illegible]
తతి నతంచు [illegible] శ్లిష్టముగ [illegible] లేచి యగ్గజగామిని
కన్నులఁ దెఱచి నలుదిక్కులం గలయ వెదకి కానక స్రుక్కి-
పలుమాఱు వినిని దూఱుచు మున్నె [illegible]న కన్నరు కరతలం
బున నొత్తుకొనుచుఁ బ్రజవికారంబుల స్తంభప్రళయకోమాం
చాదిసాత్త్వికాష్టచేష్టలకుం బాలుపడి సర్వరసపాకంబు చేసిన
పశువుపగిదిఁ బెల్లాకాటంబున నిలిచినచోట నిలువక కూరు
చుండినచోటం గూరుచుండక యన్నపానీయంబులు వర్జించి
యుతకృష్ణవహారంబులు చాలించి తదేకధ్యానధారణామున

[illegible] 85

[illegible]

క. [illegible]
[illegible]
[illegible]
[illegible] 86

తే. [illegible] సించు
దిష్ట [illegible] తిగ్మ [illegible]
యూర్ధ్వగతి నొందె [illegible] గిరణో [illegible] యంబు
మీఁదు [illegible] నెంతయు మిన్నుముట్టె. 87

మ. ఇటుఁ డై భూదేవసుప్రభావలితుఁ డై ప్రేశుండు నై యుల్లస
ద్ఘనతేజంబున నొప్పునారవియు నాత్రం బంది యాత్మాంశులన్
తనుసంజాతులఁ జెల్లపాల్పఱిచి సంప్రంబంధుఁ గూడెం గటా!
కనుఁగో నెంతటివారి కైనఁ జనునే కాంతావధ న్మీఱఁగన్. 88

క. విరహాబలమున మిటు లొండొకఁ
డరయఁ గా రాక యుండు నని తెల్ప నవన్
ధరణీతలమునఁ దిమిర మ
విరళముగాఁ గ్రమ్ముకొనె వివిధభాగములన్. 89

వ. ఇట్లు రాత్రి యైన కొంతవడి కలకష్టప్రయత్నంబునఁ బ్రయా
ణంబు సాగించి వినాయకదేవు నందాపురంబుఁ జేరుకొని
వేఁయింటికిం బోకట నున్నసర్వేశ్వరాలయంబునకుం జని
స్వామిదర్శనంబు గావించి యొక్కచో శయనించె నంత. 90

సీ. నందపురీశుఁ డంతఃపురి శయనించి
తన కైనస్వప్నవృత్తాంత మెల్ల
దలపోయుచుండ సిప్రాదేవి చనుదెంచె
నంతలో విశ్వేశుఁ డవతరించి
నేను జెప్పినరాజసూనుండు నేఁ డిట
కరుదెంచి సర్వేశ్వరాలయమున
నివసించె నీ వాతనిం దెచ్చి నీపుత్రి
లీలావతి న్వాని కేలఁ బెట్ట

తే. పెండ్లి గావింపు మవల నీపృథ్వీరాజ్య
మునకు నారాజపుత్రుఁడు భూరియశుఁడు
పరివృఢుం డయి పాలించుఁ బ్రజల నెల్ల
నీవు కృతకృత్యుఁ డగుదు వోభూవరేణ్య. 91

వ. అని యాదేశించి చనియె నంత నాప్రతాపగంగభూపాలుండు రాత్రిశేషంబు పుచ్చి మఱునాఁ డరుణోదయంబున లేచి కాల్యకరణీయంబులు నిర్వర్తించి మంత్రిసామంతాదిపరివారపరివృతుం డై సర్వేశ్వరాలయంబునకుం జని యట విశ్రమించి యున్నవినాయకదేవుం గాంచి తన్నెఱింగించి కుశలప్రశ్నాదికంబు గావించినవెనుకఁ దనగృహంబునకుం దోడుకొని వచ్చి సమయోచితోపచారాపచితులఁ బరితుష్టి నొనరించి యిష్టమంత్రిమంతనంబున లీలావతీవినాయకదేవులకు వివాహమహోత్సవంబు సేయ నిశ్చయించి పురం బలంకరింపఁ బుచ్చుటయును. 92

వివాహవర్ణనము

సీ. అంతరాంతరముల నారాజమార్గంబు
నలువుగా సమ్మార్జన మ్మొనర్చి
నలుకెలంకులయందుఁ జలువ లీనఁగఁ జాలు
పన్నీటఁ గలయంపి పఱఁగఁ జల్లి

యలచతుష్పథములు నరుగులు కస్తూరి
సిస్తు గాం గోముఖశ్రీ నొనర్చి
కనులపండువు గాఁగఁ గనఁబడఁ గాఁ బంచ
ముత్యాలప్రోవుల మ్రుగ్గు వెట్టి

తే. మేలురత్నాలతోరణా లోలిఁ గట్టి
పట్టుపవలుగ రేయెల్ల నట్టె మాఱ
నన్నిదిక్కుల యంత్రదీపాళిఁ గట్టి
పురముఁ గైసేరి రెల్లెడ ముదము గదుర. 93

తే. పల్లకీ లందములు భద్రకరులు
తేరు లశ్వంబు లుష్ట్రముల్ వీరభటులు
దారులకు సందడింపంగఁ జేరి పురము
పట్టఁ బగ్గము లేకుండఁ బరఁగె నపుడు. 94

తే. తనదుశుభలేఖ లంది భూజనులు రాజ
వరులు బంధువులుఁ విప్రవరులు రాఁగ
వారలకు నొప్పవిడిదలు వలయుసత్కృ
తులు నొనర్చెను గంగభూతలవిభుండు. 95

వ. అనంతరం బావినాయకదేవుం గైసేసి యొక్కభద్రదంతావ
ళంబు నెక్కించి గంగభూపాలుండు సకలరాజన్యలోకంబును,
హితపురోహితబంధుబృందంబులును, నానావిధసేనాసమూ

హంబులును బరివేష్టించి నడువ వేగఁ బెండ్లిం జేయించినసిదం పడి వినాయకదేవునకుఁ బూజార్పణంబు గజారోహణంబు గావించి మందగమనం బంగీకరించి మందమందహాసకీర్తనంబును, మాగధమధురగానంబును, పఠకపఠనంబును, జెలంగఁ బుంఖానుపుంఖశంఖభేరీమృదంగవేణువీణానిక్వాణంబులు రోదసీకుహరంబు నిండి రాణ తెలుఁగ మంత్రిసామంతాదు లిరుగడఁ బరాబరులు సేయఁ బురంధ్రీరత్నంబులు నీరాజనంబు లిడి సేసలు చల్ల నల్లనల్లన నడచుచు గృహప్రవేశంబు చేసి మొదనడం గొన్నికక్ష్యాంతరంబులు దాఁటి తోరణస్తంభాయమాన శాతకుంభరంభాకుంభిసీరుహాసంభృతంబును, నిఖిలమణిగణఖచితకనకకలశాదిపరిణయోచితవస్తుపరికరప్రభాభాసమానంబును, పాణిపీడనక్రమారంభ సంభారసంభ్రమత్పురోహితహితనిఖిలజనకలకలరవాలంకృతంబు నగుచొక్కపురమణీయభద్రోదవసితాభ్యంతరంబున మాణిక్యకలితమంటపంబున నధివసించె నంతఁ బ్రతాపగంగదేవుం డమందానందంబున నందనకు మంగళస్నానగౌరీపూజాదులు నిర్వర్తించి కౌతుకవేదికపయిం దెచ్చి కూరుచుండఁ బెట్టి భేరీమృదంగవేణువీణాదినిక్వాణంబులును, సకలజనకోలాహలరవంబులును, వారాంగనానృత్యవిశేషంబులును, నానావిధగాయనగానంబులును, జెలంగుచుండఁ బురోధసుండు, మంగళాష్టకంబులు చదువుచుండ .నవగ్రహంబు లేకాదశస్థానఫలంబు

లొసంగఁ బంచకిరహితశుభముహూర్తంబున ఘుళంఘుళత్కా-
నకకంకణరవంబులు గోరుకలుక మంగళస్నాతుం డై సాలం
కృతుం డై మణిగణఖచితకౌతుకపీఠికాతలంబున నాసీనుం
డగువటుని శ్రీమహావిష్ణుస్వరూపునిఁ గాఁ దలంచుచు యథా
విభవవిస్తరంబుగా నర్చించి మధుపర్కం బొసంగి పితృదేవతా
ప్రీతికరంబు గా ధారవోసి సాలంకృతకన్యాదానంబు సేయు
టయు వినాయక దప్పుడు లీలావతీపాణిగ్రహణం బాచరించె
నంత. 96

తే. వరుఁడు పాణిగ్రహణవిధి నెఱపునప్పు
మరుఁడు మున్నొయ్య లోఁ దూఱి వఱలుచున్న
ములుకు లెల్లను వెలికి రాఁ దిలలు సూపె
ననఁగఁ బులకాంకురంబులు దనరెఁ జెలిక. 97

క. తెరచీఱ లెత్తె నైదువ
లిరువురు మోములను జూచి రింపుగఁ దలఁబ్రాల్
శిరముల నిడుకొని రంతట
వరుఁ డామెకుఁ దాలిబొట్టు వగమైఁ గట్టెన్. 98

క. సతిపతు లప్పుడు తగ నా
హుతులన్ వేల్చి రరుణార్చిహుతభుఙ్ముఖమం
దుతులితపలాశశాఖా
తతులన్ దధిలాజలన్ ఘృతంబున నంతన్. 99

క. వరుఁడు నవోఢాపాదముఁ
గరమునఁ గీలించి సన్నెకలు ద్రొక్కించెన్
విరహార్తి నాకతంబున
నరయఁగ నోఁ దప్పు సైఁపు మని తెలుపఁగ నాన్. 100

క. జామాపతులకు బంధువు
లాయాదేశాధినాథు లమలాంబరభూ
షాయోషాదికవస్తువు
లామాపెళ్ళిఁ జదివించి రటఁ గట్నము గన్. 101

ఆ. మంగళంపుదివ్వె లంగన లిడునంత
మంగళార్థ మనుచు మగువ మగఁడు
నదె కనుం డటంచు నార్యులు సూపఁ జూ
చిరి యరుంధతిని రుచిరగతముల. 102

వ. ఇట్లు విధిదృష్టవిధానంబున వివాహంబు నిర్వర్తించినయనంతరంబ తదుత్సవాగతు లగుబంధుమిత్రాదుల నెల్ల సత్కరించి వారివారియిండ్ల కంపిపుచ్చి నందాపురీవల్లభుండు కొంతకాలంబు రాజ్యంబు చేసి. 103

తే. నందపురరాజ్యభర మల్లునందుఁ బెట్టి
† వహ్ని యుగ వేద భూముల వఱలు క్రీస్తు

---

† వహ్నియుగవేదభూములు=(వామగతిచే) 1443

వత్సరంబున భౌతికవర్ష్మ మీఁగి
పూజ్యుఁ డాతఁడు విష్ణుసాయుజ్య మొందె. 104

ఉల్లాసాంతము

సుగంధివృత్తము.

ఝాడుఖండుఖాదిపాలసంతతి న్మహోన్నతిన్
గూడి సుప్రతిష్ఠ నైనకోవిదేంద్రుఁడు కోవిద
వ్రాడభీష్టతేష్టశిష్టవర్తనుండు విక్రముం
డీశుఁబోనిసంపదన్ మహేంద్రతుల్యుఁ డై తగెన్. 105

గద్యము.

ఇది శ్రీమత్కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి
ప్రణీతంబైన విజయలక్ష్మీవిలాసం బను
నపూర్వప్రబంధంబున
ద్వితీయోల్లాసము.

శ్రీ. శ్రీ. శ్రీ.



శ్రీరస్తు.

విజయలక్ష్మీవిలాసము

అను

విక్రమాభ్యుదయము.



తృతీయోల్లాసము.



వెలయు జయపురంబున
దేవేంద్రునిఁ బోలి విభవదీప్తుఁ డగుచున్
సేవింప విబుధలోకము
శ్రీవిక్రమదేవవర్మ చెన్నలరారున్. 1

వ. అక్కథకుండు శ్రోతల కిట్లనియె నట్లు ప్రతాపగంగభూవల్లభుం డమరత్వము నొందినపదంపడి. 2

వినాయకదేవు రాజ్యంబు పూనుట

సీ. ఆవినాయకదేవుఁ డవనీవిభుత్వముఁ
బొంద నైన తమమూలపురుషుఁ డైన

విక్రమార్కున కెట్టివిధ మగుగద్దెయో
తన కట్టిగద్దియ తనర వలయు
నని మనంబున నెంచి యానందపురి నున్న
కొండపై ముప్పదిరెండు మెట్లు
గలమంటప మొకండు గావించి దానిపైఁ
బట్టాభిషిక్తుఁ డై ప్రతిభఁ గాంచె

తే. అది మొదలు జయపురరాజు లావిశాల
మంటపమున సాలగ్రావమణులు చేర్చి
పట్టభద్రు లగుచు నుంటఁబట్టి పేరు
దాని కలరె సాలగ్రావతల్ప నాఁగ. 3

తే. ఆవినాయకదేవు పట్టాభిషిక్తుఁ
డగు నపుడు నెమ్మిపింఛము నాలవట్ట
మును గ్రహించినతనచుట్టములకు మాడు
గులయు గొలుకొండ నిడె భూపతులను జేసి. 4

తే. చామరము వైచె రెడ్డివంశప్రభుండు
ఛత్రమును బట్టె గుడ్డాముపాత్రుఁ డపుడు
భద్రసింహాసనంబునఁ బ్రభుత నెసఁగు
శ్రీవినాయకదేవపృథ్వీవిభునకు. 5

చ. జయపురవంశమూలపురుషత్వముఁ గొన్నవినాయకుండు ని
శ్చయముగఁ దాను శంకరునిసత్కృప నట్లు తలిర్చుట న్నిజా

న్వయ మది శంకరాన్వయము నా వ్యవహారము గల్గఁ జేసి ని
ర్భయముగ రాజ్యమేలెఁ బ్రజరంజిలముప్పదిమూఁడువర్షముల్.

తే. ప్రాక్కృాన శ్రీకాకుళ మ్ముత్తరమ్మునఁ గల
హాండిపై బుడాలింగము నంతకు దెసఁ
బర్లకిమిడి రాయవరంబు పద్మర రేక
పల్లి భాస్కరనది దాని కెల్ల లరయ. 7

తే. అప్పినాయకుఁ డట్లు రాజ్యంబు వడసి
రిపుల నిర్జించి మూఁడేండ్లు విపుల నేలి
ప్రబలి యున్నప్పు ప్రజ దమవంకఁ ద్రిప్పి
జ్ఞాతివర్గము ద్వేషించె నాతనిపయి. 8

క. జ్ఞాతులు శైలాన్వయసం
జాతులు దేశమునఁ గలుగుజనసంఘములన్
ఖ్యాత మగుసేనఁ గాఁ గొని
భూతలపతి నతని నెదిరి పోరిరి పెలుచన్. 9

మ. తనసేనల్ పెరవారిఁ జేరుకొని దోర్గర్వంబునం దోఁగి వ
చ్చినదానం బెనఁగంగ నోప కొకఁడై శ్రీవాసి మోరాటవిం
జనుచుండంగ బిడారునాయకుఁడు తత్సైజన్యముం జూచి మై
త్రి నెసంగించుచు నాదరించి వనులం దీండ్రించుస్వీయప్రజన్.

మ. పిలువంబంపిసహాయముంజలుపుటన్ విఘ్నేశ్వరాఖ్యుండు దో
ర్బలముం జూపెడువాఁడ వై ఘనపరిఘార్గళంబుత్రోఁ బోల్చి శ

త్రుల నోడించి మహాహవంబున సురేంద్రుండో యనం బొల్చి పె
ల్చలసన్నందపురాధిరాజ్యమునుసంస్థాపించెదా వెడియుఁ.

ఆ. ఆవినాయకునకు నట్లు బిడారులు
నాయ మాచరించి జయ మొసఁగిన
దానజ్ఞాపకముగఁ దద్వంశజులు ప్రతి
సమయు నాలపూజ సలుపుచుంద్రు. 12

మ. ప్రతివర్షంబును శ్రావణంబున నమావాస్యాతిథిన్ మృణ్మయ
ప్రతిమల్ గోవృషభంబులన్ మఱియు గోపాలావళిం జేసి యు
న్నతనిష్ఠం గొని పూజసేయుదురు నానాదేశబంధుప్రజల్
క్షితిదేవోత్తములుం గనుంగొనఁగ సుశ్రీవైభవోపేతులై.

ఆ. మఱియు నాబిడారుమన్నిని ప్రీతికై
వానిదామెనను స్వవంశభవులు
చేతివ్రాలతుదను జేర్చుకొనెదునట్లు
సమయ మాచరించె జనవిభుఁడు. 14

వ. ఆదామెనచిహ్నం బిపుడు ఖడ్గచిహ్నంబు వలెం గానం బడు.

ఉ. ఈశ్వరసత్కటాక్షమున నిట్టిమహోన్నతవైభవంబు నే
విశ్వమెఱుంగఁ గొంటి నని ప్రీలవిభక్తి మనోజ్ఞపీఠిపై
శాశ్వత మై తలిర్చునటు సల్పి వినాయకదేవుఁ డందు స
ర్వేశ్వరునాలయంబు రచియించె మనోహరశిల్పచాతురిన్. 16

క. దేవవరంబున నతనికి
దేవపదం బాహ్వయమున దీపించుటఁ ద
ద్దేవపదనామధేయం
బావంశమువారి కెల్ల నాగత మయ్యెన్. 17

చ. ఘనుఁడు వినాయకుం డటు లఖండమహీవలయాధినాథుఁడై
పెనుపడి దానకర్ణుఁ డను పేర్మి వహించి మహోన్నతంబు గా
వనధికాంచి నేలి జనవత్సలుఁడై మని పెక్కువర్షముల్
తనయుని గాంచి మించి సురధామముఁ జేరె ననంతరంబునన్.

వినాయకదేవవంశక్రమము

తే. అతనిపుత్త్రుఁడు విజయచంద్రాహ్వయుండు
† ఋతు గిరి శ్రుతి భూసంఖ్యనెసఁగు క్రీస్తు
వర్షమున నందపురిరాజ్యభద్రసింహ
పీఠిపై నెక్కి ప్రజ నేలెఁ బెరిమ మెఱయ. 19

ఉత్సాహవృత్తము.
వీరవిక్రమక్రముండు విజయచంద్రదేవుఁడా
ధారణీవిభుత్వ మొంది దాయలైనరాజులన్
వార కెదురునాశిలాన్వవాయుఁ జయించి మేల్
వేగ మొఱియ రాష్ట్ర మేలె విగతకంటకంబుగన్. 20

† ఋతు, గిరి, శ్రుతి భూ- 1476

వ. ఆతండు రాజ్యపాలనంబు సేయుకాలంబున. 21

సీ. అస్ఫటికాంచీపురాధినాథుఁడు తీర్థ
యాత్రలు సేవించునట్టిఁ డగుచు
శ్రీజగన్నాథుని సేవింపఁ జనుదెంచి
పూరీపురంబును జేరినపుడు
స్వామికి రథయాత్ర జరుగుచోఁ గటకనృ
పతి పురుషోత్తమప్రభువరుండు
హరిమున్ను సమ్మార్జనాదృతి నుండంగఁ
గని పాకివాఁ డనఁ గంచిరాజు

తే. విని గజపతీంద్రుఁ డతనిపైఁ గినుకఁ బూని
వీనిసుతఁ బాకివానికిఁ బెండ్లి సేయు
వాఁడ నని శపథము చేసి వాహినులను
గూర్చుకొని కంచిపురి కేగి పేర్చెఁ గలను. 22

చ. విజయముఁ గాంచి తత్సుతను వేడుకఁ గైకొని తత్పురంబునన్
భుజయుగయుగ్మముం గలిగి పుత్తడి మెత్తిన దుర్గవిగ్రహం
♦ బిజు కిసుమంత లేక కొని యింటికి వచ్చెడువేళ దారిలో
గజపతి స్వప్నమందు హరి కన్గవవిం దయి తోఁచి యిట్లనెన్.

♦ ఇజుకు = శ్రమము.

క. వల్లభనారాయణుఁ డనఁ
జెల్లిన దేవుండ విచట క్షితి నుంటి ననుం
దెల్లముగఁ దీసి యొకచో
నుల్లసిలం బూజసేయు మో వ్వా నరేంద్రా. 24

వ. అని పలికినట్లు కల గని పురుషోత్తమగజపతి యట భూమిం ద్రవ్వించి వల్లభనారాయణవిగ్రహముం గాంచి సంతసించుచుఁ గనకదుర్గావిగ్రహంబుతో నావిగ్రహంబు నొక్కభద్రదంతావళంబుపై నిడికొని మగిడి వచ్చుచు మల్కానగిరిప్రాంతమ్ము దరియం జని నప్పు డచ్చోటి ప్రజలకు సేనాసందోహంబువలన నొత్తిడి గలిగిన నారు నందాపురవిభుం డగువిజయచంద్రదేవునకు విన్నవించుటయు నతండు నిజసైన్యంబుతో నెదిరింపఁ బురుషోత్తముండు వానితో యుద్ధంబు సేయ నొల్లక సంధి గావించుకొని చని మ విజయచంద్రుం డట్లు విజయంబు గాంచి వానిసేనలోఁ గనకదుర్గావల్లభనారాయణవిగ్రహంబులతో నున్నవారణంబుం బట్టుకొని నందాపురంబునకుం దెచ్చి యచ్చట నావిగ్రహంబులఁ బ్రతిష్ఠించి పూజించె నంత. 25

తే. వానిఁ గులదైవతములుగా భక్తి చేసి
జయపురకులస్థు లిప్పటి కయ్యుఁ గోరి
కొలుచుచుం దసరాదినముల మహోత్స
వ మ్మొనర్తురు ప్రతివత్సరమ్మునందు. 26

వ. అట్లు కంచిరాజుం గెలిచి తెచ్చినదేవతాప్రతిమలం బోఁ గొఁ ట్టుకొని చెఱఁబట్టుకొని వచ్చిన మచ్చెకంటిఁ జగన్నాథంబుఁ జేర్చి కటకపురాధీశ్వరుం డామెం బాకీవానికిచ్చి పెండ్లిసేయ నున్నచో నతనిమంత్రి తంత్రంబు వన్ని గడువు వేఁడి మగిడి వచ్చినరథోత్సవసమయంబున సమ్మార్జనంబు సేయుతనరాజుం దరియ వచ్చి కాంచీపురరాజకన్యం బాకీవాని కిచ్చి పెండ్లి సేయుదు నని ప్రతిన పట్టినమీరు మీప్రతిజ్ఞకుం దగఁ బెండ్లి యాడం దగుమ రని పలికిన రాజు మంత్రిమాటలకు సంత సించుచు నామెం దాన పెండ్లియాడె నట్టిపురుషోత్తమప్రభృ తులనుఁ జయించి విజయంబు గొన్నమనవిజయచంద్ర దేవుండు. 27

ఉ. ముప్పదినాలుగేండ్లు కడుమోద మెలర్పఁగ భూజనాళిఁ దా
నెప్పుడుఁ గన్నబిడ్డలటు నెంచుచు మంచిగ నాదరించుచుం
గొప్పయశంబుఁ గాంచి జనకుం డటు రాజ్యము నేలి పేరు పెం
1పొప్పదివంబునొందెగగనొర్వ శరోమ్యల నొప్పు వేటిలోఁ.

ఆ. విజయచంద్రదేవువెనుకఁ దత్సూనుండు
భైరవేశ్వరుండు బాల్యమంద
తండ్రి స్వర్గపురికిఁ దరలెఁ గావునఁ బిన్న
తనమునంద రాజ్యమును గ్రహించె. 29

1 గగనొర్వశరోర్వ్యలు—1510 ·

చ. అతఁడు మహానుభావుఁడు సమస్తనరేశ్వరపూజితుండు నై
వితతభుజాబలంబునను వీరవరేణ్యుల వైరిరాజులం
గృతముఖుఁ డై జయించి ప్రజ కేఁడ నై పృథివీతలంబునం
బ్రతిభఁదలిర్చె రాజ్యరమప్రత్యహముం బ్రసమృద్ధినొందఁగన్.

సీ. భైరవదేవుండు భైరవదేవుఁ డై
దిగ్విజయము చేసి దేశములను
గెలిచి స్వరాజ్యము వెలయించి యొకదండ
యాత్రలోనఁ గళింగధాత్రి కరిగి
తత్పతి నోడించి తద్భద్రదంతిని
గానుక గాఁ గొని కడక మెఱసి
కటకేశ్వరుం డగుఘనుని బ్రతాపరు
ద్రగజపతిం బోరఁ దాఁకి గెలిచె

తే. నతఁడు సామాన్యభూపాలుఁ డనుట గాదు
వానిపే ర్విన్నమాత్రాన వనులనుండు
పులియు నీ ర్ద్రావ దన్నచో నలఁతు లైన
భూపతులమాట చెప్పుట పోలు నొక్కొ. 31

ఉ. భైరవదేవుఁ డొక్కపరిఁ బర్వతరాజ్యము లెల్ల మెట్టుచున్
భూరిచమూసమేతుఁ డయి బొబ్బిలిరాజ్యముఁ జేరి యచ్చోట
న్వారికిఁ దత్ప్రజల్ వసట వందురఁ గా విని యూరిపూర్వనన్
భైరవసాగరం బనఁగ బర్వఁగఁ జేసెఁ దడాక మెంతయున్.

తే. సప్తదశవత్సరము లేకసరణి రాజ్య
•పాలన మొనర్చి గిరి బాహు బాణ ధాత్రి
సంఖ్య నగునేటఁ దను వీఁగి సవిత్ర్యగోళ
మును బగులఁ జేసికొని పోయెఁ బుణ్యగతికి. 33

ఆ. వానివెనుక వానిసూనుండు గుణమణి
యగుచు విశ్వనాథుఁ డవని యేలె
నలువదియు నాల్గు వర్షముల్ నలువు మీఱఁ
దండ్రితాతలు పాలించుదారి వట్టి. 34

ఆ. అతనివెనుక నతనిసుతుఁడు శ్రీబలరాముఁ
* డబ్జ గిరి శిలీము ఖాబ్జ సంఖ్య
నలరునేట రాజ్య మంది యిర్వదియొక్క
టేడు లేలె దివ్య లెన్న నంత. 35

మ. బలరామాత్మజుఁడై ప్రభం దగుయశోవంతుండు నందాపుర
స్థలదుర్గంబున కీశ్వరుం డగుచు విశ్వప్రస్తుతౌదార్యుఁడై
చెలఁగం బెండిలియాడిగాంచిసుతునిన్ శ్రీవిక్రమాఖ్యాంచితున్
మలికీముఖ్యులఁ బాఱఁదోలియశముంగాంచెం బ్రపంచంబునన్.

సీ. పీతాంబరుం డనుఖ్యాతి కౌనరసింహ
వాజపేయులతోడఁ దేజమొనఁగ

• గిరిబాహుబాణధాత్రి — 1527

* అబ్జగిరిశిలీముఖాబ్జసంఖ్య — 1571

వేదశాస్త్రశ్రౌతవిద్యలు గఱచియు
రామచంద్రుం డనుభూమిసురుని
చెంత ధనుర్వేద మంతయును గ్రహించి
పట్టభద్రుం డయి ప్రతిభ గాంచి
మళ్ళగ్రహారముల్ మాన్యముల్ పెక్కులు
దానంబు లొనరించి ధన్యుఁ డయ్యె

ఆ. వాన లేక రెండువర్షముల్ గఱవైనఁ
బన్ను గొంట మాని ప్రజల నేలె
† వాని ప్రభుత గిరియు, బ్రహ్మ, శరము, భూమి
మొదలు నల్వదేండ్లు పొదలె నధిప. 37

♦మ. ప్రమనుండై ధరయేలనై చనుయశోవంతుండుగోత్రాగ్నిశా
స్త్ర మహీ సంఖ్య నెసంగునేట దివిఁ జేరం బోవ శ్రీవీరవి
క్రమదేవుండు తదాత్మసంభవుఁడు సామ్రాజ్యాధిపత్యంబు నొం
ది మహీక్ష ముప్పదిరెండువర్షములుకీర్తింగాంచియేలెంజుమీ.

సీ. ఆతఁ డిర్వురఁ బెండ్లియాడియు సంతతిఁ
బడయంగఁ జాలక పరితపించి
నందాపురీస్థలమం దుంట వంశాభి
వృద్ధికా దని యిద్ధబుద్ధి నెంచి

---

† గిరియు, బ్రహ్మ, శరము, భూమి 1597

♦ గోత్రాగ్నిశాస్త్రమహీసంఖ్య=వామగతిచే 1687

క్షత్రియావాసయోగ్యస్థల మని రాజ
ధానిగా జయపురికిఁ బూని మార్చి
నాశికాగిరికిఁ జెంత నశ్మమయమ్ము గాఁ
గోట నిర్మించి యచ్చోట నుండి

తే. బాహుబలమున శాత్రవప్రతతి నోర్చి
పొట్టునూరు భోగాపురములను దాఁక
నైజరాష్ట్రము వ్యాపించి తేజు గాంచ
క్ష్మాతలం బేలె వీరవిక్రమవిభుండు. 39

తే. జయపురికి వచ్చి నంత నాజనవిభునకు
మొదటిసతియందుఁ గృష్ణదేవుదయ మయ్యెఁ
బర్లకిమిడిరాజాలి నైన పరఁగునవలి
దేవియందు యశోవంతదేవు పొడమె. 40

సీ. ఆతఁడు తనద్వితీయాత్మజునకు గుణు
పుర మిచ్చె భరణంబు పొందెఁ బర్ల
కిమ్మిడి వారికి గుమ్మగుడానుండి
కిణివఱకుం గలక్షితి నోసంగ
నింతియ కాక సామంతు లైచనుముఖి
వారి కిచ్చెను శృంగవరపుకోట
పాయకరాయనివారి కనకపల్లి
బాహుబలేంద్రునివారలకును

తే. పొట్టునూరు భోగాపురముల నొసంగఁ
తనదుసైన్యము దైన్యము దక్కి మొక్క
వానివిక్రమమున శత్రుభూపతులను
దాఁకఁ గల్గి మహోన్నతిం గైకొనంగ. 41

సీ. అనిలోన గోలకొండనవాబు మెప్పించి
వెల్లజెండాయును విచ్చుఁగత్తి
బలురాజలాంఛనములు మహీమత్తాబు
లమరెడుకీర్తిముఖములు రెండు
నాజంమహారాజ యూసార, యదలమిర్జ
సత్తనల్, మొహాబతు, సమసమై, యు
జాదుదద్దౌల, యిస్లాం, ఖిలాఫత్, రాజ
సాబ్, ఝూడు ఖంధ్ఫాదుషా, బహాదరు

తే. శ్రీజయపురసర్కారు నాఁ దెలుఁగుబిరుదు
లను లిఖించినతామ్రశాసన మొకండు
గొనియె శ్రీవీరవిక్రమక్షోణివిభుఁడు.
తనదువంశపారంపర్యము సవి సెలఁగ. 42

క. ఆమహీమత్తాబులు లో
నై మహితము లైనబిరుదు లన్నియు దసరా
లో మహీపతు లుత్సవమునఁ
దా మూరేగింతు రిపుడుఁ దజ్జయపురిలోన్. 43

మత్తకోకిలము.

వీరవిక్రముఁ డట్లు రాష్ట్రము విస్తరిల్లఁగ నేలుచో
వార కొక్కదినంబునం దొకపాత్రుఁ డప్పతిచెంతకుం
జేరి యిట్లను రాజశేఖర! చెప్పెద న్వినుమ విస్మయం
బారఁ గూర్చెడునొక్కచిత్రకథాదికం బెద కింపుగన్. 44

సీ. శ్రీరామగిరి కింతచేరువ శబరీన
దీప్రాంతమున వేఁటఁ దిరుగుచున్న
శబరులలో నొక్కజనుఁడు విడ్వడి పోయి
మూఁడుకొండలమధ్యమునకుఁ జేరి
తిరుగుచో నచటఁ గందర మొండు గాన్పించె
నట నంత నందుండి పటురవంబు
విన వచ్చె నట నీవు వెడలిపొమ్మిట రాకు
మెవ్వరికిం దెల్ప కియ్యెడంత

తే. మింత తెల్పితివేని జత్తు వంతలోన
ననుస దంతయు విని వాఁడు కనుకనిపడి
నాదుచెంతకుఁ జనుదెంచి సోది చెప్పె
చెప్పెనంతన పడి చచ్చె క్షితిపతీశ. 45

వ. అంత నే నత్యంతాశ్చర్యసమాక్రాంతాంతరంగుండ నై కతి
పయపరివారంబుతో నట చని గుహాముఖంబునం గూరు
చుండి నిద్రాననిశ్చేష్టమనస్కుండ నై యుండినంత నన్ను

లోనికి రమ్మనినట్లు విన వచ్చినం బోయి చూచితి నాప్రకృతి చిత్రం బంతయుం జూచి తీరవలయుం గాని చెప్పినం దీర దైనం జెప్పెద నవధరింపుము. 46

చ. నలుచదరంబు గా నచట నాలుగు మూలలు తీర్చి నట్లుగాఁ
జలువలతేసిఱాపలకచాళులు చేరిచి కూర్చినట్లు గా
నలు వగునాగుహాంతరమునన్ సువిశాలగృహంబు దానిలో
పల నడుచక్కి సందిటను బట్టఁగఁ జాలనిలింగ మొప్పెడున్.

క. గుహయును గేహము లింగం
బహహ స్వయంవ్యక్తము లగు నవనీశ్వర! నే
నిహమున స్వర్గసుఖంబున్
సహజముగం బొందినాఁడఁ జని కనినంతన్. 48

వ. అని విన్నవించిన విని వీరవిక్రమదేవుం డాపాత్రునితో నటకుం జని నాఁడు మహాశివరాత్రి యగుటం జేసి యచటిసెలయేటి నీట జలంబాడి శివలింగంబునకు శతరుద్రీయమ్మున నభిషేకంబు గావించి పూజించి కృతార్థుం డయ్యె నాఁటివఱకు నీశ్వరుండు గుప్తముగా నుండెఁ గావున గుప్తేశ్వరుం డనియు నది గుప్తేశ్వరగుహయనియు వ్యవహరింపంబడు నానాఁటినుండి నేఁటివఱకు నేఁటేట మహాశివరాత్రిదినంబున నటకు వేల కొలఁది శివభక్తులు వచ్చి పూజించి సేవించి పోవుచుందు

రాగుప్తేశ్వరప్రసాదంబున నణిమాద్యష్టసిద్ధులం బడసిన శ్రీ
వీరవిక్రమదేవుండు. 49

♦తే. క్రీస్తుశక మజ ఋతు గుణ క్షితుల నలరు
నపుడు శివధామ మొంద నయ్యనఘపుప్రథమ
సతిసుతుఁడు కృష్ణదేవరాజన్యమౌళి
రాజ్యపట్టాభిషిక్తుఁడై రాష్ట్రి మేలె. 50

క. ఘనుఁ డాతఁడు పిల్లలమఱి
పినవీరనతరమువాని బెరుమాళ్ళకొలం
బున నైనబసవయాఖ్యునిఁ
దనమంత్రిగఁ బడసి రాజ్యతంత్రము నడిపెన్. 51

సీ. కృష్ణదేవుఁడు సూరిరెడ్డివారికి రేక
పల్లియు శివరామపాత్రునకును
గొట్టక్కిగ్రామము కోర్కిమై చేదని
రాయాఖ్యతో జగ్గరాయనికిని
నరవయు ఛోటరాయాఖ్యతో రామచంద్ర
రా వనుపానికి దేవపల్లి
ముత్తవారికి నెయ్యమునఁ గోటపాలెము
విజయవాటికనుండి వెలయనైన

♦ అజ ఋతు గుణ క్షితి 1669

తే. ప్రాసపాటిసీతారామభూమిపతికిఁ
•గుమిల గంప్రేఁడు భాగ్యపురముననుండి
సవడి వచ్చినయిల్ల్యబేగ్యవనపతికి
బొబ్బిలియు నిచ్చె మూఁడేండ్లు పుడమి నేలి. 52

ఆ. ఇల్ల్యబేగు తనకు నిచ్చినబొబ్బిలి
పురము భాగ్యనగరమునకుఁ జనుచుఁ
గోరి వెలమదొరకుఁ గోపాలకృష్ణరా
వనెడువాని కిచ్చె నరయు మనుచు. 53

వ. అట్లు రాజ్యపాలనంబు చేసినకృష్ణదేవమహీమహేంద్రుండు విశ్వంభరదేవ, మల్లికీమర్దన, కృష్ణదేవ, హరిదేవ, బలరామదేవు లను నల్వురు కొమాళ్ళం గాంచి క్రీస్తుశకంబు * నేత్రాద్రి రసధాత్రి సంఖ్య నెసంగునప్పుడు పరంధామంబు నొందె నంత నానల్వురుకుమారులును. 54

క. నలువచతుర్ముఖములు నా
నలవేదము లనఁగ విష్ణునంచితఘనబా
హులు నాఁగ మహోదధు లన
వెలసిరి విద్యలను ధర్మవిక్రమగతులన్. 55

• భాగ్యపురము, భాగ్యనగరము-హైదరాబాదునకు నామాంతరములు.
* నేత్రాద్రి రస ధాత్రి-1672

వ. అంత విశ్వంభరదేవుండు రాజ్యపట్టాభిషిక్తుం డై పూసపాటి వారు శ్రీ కాకుళమునవారిసాహాయ్యంబున భూములం గాక జయపురంబునందలి గాడిగడ వఱకుం గల దేశంబు నాక్రమించుటం జేసి దేశసంరక్షణార్థము కొంత సామంతసాహాయ్యంబు నొంద నెంచి వైరిశల్యుం డనుపేరితో సన్యాసిదొరకుఁ గురుపామును, శత్రుశల్యుం డనుబిరుదంబుతో జగన్నాథదొరకు మేరంగియు, నరిశల్యుం డనుబిరుదుతో మఱియొక్కనికి మక్కువయును, దక్షిణకవాటయువరా జను నామంబుతో జ్యాడితమ్మన్నదొరకుఁ బాచిపెంటయుఁ, బ్రతాపరాయఁ డన్ననామధేయంబుతో గారయదొరకు నాంద్రయు, బలియారసింహ మనుపేరితోఁ గిమ్మూరివారిలో జ్యేష్ఠుం డైనకొండదొరకు సాలూరును, పెద్దపదమును, రణభానుం డనునాఖ్యతోఁ దక్కవిష్ణునకు రామభద్రపురమును, రణసింహుడనునాహ్వాయముతో మఱియొకదొరకు శివుడియును, బాత్రాధికారముతో జోగికిఁ బాలెమును, బాయకరాయఁ డనునభిధేయంబుతో దీనబంధునకుఁ బోలామును, మంగరా జనుపేరితో హరిహరరాయనికి రేగువలసయును, బాడ్వావాకుఁ డనుపేరితో సాలవరాయనికిఁ గోడూరును, ధరాఖండలుం డనునాఖ్యతోఁ బీతాంబరమహరిరాయనికి శంబామును, బొండపల్లియును యుగసాయినామముతోఁ గళ్యాణరాయికుమారునికిఁ గళాహండియుఁ, గుమారపురీమహాపాత్రునకు

ఖిశీమాలయు, నీలకంఠరాయునికి సువ్వాగశీయు నిచ్చి పదునేన మండ్రు సామంతరాజులకును నిట్లు జమీనుల నేర్పర్చి మఱియు మూడుగులకృష్ణభూపతి తన కవిధేయుఁ డగుటంజేసి యతనికిం బ్రతిగ మూకావారికి గాణతులాశంభుభూపతి యనుబిరుదంబు నొసంగి, పర్లాకిమిడివారితో బాంధవంబు నెఱపి గుణుపుర ములోనియణారాశిము రా, గాడి, ఖామిణి మొదలుకొని గారీబంధమువఱకును సీమ యేర్పఱచి యిచ్చి తానుం దనతండ్రియుం జేసినసామంతరాజు లిరువదినల్గురు తనకు సాయంబు గావించుచుండుటంజేసి. 56

సీ. చతురంగబలములశక్తి గలిగి పెక్కు
దిగ్విజయంబులు తివిరి చేసి
క్రుమిలాపురమునందుఁ గుంభినీధవు లైన
పూపవాడ్రాజులపొంక మడఁచి
బవరంబునం దన్నుఁ బ్రతిఘటించినచికా
కోలునవాబుపైఁ గోల్తలు సపి
చెలరేఁగి యవనులతల లెల్లఁ గోయించి
ప్రోఁగులు వోయించెఁ బాఁడవు గాను

తే. మఱియునుం బెక్కువిజయముల్ మహిని గాంచి
తనదురాజ్యము నాగావళినిని దాఁటి
బొంతకోడూరువఱకుఁ దద్భూమి యెల్ల
వ్యాప్తిఁ గాంచఁగ నాతండు ప్రబలుఁ డయ్యె. 57

క. సామంతు లెల్ల నాతని
స్వామిత్వము విస్తరిల్లఁ బ్రత్యబ్దంబున్
బ్రేముడిఁ గప్పము లొసఁగుడు
నామైఁ దా సార్వభౌముఁ డై పొగ డొందెన్. 58

†శా. శశ్వద్వత్సర మక్షి గోత్ర రస భూ సంఖ్యం బ్రవర్తిల్లఁగ
డైశ్వగ్రీవవరప్రభావవిభవవ్యాపారపారీణుఁ డై
విశ్వం బేలె నతండు దండిమగఁ డై వీరాధివీరుండు నై
విశ్వాసంబున భూపతుల్ గొలువ దోర్వీర్యం బవార్యంబుగన్.

*వ. ఇట్లతండు నాల్గుహాయనంబులు భూభారంబు పూని రసాద్రి
ఋతు చంద్ర సంఖ్య నొప్పుసంవత్సరంబున విష్ణుసాయుజ్యంబు
నొందుటయు. 60

శా. ఆవిశ్వంభరదేవు పుత్త్రరహితుం డై పోవఁ దత్సోదరుం
డై విద్వజ్జనవందితుం డయి ఘనుం డౌ మల్లికీమర్దనుం
డావిశ్వంభర నేలుచు న్నిజపురప్రాంతంబునం బ్రెంచినే
నావారంబులఁ బాఱఁ దోలి కడిమిన్ స్థాపించెసామ్రాజ్యమున్.

పంచచామరము.

ఫరంగిసేనలన్ జయించి వారిమేల్పిఱంగులన్
దురంబునన్ గ్రహించి మించి దోర్బలంబుపెంపునన్

† అక్షి గోత్ర రస భూ సంఖ్య=1672
* రసాద్రి ఋతు చంద్ర=1676

బురంబుఁ జేర్చి కోటలోనఁ బూడ్చి పెట్టెఁ గొన్ని వల
స్థరాతిభీతిదంబు లౌచు నాఁడు వచ్చెడిన్. 62

ఆ. ఎన్మిదేండ్లు రాజ్య మేలి శ్రీమల్లికా
మర్దనాఖ్యకృష్ణమహీవిభుండు
♦ ధరణి వసు ర సోర్వి దర్శితవర్షము
నం దపుత్రకుఁ డయి యరిగె దివికి. 63

తే. అతనితమ్ముఁడు హరిదేవుఁ డధిపుఁ డగుచు
మూఁడుసంవత్సరంబులు పుడమి యేలి
* వేద గజ రస భూ సంఖ్య వెలయుచేట
భౌతికాంగము విడి స్వర్గపదము నొందె. 64

చ. అతఁడు నపుత్రకుండు దివ మందినపై బలరామదేవుఁ డా
క్షితిపతితమ్ముఁ డీశ్వరతఁ జేకొని రెండుశరత్తు లేలె నం
చితగతి రాజ్య మప్డు పరసీమలనుండి పరాసులుం బ్రిటి
ష్పతులును వర్తకంబునకు వచ్చి కడుం గలఁగించి రమ్మహిన్.

ఆ. వారు పూసపాటివారిసహాయులై
సంసపురమురాజ్యమందుఁ గొంత
యాక్రమించుకొనిరి విక్రమంబున దాన
నందపురము సైన్యమందుఁ జొచ్చె. 66

వ. అట్లు కృష్ణదేవుకుమారులు నల్వురు నపుత్రకు లగుటంజేసి

♦ ధరణి వసు రసో ర్వి 1681

* వేద గజ సర భూ సంఖ్య-16

కడపటిరా జైనబలరామదేవు తనతండ్రిసవతితమ్ముం డైన యశోవంతదేవుకుమారుం డైనవిశ్వనాధదేవునికుమారులు రఘునాధదేవు, శంకరయశోవంతదేవు, ముకుందదేవు లను ముగ్వురిలో మొదటివానిన్ గుణపురంబునుండి తెచ్చి దత్తహోమవిధిఁ స్వీకరించి వానికి రఘునాధకృష్ణదేవుం డని ♦నామకరణంబు చేసి రస గ జర్తు భూ సంఖ్యం దగుసంవత్సరంబునఁ గీర్తిశేషుం డయ్యె నయ్యెడ రఘునాధకృష్ణదేవుండు రాజ్యాభిషిక్తుం డై. 67

సీ. తనతోడునీడ లై తనరుశంకరయశో
వంతముకుందదేవప్రభులకు
గణుపురంబును రాయఘుడయు నొసంగి ధా
త్రీ జనుబిరుదతో రాహుఁ ఎస్యోఁ
డగుకృష్ణనాముఁ గాబిసంకటకము
నిచ్చి త న్నాదరించి పెంచ్చి యున్న
మేరంగిపురజమీందా రైనతమ్మరా
యనితలఁ దీయించె నాహవమున

తే. అతనియనుచరుఁ డైనజగ్గన్న కెలమి
శత్రుశల్యజగన్నాధపాత్రబిరుద
మునను మేరంగియును దోఁచు చునికి గన్న
కిమిడివారికి బత్తిలిఁ గృతికి నిచ్చె. 68

♦ రస గ జర్తు భూ-1686

ఆరఘునాథకృష్ణదేవు ప్రథమభార్యయందు రామచంద్రదేవ, బలరామదేవ, విశ్వంభరదేవులను; ద్వితీయభార్యయందు లాలాకృష్ణదేవ, విక్రమదేవ, ముకుందదేవ, రఘునాథదేవులను; గాంచి యిరువదిరెండేండ్లు రాజ్యపాలనంబు చేసి వసు * గగ నాద్రి వసుమతీ సంఖ్య నెసంగువత్సరమ్మునఁ బరంధామంబు నొందె నంతఁ బ్రథమపుత్రుం డగు రామచంద్రదేవు పట్టభద్రుం డై తా న్నాశ్రయించిన యొక్కనికి నిశ్శంక బిరుదముతో సంగమునలన నొసంగి రాజ్యం బేలుచుండ నతని పెదతమ్ముఁ డన్నతోఁ బ్రతిఘటించి బెలగాము, సంగమవలసవారి సాహాయ్యంబునం జేసి నారాయణపట్టణమున స్వతంత్రరాజ్యము స్థాపించుకొనియె నయ్యన్నదమ్ముల పోరాటంబ సంపగాఁ గొని కలహాండియు స్వాతంత్ర్యముం బడసె నంత నమ్మునటి రామచంద్రదేవు మూఁడేండ్లు రాజ్యం జేసి ♦రుద్రాద్రి భూ సంఖ్య నొప్పు హాయనంబున స్వర్గంబునకు నిర్గమించె నవ్వల నతని తమ్ముఁడు బలరామదేవు రాజై నారాయణపట్టణంబునన యుండి రెండేండ్లు పాలించి దేహాంత చాలించిన వెనుక నతని తమ్ముఁడు రెండవ విశ్వంభరదేవుఁడు ‡పావకాజ్ఞాద్రి జ్యా సంఖ్యం బొల్చు నబ్దంబున రాజ్యసింహాసనం బలంకరించె. 69

* వసు గగ నాద్రి భూ-1708

♦ రుద్రాద్రి భూ-1711

‡ పావకాజ్ఞాద్రి జ్యా-1713

సీ. మంత్రిసామంతులమంత్రంబునం జేసి
ధాత్రి యంతయు వారితలన పెట్టి
రాజ్యాంగములయందు శ్రద్ధ యింతయు లేక
నారాయణపురంబున న్వసించి
చెఱువులు నూతులు క్షేత్రంబు లం దందు
నిలిపి జంఝూవతి కలరునాన
కట్ట గట్టించియుఁ గాలముం గడపె ము
న్నార్యుర భార్యలు సర్వి కొలువ
తే. సుమతిమతి మహేంద్రమిశ్రుండు మంత్రి
పలుకఁ గూరేళ్ళనరసింహభట్టునకు గ
జపతినగరోపమండలస్థ మగునమధు
పాడు నగ్రహారము చేసి భక్తి నిచ్చె. 70
తే. ప్రతిదినంబును నందాపురమున నుండి
కనకదుర్గాప్రసాదము గలుగువఱకుఁ
గుడువనివ్రతంబు గలిగి యొక్కఁ డగునాఁట
నది లభింపమి నస్తుండై నవనిభుఁడు. 71

వ. నాఁటిరేయి స్వప్నంబునఁ గనకదుర్గ ప్రత్యక్షంబై ప్రత్యహంబును నందాపురంబునుండి నాప్రసాదము నీకు వచ్చుట దుర్లభంబు నీవు మఱి యొక్కదుర్గావిగ్రహముఁ జేయించి ప్రతిష్ఠించి తత్ప్రసాదము స్వీకరించుచుండు మదియు నీకు

శ్రేయస్కరం బయ్యెడు ననిన నతం డట్లు కావించి నియమంబు
చెల్లించుకొని యిమ్మ విష్ణుడావిగ్రహంబులు రెండును జయపుర
ప్రాకారమధ్యంబునం బ్రకాశించుచున్న వల్లున్నవిశ్వంభర
దేవుండు. 72

మ. పడమూర్ద్వెల్వను దేవనందనుస కొప్ప న్నాకు నం దర్ధమే
బాందలంబోలచెయుచుఁ బత్న్లకునై ముప్రొద్దు చింతించుచుం
దుదకాతండుశత్ర్యాబ్జముఖులందోకొంచునుద్వాహముల్
గదురం జేసికొనంగఁ గల్గె జనముల్ హాహాయటం బాడఁగన్.

క. శ్రీలోలుం డగునతఁ డా
లోలాక్షుల కంతిపురములుఁ బూఁదోటల్
కేళాకుళులున్ నగళులు
కేళీగిరులున్ గ్రియానుకృతి నిర్మించెన్. 74

శా. కన్నుం బండువు గాఁగ వెన్నెల కడుం గాయంగ రే యెల్ల న
మున్నార్వు ర్వనితామణుల్ గొలిచిరా భూపాలచంద్రుండు సం
పన్నం బై తగుబాహ్యభూపవనికిన్ వాహ్యాళి వేంచేసి యం
దెన్న న్వెన్నెలవత్తులాఁడు నత మెంతేసంతసం బేర్పడన్. 75

మ. చలువం గోరెడు గ్రీష్మవాసరములన్ సాయాహ్నవేళ న్నదీ
పులినప్రాంతములందు మండలగతి న్మున్నూర్వురుం గూరుచుం
డ లలిం దా నొకపింఛముంగరములన్ గైకొంచుఁ దన్మధ్యమం
దెలన వ్వొప్పఁగ నాడుఁ బాడు నతఁ డెంతేసంతసంబందుచున్.

శా. మూఁడున్నాళులునారులొక్కగతిమైఁబోఁ జేతులంగట్టి మో
ఖాడం గదలించుచుం బదము లెంతే వింతగా నెత్తుచుం
గ్రీడాలోలత మండలభ్రమణముల్ రెక్కొనతం డందు మే
నాడంబోఁ గరతాళముల్ సలుపుచున్ వ్యాలోలతం జూపెడున్.

చ. జలములఁ జల్లులాటల నెసంగి మునింగినవారి ముట్టుకో
గలఁడయి యుందు నందు నెమకం దిరుగాడుచుఁ దమ్మిపూవులం
గలయఁగ నంటి కంటి నిదె కాంత మొగం బని పల్కునంత న
మ్మెలతలు నవ్వి కాదనుచు మేలము సేయ నతండు బెండగున్.

ఉ. ఒక్కొకచేడెమన్యమున నొక్కొకమా ఱొకచక్కి నిల్చుచున్
నుక్కవఁ బిల్చుచున్ మఱియు మాటలు సల్పుచు నీటఁ గొల్చుచుం
జక్కటి కేగు దెమ్మనుచు సందిటఁ బట్టి సడల్చుచున్ మదిన్
నిక్కము లేని చెయ్వులను నిల్చుచుఁ బాల్చు నతండు నిచ్చలున్.

వ. ఇట్లనేకవిధంబులఁ గేళీవిహారంబులం దేలుచు నతండు ముప్పది తొమ్మిదేండ్లు రాజ్యంబేలి పదియేడువందల నేబదిరెండవ సంవత్సరంబునఁ గాలధర్మంబు నొందుటయును. 80

తే. అతనికాంతలు మున్నూర్వు రదటు లేక
వానితో సహగమనము పూని చేసి
రచ్చెరువు నొంద లోకము నాస్థలం బి
ప్పుడు సతీగర్భ మనుపేరఁ బొద్దలుచుండు. 81

వ. ఆద్వితీయవిశ్వంభరదేవు ననంతరంబున నతనిసవతితమ్ముం
డగులాలాకృష్ణదేవుండు రాజ్యసింహాసనం బధిష్ఠించి రామ
రాజ్యంబు వోలె పూజ్యసామ్రాజ్యంబు పరిపాలించుచు. 82

సీ. అతఁడు జగన్నథయాత్రకై చని మళ్ళి
వచ్చుదారిని గుడివాఁడలోనఁ
దమపూర్వు లగ్రహారముసల్పినది విని
త్రవ్వించె నటఁ జెర్వు దాని కిపుడు
లాలాచెఱువు నాఁగఁ గ్రాలుఁ బే ర్బొబ్బిలి
పరిసరమున నిచ్చెఁ బదియు నెన్మి
దగ్రహారంబుల నగ్రజన్ముల కవి
నందాపురముపట్టి నాఁ దలిర్చు

తే. అపుడు పర్లకిమిడినుండి యతిసమర్థుఁ
డైనపట్నాయకునిని నారాయణాఖ్యు
బాదలఁ బిల్చి సరాబాడి వుల్లు నపద
రము మఱా యీఁగ నవి బర్లకిమిడి కొనియె. 83

వ. అట్లాతం డా అబ్దంబులు రాజ్యంబు పాలించె నపు డతని
వైమాత్రేయానుజుం డైనగోపీనాథదేవు పర్లాకిమిడివారి కులు
కాబాదు దేశ మిచ్చి వారిసాయంబున గుణుపురము తన
వశంబు చేసికొనియె మఱియుం దనసోదరుం డైనవిక్రమదేవుం

డన్నతోఁ గలహించి విజయనగరరాజుల సైన్యసాహాయ్యం బునఁ గయ్యంబునకుఁ గాలుద్రవ్వె నది యెఱింగి లాలా కృష్ణుం డనుజన్ము నోడింప నోడి రాష్ట్రికల్లోలము సహింపక రాజ్యంబు వీడి కళ్యాణసింగుపురంబునకుం బోయి సుఖం బుండె నంత నాప్రథమవిక్రమదేవుండు రాజై నారాయణ పట్టణంబునుండి జయపురంబునకు రాజధానిఁ మార్చి రాజ్యంబు సేయుచు. 84

సీ. మలకనగిరియొద్ద మార్కొన్నతురకలఁ
బ్రెంచివారలతోడఁ బిలుకుమార్చె
సమరకోటం బోరి కమరి వచ్చినమరా
టీదండు నెదిరి యోడించి పుచ్చె
బస్తరునకు సాయపడి కోటపాడును,
జుపుచుండయును, బోరఘరును, రాయ
ఘరును, నమరుకోటఁ గైకొనియె న్వారి
వలన నామన్నెఁడు ప్రతిఫలముగ
తే. రాయఘడచెంతఁ గిమిడివారలకుఁ దోడు
పడి విజయనగరమువారిఁ బాఱఁ దోలి
తద్గతం బగునిజభూమిఁ దరిమి కొనియెఁ
బీరవిక్రముఁ డయ్యాదివిక్రముండు. 85

వ. అతనికి రామచంద్రదేవ, జగన్నాథదేవ, నరసింగదేవు లను ముగ్గురు కోమాళ్ళందు జగన్నాథదేవునకు నవరంగపురంబును

జగన్నాథపురమును; నరసింగదేవునకు గుడారియు నిచ్చెను. జగన్నాథదేవునకుఁ గృష్ణదేవుండును నరసింగదేవునకుఁ జైతన్యదేవుండును బుట్టిరి. జగన్నాథకృష్ణదేవు లంతరించుటం జేసి చైతన్యదేవుండు నవరంగపురజగన్నాథపురములఁ దనకు డారిం జేర్చుకొనియెం గాని తాను నపుత్రకుం డై పోవుటం జేసి వానిభార్య లయినపాపయమ్మ పట్టమహాదేవి, దేవసేవి, సులోచనదేవు, లాగ్రామంబు లనుభవించినపిమ్మట నవి వరల జయపురసంస్థానంబునం గలసె నిట్లు పుత్రపౌత్రాభివృద్ధిం బొలుపొందిన ప్రథమ విక్రమదేవుం డిరువదిమూఁడు వర్షం †బులు రాజ్యం బేలి ధరావస్వద్రిచంద్రులం బొందు నేటఁ గాలధర్మంబు నొందె నంత నతని జ్యేష్ఠపుత్త్రుం డగు రామచంద్రదేవుండు రాజేంద్రుం డై. 86

సీ. జగతి రెండవ రామచంద్రుండు నా నొప్పి
పోరు లేక సుఖించుపుంతి నెమకఁ
గలిగి యీష్టిండియాకంపెనీ కరసాలు
పదియుఁ దొమ్మిద నేలు పన్నెనంగ
నన్నదు గల్పించి జయపురరాజ్యంబు
పూజ్య మై వెలుఁగ నచ్చఁ బోషణించె
దద్దేశములనుండి తెప్పించి ద్విజులను
దన దేశమున నెల్లెఁ దనరఁ జేసి

---

†ధరావస్వద్రిచంద్రులు=1781

తే. గ్రామములు గట్టి యగ్రహారములు నిలిపి
యడవు లెల్ల సేద్యములకు ననువుపఱచి
ప్రబలి వీరాధివీర వీరప్రతాప
నందపురభూప బిరుదము లందఁ గలిగె. 87

సీ. అతఁడు శ్రీజయపురమం దున్నప్రాఁగోట
విడిచి క్రొఁగోటఁ గావించినాఁడు
నందపురంబునయం దున్నకనకదు
ర్గను వల్లభాఖ్యనారాయణునిని
తెప్పించి కోటఁ బ్రతిష్ఠించి భక్తిమై
సేవించి మిగులఁ బూజించినాఁడు
తనమంత్రి యైన పేర్మిఁ జనుజగన్నాథుని
పేరఁ బెంజెఱువ త్రవ్వించినాఁడు

తే. మఱియు నతనికిఁ బోడరమల్లు ధాట
రాజు వీరవరుం డను తేజమిూఱ
బిరుదములతోడ బెగ్గాము ప్రీతి నిచ్చె
సర్వనుతకీర్తి శ్రీరామచంద్రమూర్తి. 88

సీ. బస్తరురాజై ప్రబలుసజగసింగు
సనిమొన నధియించి యతనియనుజుఁ
డగుదరియూసింగు నట రాజుఁ జేయ నా
తఁడు తమవారు ము న్నొడిసి తీసి

కొన్నట్టిచురుచుండ, కోట్పా, డమరకోట,
పోర్ఖడ, సందిరాల్ మొదలుగలుగు
గ్రామముల్ వెండి యారాజున కిచ్చె దం
తేశ్వరిసాక్ష్యము నీయ నుండఁ

తే. దన్నుఁ గోడ్పాడుకడ మాఱుకొన్న రామ
చంద్రవాహు మరాటిశూరేంద్రు గెలిచి
బస్తరు సితధ్వజము తానె పట్టి తెచ్చె
శౌర్యగతిరావు శ్రీరామచంద్ర దేవు. 89

తే. ఆసితధ్వజ మిపుడు జయపురమందు
నాశ్వయుజశుద్ధమున ద్వితీయాదినమునఁ
గోటలో నెత్తుదురు నాఁటఁగోలె నుత్స
వమ్ము ప్రారంభ మగు నవ్వారమ్మునందు. 90

తే. పద్మనాభమునం బూసపాటివిజయ
రామభూపతితో బ్రిటిష్సైన్యములకైన
పోరునఁ సాయపడ బ్రిటిష్వారికి జయ
మలరఁగాఁ జేసి మెప్పందె నప్పు డతఁడు. 91

తే. అతఁడు కలహాండి నుదయసింగాత్మజాత
గౌరిపట్టమహాదేవిఁ గోరి పెండ్లి
యాడి నల్వదినాలుగుహాయనములు
ప్రజల నేలెను దనకన్న ప్రజల యట్లు. 92

వ. అమ్మహారాజట్లు సర్వప్రజారంజకంబుగా రాజ్య మేలి *బాణ నేత్ర గజోర్వీ సంఖ్య హూణశక మొప్పునప్పుడు పార్థివ సంవత్సరకార్తికకృష్ణత్రయోదశీదినంబున విష్ణుసాయుజ్యంబు నొందె నంత నతనిపుత్రుండగు రెండవవిక్రమదేవుండు పట్టభద్రుండై రాజ్యంబు నేయుచున్నసమయంబున నాగన్నదొర, సన్యాసిభూపతి, లిమ్మచంద్రదేవు, లక్ష్మన్నదొర, శానథాట రాజు, ఘోనసిగ్గి, బలియారసింహుండు, ముఖవీరభద్రరాజు మున్నగువారు చేసినపితూరీలలో దొరతనమువారికిం దోడు నీడ లై సాయంబు చేసినచోన వారిమెప్పులకుం బాత్రం బయ్యె నయ్యెడం గళ్యాణపురంబునకుం బోయినతనపెద్దతండ్రి యగులాలాకృష్ణదేవుసంతతివారికిం గళ్యాణపురం బినాము గా నిచ్చె నతండు కాకతీయవంశపులాలావారికుమారిత యగు నమృతకుమారీ దేవియు చంద్రవంశపుబాహుబలేంద్రులవారి కన్య సువర్ణదేవియు లోనగునైదుగురుగరితలం బెండ్లియాడి యమృతకుమారీ దేవియందు రామచంద్రదేవు విశ్వంభర దేవులను; సువర్ణదేవియందుం గృష్ణచంద్రదేవుం గాంచె నందుం గృష్ణచంద్రదేవు రామచంద్రదేవుకన్నం జిన్నయు విశ్వంభరదేవుకన్నం బెద్దయు నై పేరు గాంచెనాలో దేశం బల్లకల్లోలం బయ్యె మంత్రులు స్వతంత్రులైరి. పుత్రులును గొండలు ముఠేదారులునుం గలిసి రాజుపై ద్వేషించరపు డేజంటు

* బాణ నేత్ర గజోర్వీ 1825

న్నాలెన్సు వారిసంధికై ప్రయత్నించెం గాని యది పొసంగ మించేక నుప్పదియైదుసమలు రాజ్యమేలిన శ్రీవిక్రమదేవు తనకొడుకు రామచంద్రదేవునకు రాజ్యం బిచ్చి తాను నారాయణపురంబునకుం జని కాలక్షేపంబు చేయుచు హూణశకంబు * గగన ర సేభ భూ సంఖ్యం బొందుపడియున్నయప్పుడు రౌద్రిసంవత్సరభాద్రపదకృష్ణనవమీశుక్రవారంబునఁ బరమపదంబు నొందె ననంతరకాలంబున జయపురరాజ్యంబు క్షీణించెఁ బ్రథమవిశ్వంభరదేవుకాలంబున నున్న నందాపురరాజ్యంబును, విశాఖపట్టణమండలంబులో విభాగంబులును, శ్రీకాకుళములో ఎచ్చెర్లకోడూరుముఠాయు నన్యులచేతికిం జిక్కె విశ్వంభరునాఁటి సామంతులుగా నున్నవా రెల్ల స్వతంత్రులై కలహండి, కాశీపురము, నవరంగపురము, గుడారి, బొబ్బిలి, షేరగి, కురవాము, రామచంద్రపురము, పార్వతీపురము, సాలూరు, పాచిపెంట లోనగుపరగణాలం జేసికొని ప్రభువులై రట్టిసమయంబున మూఁడవరామచంద్రదేవు కృష్ణచంద్రదేవవిశ్వంభరు లనునునుజులం గూడి రాజ్యపాలనంబు గావించె నది యెట్టి దనిన. 93

సీ. రామచంద్రుఁడు ప్రజారంజకంబుగ రాజ్య
పరిపాలన మొనర్చి ప్రజలఁ బ్రీతిఁ

---

* గగన ర సేభ భూ-1860

గైకొని పోయినగ్రామాదులను గ్రమ
క్రమమునఁ గొన్నింటిఁ గైవసంబు
కావించుకొని ధనాగారముల్ నిండించి
నృపుల కప్పాల నిచ్చి వృద్ధి చేసి
తనక్రిమినల్ సివి లనుశక్తులను వీడి
సర్కారునకు నిచ్చి సనదు గాంచి

తే. దాత యై నీతిశాలి యై భూతలజన
రంజకుం డయి బాహుపరాక్రమాన్వి
తుం డయి సమర్థుఁ డై జనస్తోత్రపాత్రుఁ
డై మెలంగెను రామచంద్రాధినేత. 94

సీ. చెంగరేగి గుణుపురసీమ నల్లరిచేయు
సవరలపోగ రెల్ల సమయఁ జేసె
బస్తరుపురములో సిస్తుమీరినయల
జడి యెల్ల వేల్మిడి నడఁగఁ ద్రొక్క
రంపపితూరిలోఁ గంపించుదొరలకుఁ
జేదోడుపడఁ దనసేన సంపె
విక్టోరియారాజ్ఞివిశ్వాసపాత్రుఁ డై
పరఁగి మహారాజబిరుద మందె

తే. వేనవేల్సొమ్ము వ్యయము గావించి కోట
యందుఁ బొందుగ దర్బారుహాలు గట్టె
పవిత్రగుణవర్తి దళితసన్మునిజనార్తి
చంద్రసమకీర్తి శ్రీరామచంద్రమూర్తి. 95

తే. అతఁడు కాశ్యపగోత్రుఁడై యలరుకాక
తీయవంశజుఁ డగులాలుదేవసుతను
లక్ష్మినిఁ బెండ్లియాడి యాలలనవలన
దేవసన్నిభు విక్రమదేవుఁ గనియె. 96

పంచచామరము.

తృతీయరామచంద్రదేవు తేజమొప్ప రాజ్యమ
గ్గతి న్వహించి యేలుచున్నకాలమందుఁ గాలదు
ష్కృతి న్విమాతసూతి యైనకృష్ణచంద్రదేవుపై
మతి న్మహాగ్రహంబు మాటిమాట మానె మాటికిన్. 97

కథానాయకుని తల్లిదండ్రులు

ఉ. విక్రమనందనుం బొగడు విశ్రుతి గాంచినకృష్ణచంద్రుఁ డ
ప్రక్రమపద్ధతిం దనకు రాజ్యవిభుత్వము లేక యుండినన్
విక్రమనిర్జితారిపృథివీధవుఁడై తనయగ్రజోన్నతి
ప్రక్రియ సర్వదేశములఁ బ్రస్తుతికెక్కఁగఁ జేసెఁ బెంపునన్

తే. కృష్ణచంద్రునిదేవేరి కీర్తనీయ
చంద్రవంశబాహుబలేంద్రసంతతి నయి

ప్రబలునట్టిలక్ష్మీపతిరాయపుత్రి
పరఁగుచుండు రేఖాదేవి ప్రఖ్యాతదేవి. 99

సీ. అగజాత యై చరునర్ధదేహము హరిం
పసిసర్వమంగళ వనిత యీమె
పలుకవు లేకచంచలత నొంగష్టఁ గని
మంగళాదేవత మగువ యీమె
సకలసన్మూలోఁ గని అవ్వాలయి
రచ్చ కెక్కనివాణి రమణి యీమె
నాక మేఁద్గారసాని నని విజ్ఞపీఁగని
సుమనోవరాంగన సుదతి యీమె

తే. అనుమఁ బండితు లెల్లరు నభినుతింప
ధరణిఁ బరమపాతివ్రత్యగరిమఁ బరఁగి
గోప్యతసమును గైకొని యొప్పమీఱె
శ్రీమహితరేఖ శ్రీరేఖ శివమయూఖ. 100

వ. అట్టిక్షితిసత్రాశిరోమణిం బత్ని 7 బడసినకృష్ణచంద్ర దే
వతిభక్తిం జేయుచుండినం దనపై సన్న ద్వేషించుటం జేసి
జయపురంబున నుండ నొల్లక గుణుపురంబునఁ గొన్నినాళ్ళును
మాడుగులం గొన్నినాళ్ళును బంధుగృహంబులఁ గాలక్షే
పంబు చేసి పిమ్మట గంజాముమండలంబునందలిపర్వతాలుపేట

యనునగ్రహారంబునకుం జని కొన్నిన ళ్ళుండి యట నుండి
ముఖలింగక్షేత్రంబుకడ నున్ననగరికటకంబునకుం బోయి
కాపురంబుండె నంతి నిక్కడ. 101

తే. అల్లవిశ్వంభరుం డన్న కాపుఁ డగుచు
మాడుగులకృష్ణభూపతిమాన్యకన్య
నమ్మదేవిని బెండ్లాడి యామెవలనఁ
గనియె రాజేంద్రమణిదేవి యనెడుసుతను. 102

వ. అట్లు వైమాత్రేయద్వేషి యై తృతీయరామచంద్రదేవిభు వదితొమ్మిదివర్షంబులు రాజ్యంబు పాలించి. 103

† తే. హాయనంబు నిషు గిరి వార ర్ణోర్వి సంఖ్య
వెలయుసంవత్సరంబున విక్రముఁ డను
నందనుం గని వాణిశబ్దాలు గైన
హాయనంబునఁ బెడఁబాసి యరిగె దివికి. 104

ఉ. మైనరు గాన విక్రమకుమారుఁడు రాజ్య మమానిలోనఁ గం
ధాన మొనర్చియుం బ్రిటిష్ నాధులపంపున మైలు వేలె నై
నైనసమల్ జగం బెఱుఁగునట్లుగఁ దొమ్మిదిలక్షలా
నౌ నన నట్టికాలమునయందుఁ గనంబడె వాక్యసంబుఁ లే.

సీ. అవ్వల రాజ్యము నందె విక్రమదేవుఁ
డది ఘనతకు నెక్కు నానఁ జేసి

ఇషు ౧౦ వార ర్ణో౬-1875

మహాలుఁ గట్టించి మంచివస్తువు లెన్నొ
నేటికి తెప్పించి దేశమునుండి
జయపురకోటలో స్థాపించి రాణా ల్ప్ర-
చేరీల్ దవాణాలు పేరు గలుగు
మంత్రులుం గలుగంగ మహి నేలి బిసముకో
టయు మాడుగులయు బిడారును నవ

తే. రంగపురమును స్వైజ్య మెసంగఁ జేసి
గెలిచి లక్ష్మీపురోపమండలము మఱియు
సాము మేరంగియును గొన్ని భూములు జయ
పురమురాజ్యమునం గూర్చి గరిమఁ గాంచె. 106

క. ఆసారోదారునకుఁ
పాసి మహో ... ...
గే. సీ. ఐ. ఈ. బిరుదము
భాసిల్ల గవర్నమెంటువా రిడి రేమిఁ. 107

సీ. పొదలుసింద్రావతీనదమీఁద వంతెన
లిరుఁ గట్టుటకు సార్ధలక్ష నిచ్చె
విద్యాగురువు మాస్టుపేర సత్రముఁ గట్ట
నక్షయ్యముగ సార్ధలక్ష నిచ్చె
జెన్నపురంబున స్త్రీకళాశాలహా
ల్కట్టుటకై యొకలక్ష నిచ్చె

నైరోగ్యసంగ్రామ ఘనగుణవృద్ధి వైద్యశా
లానొక నిర్మింప బడు నిచ్చె

తే. మఱియు నెన్నెని లక్ష లామాన్యచరితుఁ
డిచ్చె ధర్మకార్యములకు నెల్లదారల
మెప్పులకు నయి జగతిలో గొప్పపేరు
సంగ్రహించె ధనాఢ్యుఁ డై సజ్జనుఁ డయి. 108

తే. సత్రములు వైద్యశాలలు చావడులును
గట్టుటయె కాక రామకోట గట్టిఁ బిదప
క్రొత్తగా సూర్యమహా [illegible]నుకోటఁ గట్టి
పృథ్విఁ గల్పవృక్షం బన పేరు గాంచె. 109

సీ. శ్రీత్రితీయాశ్రమ మందె [illegible]
[illegible] సుకుమా[illegible]
నరసింహానంద్యాశ్రమతీర్థుల సకలసూర్యుఁ గని ముప్పదియొక్క
వత్సరంబులు వసుంధర నేలి. 110

*క. గగ నాక్షి ధాత్రి చంద్రుల
దగిలినకల్యాణాబ్దమందు ధర్మాత్ముఁ డతఁ
డగు సనఁ బ్రయాగపురిలో
సుగతిం గొని రామచంద్రుఁ డొప్పె సయముకన్. 111

* గగ నాక్షి ధాత్రి చంద్రులు-1920

వ. ఈరాజేంద్రునియు నితనిపుత్రునియు చరిత్రంబు భవిష్యంబైనను
ప్రభూతంబు చేసి చెప్పెదు నవధరింపుము. 112

క. ఆవిధి మూఁడపవిక్రమ
దేవతిగిన రామచంద్రదేవతనిసుతుం
డావసుధారాజ్యరమన్
బ్రావీణ్య మెసంగఁ దాల్చు బాహుయుగమునన్. 113

తే. తాను బలరామపురరాజతనయ లక్ష్మిఁ
జేకొనెదుఁ బట్టమహిషి గాఁ జెల్లెలు నర
సింహపద్మావతీదేవి శ్రీపద్మైక
శామహారాజసుతుని కేల్వట్టు నధిప. 114

సీ. నాగ్గవరామచంద్రమహేంద్రచంద్రుఁడు
పట్టభద్రుండైనపై నగుసమఁ
గఁడయు మహారాజపదము లిజస్నిలివ్
కౌన్సిలుమంబపై ఘనతఁ గాంచు
నాయాంధ్రవిశ్వవిద్యాలయమునకుఁ బ్రో
ఛాన్సెల రగుచు యశంబునొందు
నిర్వాకకళాశాల కుర్వీపతుల్ మెచ్చ
లక్షరూప్యంబులు లలిగ నిచ్చు

తే. జయపురిం బాఠశాలహాస్టలును స్త్రీల
కాసుపత్రియుఁ గట్టించు నావిశాఖ

పురమునఁ హావామహాలు సంపూర్ణవిభవ
విస్తరముగ నన్నూఁబువే ల్వోటి సలుపు. 115

వ. ఇట్లు మహోన్నతంబు గాఁ జతుర్థరామచంద్రదేవు జయపుర రాజ్యపట్టభద్రుం డై ప్రజారంజకంబు గాఁ బదునొక్కేండ్లు రాజ్యంబు సేయు నాకన్నింపు మంత్రకుమ న్నట్లునగరికటకం బుఁనుం బోఁబు కాపురంబున్నకృష్ణచంద్రదేవుండు. 116

కృష్ణచంద్రుని చరిత్రము

ఉ. చంద్రుఁడు కృష్ణపక్షముల సర్వజనంబుల కింపు గూర్పఁ గా
సాంద్రకళాభిరాముఁ డయి సన్నుతిఁ గాంచఁ డటంచునాధరి
త్రీంద్రుఁడు కీర్తిచంద్రికలఁ గృష్ణమునందును గాచి తత్తమ
స్సాంద్రతఁబాపి లోకమున సన్నుతి కెక్కెను గృష్ణచంద్రుఁడై.

సీ. అడిగినయర్థంబు లర్థుల కరలేక
యిచ్చెడుముచ్చట నెనఁగువాఁడు
ఘనతర మీయుపకారంబు నీచేత
గాఁ దగు నన్నచోఁ గడఁగువాఁడు
పరుఁ డైన బాధలఁ బడనున్నఁ జేతనై
నంతలోఁ దొలఁగింప నలరువాఁడు
భూతదయాళుత్వబుద్ధి నెల్లెడ మంచి
వాఁ డని పేరంది వఱలువాఁడు

తే. అతఁడు నలువొందు సత్యవాక్యప్రవర్త
కుఁడు శాంతుండు సుగుణసాంద్రుండు మృదుల
హృదయుఁ డాచారనిరతుండు సదమలుండు
రాజచంద్రుండు కృష్ణచంద్రప్రభుండు. 118

సీ. మొదలనీఁ డయ్యె నే సదమలహృదయుండు
రాజద్ధనంబున రాజరాజు
బొదలనీఁ డయ్యె నేబుధమాన్యచరితుండు
జ్ఞానప్రపత్తిమై జనకరాజు
గదలనీఁ డయ్యె నేకరుణావలోకనుం
డతివిసర్జనమున నంగరాజు
బ్రిదులనీఁ డయ్యె నేవిఖ్యాతముండు
దివ్యభోగంబున దేవరాజు

తే. అతఁడు పెంపొందు శ్రీశంకరాన్వవాయ
కలశవారాశిచంద్రుండు కాశ్యపీంద్ర
వినుతసద్గుణసాంద్రుండు వనితభూసు
రేంద్రుఁ డమలయశోజితార్యేంద్రుఁ డవని. 119

వ. అట్టిశ్రీకృష్ణచంద్రదేవుం డద్వైతాత్ముండు గావున హరిహర
భేదంబు పాటింపనిపరమభక్తుండై. 120

మ. శివపంచాక్షరి బిల్వపత్రములపైఁ జిత్రించి వేల్ వేలు గా
శివదేవుం ముఖలింగదేశమున నాశ్రీకృష్ణచంద్రుఁడు శా

త్రవిధిఁ బూజలు చేసి ప్రత్యహమునా సావిత్రియుఁ బాలయున్
శివపంచాక్షరియున్ జపించు నియమాన్వితాంతరంగంబునన్.

శా. శ్రీకూర్మంబునఁ గూర్మనాథు నెదుటం జిత్రాసనాసీనుఁడై
ప్రాకామ్యం బిడుమంత్రరాజము జపింపం జాలి శ్రీవైష్ణవుల్
వాకో సూక్తములన్ సహస్రతులసీపత్రంబులం బూజ ల
స్తోకాంతర్గతభక్తి సల్ప నలకృష్ణుం డిష్టరోవిష్ణువై. 122

తే. అతఁడు సంతానకాంక్షుమై నధికతపము
నిన్ను మనమున నిడికొని కొన్నివత్స
రములు గావించి నీదయారసపరిప్లు
తాంగుఁడై యొప్పెఁ దనవంశ మతిశయిల్ల. 123

వ. అట్టియవసరంబున నతనికి నీప్రసాదంబున సువర్ణదేవి యను
నొక్క కన్యామణి జన్మించె ననంతరకాలంబున నామె పర్లా
కిమిడిప్రభు వగుగౌరచంద్రగజపతినారాయణదేవునకుం దేవే
రియై దివ్యపదంబు నొందె నంత. 124

మ. అతిభక్తుం డగుకృష్ణచంద్రుఁడు నినున్ ధ్యానించి సేవించుచున్
సతియుం దానును బెక్కువర్షములు నిష్ఠన్ సద్వ్రతంబూన నా
వ్రతమధ్యంబున నీవు వారలకు స్వప్నంబందు సాక్షాత్కరిం
చి తగం గోర్కుఁడు నే వరం బిడఁగ వాసిన్ సత్పుత్రునం టచ్యుతా,

చ. అనవుడు వారు హర్షమున నంజలి చేసి నమస్కరించి మ
మ్మనుమతిఁ బ్రోవ భావమునయందుఁ దలంచెడువాఁడ వేని నీ
ఘన మగునంశముం గలిగి కాశ్యపి నేలఁగఁ జాలి పండితుం
డనుపమకీర్తి నై తనరునాత్మజు నీయ ననుగ్రహింపవే. 126

క. అని వేఁడ వారి నెంతయు
ననుకంప సమాదరించి యట్ల యగుం గా
కని వర మొసంగి యుంటివి
ఘనభుజ! నీ కెఱుఁగరానికరణులు గలవే. 127

వ. అని చెప్పిన నప్పుండరీకాక్షుం డౌ నది యట్టిద యని విజ్ఞానం బభినయించినంత వామదేవాదు లట్లు కావించి లోకోపద్రవం బపనయింపు మని ప్రశంసించుచుండ నండ నంజలిఘటించి యున్ననారదమునీంద్రుం దిలకించి దేవమునీ! నేను నీప్రార్థనంబునం జేసి ధరణీతలంబునం దవతరించి సర్వజనసమ్మతం బగుకార్యంబు సాధించెదం గాక నీ వింక విగతజ్వరుండ వై యుండు మని పల్కుచున్నంత సభాసదు లెల్లరు మేలు మే లని ప్రశంసించుచు నతనియనుమతిం బడసి కొలువు చాలించి యథాగతకృతగమను లై రని చెప్పిన శ్రోత లవ్వలి వృత్తాంతంబు సెప్పు మని కథకు నడుగుటయును. 128

ఉ ల్లా సాం త ము

మ. ముఖలింగేశ్వరుసత్ప్రసాదమునసంపూర్ణప్రభావాఢ్యుఁ డై
మఖభుజ్నాథముఖాష్టదిక్పతిలసన్మాత్రాప్రభూతాంగుఁ డై
నిఖిలైశ్వర్యసమేతుఁ డై వసుమతీనేతృత్వవిఖ్యాతుఁ డై
సుఖియౌవిక్రమదేవవర్మ జగతిం శోభిల్లు నెల్లప్పుడున్.

గ ద్య ము.

ఇది శ్రీమత్కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి
ప్రణీతంబైన విజయలక్ష్మీవిలాసం బను
నపూర్వప్రబంధంబునం
దృతీయోల్లాసము
శ్రీ. శ్రీ. శ్రీ.



శ్రీరస్తు.

విజయలక్ష్మీవిలాసము

అను

విక్రమాభ్యుదయము.

చతుర్థోల్లాసము.

మద్విష్ణ్వంశమునన్
భూమీశ్వరుఁ డగుచు జగతిఁ బుట్టి జయపుర
శ్రీమించువిక్రమార్కుఁ డ
సామాన్యప్రతిభ నలరు శాశ్వతకీర్తిన్. 1

వ. అక్కథకుండు శ్రోతల కిట్లనియె నట్లు పుత్రకామేష్టిం జేసిన శ్రీరేఖాకృష్ణచంద్రదేవులకు విష్ణుదేవుండు ప్రత్యక్షం బై వరం బొసంగినకొంతకాలంబునకు శ్రీరేఖాదేవి గుర్విణి యయ్యె నయ్యెడ. 2

గుర్విణీవర్ణనము.

క. నెల దప్పెఁ గోర్కు లొప్పెను
బలుకులు నడకలును జాలఁ బడలికఁ జెప్పెన్

బలువేవి ళ్లోగిఁ గప్పెను
వెలవెల నై మోము కళలవిప్పం గుప్పెన్. 3

క. అలరెడు తేజముతోడన్
వెలుఁగొందెడుకొడుకు లోన వెలసినకతనన్
నెలఁతుక యొడ లయ్యెడలన్
దళతళ మనుకాంతి నలరెఁ దగఁ బరికింపన్. 4

క. సవతి యను వెసఁదకోపం
బవునో యనువగను బోలె నలివేశి కడున్
దవిలి భుజించెడి మన్నన్
భువిఁ గా దన నితరవస్తువులు లేవె తినన్. 5

వ. ఇట్లామె తొమ్మిది మాసంబులు సీమమోసి శుక్లనామసంవ
త్సరంబున జ్యేష్ఠమాసంబునఁ గృష్ణపక్షంబునఁ జతుర్థీభాను
వాసరంబున ధనిష్ఠానక్షత్రద్వితీయపాదంబున మేషలగ్నంబున
గురుఁడు మేషమును, రవిబుధశుక్రులు మిథునంబును, రాహు
వు కటకంబును, కుజుఁడు సింహంబును, శని వృశ్చికంబును,
జంద్రకేతువులు మకరంబునుబొంది యున్నయప్పు డొక్క
శుభముహూర్తంబునఁ బర్వతాలుపేటలోన. 6

శ్రీ విక్రమదేవవర్మ జననము

క. కనె సుకుమారుఁ గుమారున్
మనసిజకల్పోత్తమోహనశుభాకారున్

జననాథభవ్యలక్షణ
జనితౌజస్సారు స్వర్ణసదృశశరీరున్. 7

చ. నెఱిలగనంబునం బొడమి నిద్దపుతేజున వెల్గుచున్నయ
చ్చెఱుతను మంత్రసాని తన చేసురియం దగ బొడ్డు గోసి స్రోఁ
దెఱువలు లాలవోసి యరితిం బొడితోఁ బొగ వేసి యుయ్యెలం
బఱచిన మెత్తలం దునిచి పాటలు దీఁటుగఁ బాడిరూఁచుచున్.

ఆ. గాలి సోలి సోఁకి కందు సెడక యుండఁ
జల్లి బూది వేళ్ళ వెల్లకులును
నూఱి పొగలు వేసి నోములు నోచిరి
పేరటాండ్రు భక్తి పేరుకొనఁగ. 9

వ. అంతం గన్నతల్లి యగుశ్రీరేఖాదేవి యుల్లంబున సంతసిల్లుచు
దానును. 10

మ. తిలతైలం బొడలెల్ల రాసి వెనుకన్ దివ్యజ్యేష్ఠగంధంబునుం
గలయం జల్లి హరిద్రచూర్ణమును నల్గం బెట్టి గోర్వెచ్చనీ
ళులఁ దానం బొనరించి యార్చితడి పాలున్నొయియుంబోసియు
య్యెలమంచంబున మెత్తలందునిచి హాయింబ్రోచె నబ్బాలకున్.

శా. కాళ్ళుంజేతులు రెండుచేతులను దాఁ గైకొంచు నట్టిట్టు గా
వెళ్ళఁ ద్రిప్పుచు నింత నే పుదరము న్నీవున్ శరీరంబునన్
వేళ్ళన్ వ్రాయుచులోనజీర్ణమగుఁబాల్వెన్నల్ క్షణార్థంబులో
నే ళ్ళాబాడమందుఁ బోలె ననుచు న్వీక్షించు నబ్బాలకున్.

సీ. ఒకవేళ నుయ్యాల నునిచి బాలకు నూఁచి
జోలపాటలు పాడి క్రాలుచుండు
నొకమాఱు సంకుతో నునిచి పాలను బాలు
నోటిలోఁ బోసి లో నొక్కుచుండు
నొకతేప యురమునం దునిచి యడ్డాలు గా
చిఱుత ముద్దాడి లో ముఱియుచుండు
నొకమాటు పొత్తిళ్ళ నునిచి కన్నకుమారుఁ
బక్కలోఁ బండి తాఁ బాడుచుండు

తే. నొక్కపఱి మోము మోమున నునిచి నవ్వ
నొక్కతఱిఁ జిచ్చి గొట్టి న వ్వొప్పఁ జేయు
నొక్కతూఱి గిల్గింతల నొక్కి పెట్టు
నాత్మభవు నోముసమయంబునందుఁ దల్లి. 13

తే. ఉగ్గుఁబాలును లోనగునుచితవస్తు
సంతతులు పెట్టి పాపని సంతతంబు
నరసి పోషించు చుండె నయ్యన్నమిన్న
కంటినిఱ్ఱెప్పవిధమునఁ గాచికొంచు. 14

వ. అంతఁ గృష్ణచంద్రదేవుండు కుమారునకు జాతకర్మాదిసత్క్రి-
యాకలాపంబులు విధ్యుక్తక్రమంబునం జేసి శ్రీవిక్రమదేవవర్మ

యని నామకరణంబు వ్రాసె నంత నక్కుమారుండును శుక్ల
పక్షపాకరుసిచందంబున దినదినప్రవర్ధమానుం డై. 15

బా ల్య వ ర్ణ న ము

మ. నవరత్నంబులు రాలునో యనఁగ నానందంబు సంధించుచున్
సప్పు మో మెత్తి కలస్వరంబునను విన్నాణంబు సంధిల్లఁ గా
నెవ రేనిం బలికింప నూఁ! యనుచు లో నెన్నంగ మాటాడుసా
రవురీతిన్ జనకోటిముద్దులకుఁ దావై బాలుఁ డొప్పెం గడున్.

సీ. తల నెత్తి చూచుచు లలి నొత్తగిలుచును
గొన్నినాళ్ళకుఁ దానె కూచుచుండె
నది యిది చే నూని పదిలంబుగా లేచి
క్రమముగాఁ దుదకు విద్దెములు చేసెఁ
బడుచు లేచుచు వేడ్క పడి తప్పటడుగులు
వైచుచు నేర్చి చివరకు నడిచె
నాఁ! యంచు నూఁ! యంచు నట్టిట్టు లాడుచు
నాఁటికి నాఁటికి మాట లాడె

తే, బొమ్మలను గూర్చుకొని చాల సమ్మతమునఁ
బొంగి యాడుచు నంతట సంగడీండ్లఁ
గూడి యాడుచుఁ బాడుచుఁ దోడివారి
వేడ్కకల కయ్యె రాచ్చూలి పేర్మి నపుడు,

చ. తనచెలికాండ్రతోఁ గలసి తా నొకరా జయి వారు సేన యై
చని యతఁ డింతద న్వచట శాత్రవరాజచమూసమూహమం
చనుఁగులు తాము వోలె నగునందఱ గెల్చితి మంచు వారితో
వుసు దమ రాక్రమించుకొనిపుల్లలునాటెడునందునందునన్.

మత్తకోకిలము.

మట్టితోఁ గరులం బదాతుల మావులన్ శకటంబులం
బెట్టి యిట్టును నట్టు నయ్యవి పెల్లురేఁగినకిన్కమైఁ
గొట్టికొన్నటు చేసి యొండొరు కొంత సేపటిలో నొక
ళ్ళట్టె యోడినయట్లు చేయుచు నాటలాడు నతం డొగిన్. 19

చ. అడరి యనేరు లొక్కకడ నై తమవంకకు వచ్చి తత్పదం
బొడిసి కొనంగ నుండి రనునూహ జనించినయంతమాత్ర నొ
క్కడ చని వారిపైఁ బడి వికావికలై తఱలంగఁ గూయుచున్
జెడుగుడు లాడునాఁడు తమసీమజనుల్ బళియంచుమెచ్చఁగన్.

తే. శత్రువశమున నుండినసకలభూమి
భాగముల నిట్లు స్వవశంబు గాఁగఁ జేసి
కొందు నని తెల్పుటకు నేమొ కొండిక యతఁ
డుప్పుపట్టీల నాఁడు పెం పుప్పతిల్ల. 21

ఉ. వేగురు చుట్టు మూఁగికొని వేయివిధంబులఁ గన్నుఁ గప్పినన్
వీఁగనిచిత్తముం గలిగి విశ్రుతమార్గము వట్టి మెట్టుచున్

మూఁగినవంచకావళినిఁ బోకడఁ బెట్టెద నంచుఁ జెల్పు నా
దాఁగుడుమూఁత లాడుతఱి దాఁగినవారిని బట్టు నెట్టనన్. 22

తే. సూత్రముం బన్ని రాజ్యాంగశుద్ధపథము
నిట్టునట్టును బోకుండఁ బట్టి నిలిపి
లీల నాడింతు నని తెల్పు లీల నతఁడు
గాలిపడగల నాడించు బాలుఁ డగుచు. 23

తే. అట్లు బాల్యంబునందు కృష్ణాత్మజుండు
కష్టసుఖము లెఱుఁగక యభీష్ట గతుల
నెల్లవారల యుల్లము పల్లవింప
మెట్టు చల్లారుముద్దులపట్టి యయ్యె. 24

మ. అపు డాంగీరసనామవత్సరములో నాకృష్ణచంద్రాఖ్యుఁ డా
నృపచంద్రుండుకుటుంబయుక్తుఁ డగుచున్ శ్రీపర్వతాల్పేటనుం
డి పచారింపం దగునానగర్కటకుకు న్విచ్చేసి వాసించె నె
ల్లపుడున్ శ్రీముఖలింగదర్శనము సేయ న్వచ్చు నన్మెచ్చుటన్.

తే. అచట విక్రమదేవున కక్షరాభ్య
సనము గావించి బడి కంపి చదువఁ బెట్టెఁ
జదివె నాతఁడు శ్రీకృష్ణశతక మొండు
బాలరామాయణంబును బ్రజ్ఞ లేమి. 26

తే. ఇంతమాత్రమ తెలుఁగు నొక్కింతమాత్ర
నోఢ్రమును నేర్చె మూఁడేఁడు లుండి నగరి

కటకమున నెక్కి ధాత్రిబ్రదకమ్మునందు
దత్తుఁడై మాడుగుల కేగఁ దరలి యతఁడు. 27

ఉ. దత్తుఁడ యయ్యె మాడుగులధాత్రికి విక్రముఁ డంచు నారదుం
డత్తఱి నాలకించి యటులైన నతం డుదయించు నెన్నఁ గా
రిత్త యటంచు దాన మొనరించిన నయ్యది చెల్లకుండ నే
నెత్తులు పన్ని కార్యమున కెంతయు విఘ్న మొనర్తు నేర్పునన్.

తే. అతఁడు ఝూడ్షంఫాదుషా డైనఁ గాని
ధర్మసంస్థాపనము చేసి ధాత్రిఁ బ్రోవఁ
జాలఁ డామాడుగుల ఫాదుషాల లోని
యలఁతి సామంతసామ్రాజ్య మగును గాదె. 29

వ. అని నిశ్చయించి తదంతరాయాన్వేషణంబు గావించి వారివారి
యంతరంగంబుల నావహించి కార్యంబు సాధించ నదిరొట్టిననిన.

సీ. శిష్టకృష్ణకవీంద్రు నిష్టుఁడామాత్యుల
కృష్ణభూపతిభార్య లిద్ద ఱక్క
సెల్లెండ్రు గుజ్జుపురక్షితిపాలపుత్రికల్
పట్టంపుదేవి యై పరఁగు సీత
కృష్ణచంద్రుని వేఁడి యేకపుత్రుని విక్ర
ముని దత్తపుత్రుఁగాఁ గొనియె నంత
సీతామహాదేవిచెల్లెలున్ సతియు
నగునీలమణిదేవి యడ్డు దగిలి

తే. వ్యైజ్య మొనరించి దత్తత ప్రీలఁ జేసె
మనకథానాయకుం డంత మాతృల విడి
తల్లిదండ్రులచెంతకుఁ దరలి వచ్చి
నీతిమంజరి చదివె సంప్రీతి నచట. 31

వ. ఏడేండ్లయీడున దత్తుఁడై మామగులకుం జని రెండువత్స రంబు లట నుండినప్పు డతండు రఘువంశంబున రెండుసర్గలు చదివె నంత. 32

ఉ. మాతృలనుండి వచ్చినసమ౯ జనయిత్రి గర్భంబు నొందఁ బై
జ్యేష్ఠ మైనతండ్రి తన కేప్లియదా అరుదెంచినప్పు పో
గొ ట్టడువంగనై యతఁడు కొందఱు రమ్మని ప్రోత్సహించుట౯
వ ర్గయి వారి వెంబడిని వచ్చె విశాఖపురి న్వసింపఁగ౯. 33

తే. జయపురమునుండి సార్ధత్రిశతము మొదట
నడుమ నెనిమిది నూఱులు కడపటను స
హస్రమును మాసభృతి రాఁగ నయ్యె దాస
గాలమును ద్రోయుచుండె నాప్రోల నతఁడు. 34

నారదుఁడు సరస్వతికిఁ బ్రబోధించుట

వ. ఇట్లున్నసమయంబున నారదుం డొక్కనాఁడు బ్రాహ్మణ రూపంబున వచ్చి విద్యాభ్యాసము చేయుచున్నవిక్రమకుమా రుం గాంచి ధర్మసంస్థాపనదక్షుం డగునితనికి విద్య లొసంగు

మని సరస్వతిం బ్రార్థింత మని సత్యలోకంబునకుం జని విద్యా
స్వరూపిణి యగునద్దేవింగనుంగొని నమస్కరించి యిట్లనియె.

చ. నినుఁ గనుఁ గొన్నఁ జాలి యగు నీవు సుఖింబన నెట్టులుండునో
కవి విని యే నెఱుంగ వొక కాలము నాఁటికి నీకు నవ్వ యే
దినమును రచ్చ కెక్కుటమె కీలనివాక్కలహంబె దాలిఁగ
ట్టినమగఁ డైన ఛాందసుఁ డఁటే సుగ మెట్లగుదెంచునమ్మరో.

క. పదుగురినోళ్ళం బడుచుం
బడియుండఁగ నిమ్ము నిన్నహర్నిశముం జు
క్కేదు రత్తాకోపి పెట్టెడు
నది సైఁగ రాని దేమి యందుం దల్లీ. 37

ఆ. మగనిమాట కేమి మగనాలి కెట్లైన
వానిపోరు పడఁగ వచ్చు నవిన
నత్తగారిపోరు నాడుబిడ్డంపోరు
పడఁగ రాదు దనుచుఁ బలుకుదు మంటి. 38

క. హరియురమెక్కి తిరుగుచుఁ
గరువము పో చ్చెవ్వ నత్తగారికి నీపై
గురువులు పాఱుం గోపము
గరికరా! నిన్నొడల నదనఁ గాఁ దలపోయుఁ. 39

శా. నీరాపుల్ గననోపఁ మమ్మ జననీ! నీ విట్టికష్టంబులన్
ధారాళంబుగ నెల్లకాలమును లెక్క సైఁపంగ లేవింక తుట్

గారాబంబున నిన్నుఁ గైకొని మదిం గాంక్షించి సేవించెడిన్
ధీరోదాత్తుఁడు విక్రమపరిభువు హృద్వీథిం బ్రతిష్ఠించుచున్.

క. అతఁ డుర్వర నన్నిట ను
న్నతిఁ గాంచు విశాఘపురమునం గలఁ డటకున్
మతి సేయు మరుగ సౌఖ్య
స్థితిఁ గల్గెడు నాదు నోడులు త్రికరణశుద్ధుల్. 41

క. చెప్పఁ గలయంతవట్టుం
జెప్పితి నీమీఁదికూర్మిఁ జేసి మహేశీ!
తప్పక నీమది కిత వగు
చొప్పనఁ గావింపు తగవు చొప్పడి యుండన్. 42

సరస్వతి తనలో నాలోచించుట

వ. అని యనేకవిధంబులం బోధించుచుం జెప్పిన నప్పలుకుంబోఁడి వేడుకమెయి నాతని నంపిపుచ్చి యేకాంతంబునకుం జని తన మనంబున. 43

ఉ. వేదజడుండు పెన్మదిమి పీసరవోయినవాఁడు తాత తా
నేదినముల్ యతీశ్వరుల కేడ్గడ యయ్యెడు మట్టిబొమ్మలన్.
వేదురురీతిఁ జేయుచని వేడుక నుండెడు నన్ను నోళులం
గాదన కొప్పు వేసికొని కాఁకియ వెట్టెడు నామగం డయో.

ఉ. ఈతని గట్టుకొన్న మొదలీతలఁ బాసినగొడ్డుపోలె నే
నైతి సుఖం బెఱుంగ నలకంతయు నాపయి నత్తకోఁతలన్

నాతను వింత లింత లయి నాశిలఁ జొచ్చెఁ గ్రమక్రమంబునం
బాతము సంభవించెడిని భద్రము లెంచుచు నిట్టు లుండినన్.

మత్తకోకిలము.

అత్త యెంతయు సంతసంబున నాత్మవల్లభువక్షముం
గుత్త చేసి వసించి మించినకోర్కు లంది సుఖించుఁ దా
నుత్తమాంగన యక్షయశంబున నూరఁబోవక యుండు నే
నుత్తిగోల నెఱుంగ నాల్మగ లొందుపొందిక లక్కటా. 46

సీ. మాయత్త సిరి యిట్లు మగని యొమ్మెక్కి లో
కేశి యై గరిమతో నాశ మించు
మాపిన్ని పార్వతి మగనిసామే నాక్ర
మించి లోకఖ్యాతి మిసిమి నెసఁగు
మాచెలి యింద్రాణి మగనితో నేప్రొద్దు
సింగంపుగద్దెపైఁ జెలువు మీఱు
మాలోకబంధువుల్ మగలచెట్టం బెడఁ
బాయనట్టిర యయి ప్రబలుచుంద్రు

తే. వేదజడుఁ గట్టికొన్న నే నేది లేక
మగనిపొం దిట్టు లుండు నక్షమాట కైన
నోచుకోకున్నదాన నై నోగిలి యిట్లు
పొగులఁగా నుంటి బ్రదు కెల్లఁ బొల్లగాను. 47

వ. అని యనేకవిధంబుల వగచి వగచి తొంగ యని రచ్చపట్టుల
రట్టువచ్చినను రానిమ్మని దానికియ్యకోలు చేసి బ్రహ్మలో
కంబుఁ బెడఁబాసి భూలోకం బెల్ల వైభవంబుల కాకరం
బనియు నందు భారతవర్షం బుత్తమోత్తమం బనియు నెంచి
యటకుం బోఁ దలంచి యం దేవదాస్యుని వరించుదాన నో
యని యంతరంగంబున నింత వితర్కించి యంతలో నారద
మునిబోధనంబు బుద్ధిం దగిలించి. 48

మత్తకోకిలము.
కృష్ణచంద్రునివిక్రముండు సుకీర్తితుండు జగంబులన్
విష్ణుతుల్యుఁడు సత్యసంధుఁడు వెన్కఁ గాఁ గలవాఁడు రో
చిష్ణు వాతని చెంత కేగినఁ జేరఁ దీసి భజించు వ
ర్ధిష్ణువై కడు గారవంబునఁ దేటిపాటఁగఁ జూచుచున్. 49

సీ. ఆపాదమస్తక మను వైన నగలు మే
నెల్ల నిండఁగఁ బెట్టి యేలుకొనును
జాతియు రీతియు శయ్యా పాకంబును
జతనుపడం జేసి సాఁకికొనును
హావభావంబుల ననుకూలపద్ధతు
లలవడఁగం జేసి యరసికొనును
నవరసంబులతోడి నవ్యకళల్ గూర్చి
పదసౌష్ఠవము గల్గఁ బొదివికొనును

తే. జంపకోత్పలమాలికల్ సాధుగీత
ములును నా కింపు పుట్టంగఁ బొందలఁ జేసి
మనిచికొను నన్ను నే సౌకుమార్యమునను
సర్వలోకవిఖ్యాతికి స్థాన మగుదు. 50

చ. నను విడినాఁడఁ డెన్నఁడును నాయకరత్నముఁ బోలె గంరసీ
మను దగిలించుకొంనుఁ గడుమన్ననఁ జేసెను నెల్లవేళలన్
ఘనతరవైభవంబునను గ్రాలుచు నిచ్చకొలంది నెల్లచో
ట్లను విహరించుమన్ సుఖపడం గల విక్రమదేవుసంగతిన్.

సరస్వతి కీర్తితో భూలోకమునకు వచ్చుట

క. కట్టళ్ళఁ బడుచు నిచ్చటఁ
దిట్టులఁ బడ నోప నత్తదే రాజ్యాం బై
దిట్టపడ నిమ్ము నే నిఁక
ని ట్టుండ గఁ జాల జగతి కేగెద ననుచున్. 52

వ. మఁంబున నిశ్చయించుకొని తన చెలిమికత్తె యగుకీర్తికాంతం
బిలిచి దానితో నంతయుం జెప్పె యొప్పించిన నప్పడంతియు.

ఆ. మెఱుఁగు లేదు నాకు మిసిమింతురాల నై
పోవుచుంటిఁ బూట పూటకు నిట
నావిహారములకుఁ దావును దగి యుండ
దేన్ను నిన్ను విడువ లేను దల్లి. 54

క. నినుఁ గూడి మాడి యుండక
మన మగుఁ గా కొంటి నిచట మసలఁ దలంపన్
మనవి విని నన్ను నీతోఁ
గొని పొమ్ము శుభమ్ము నీ కగుం గళ్యాణీ. 55

వ. అని విన్నవించిన నోఁ గాత మని వాగ్దేవత యశోవనితం
గూడి సత్యలోకంబు విడిచి భూలోకంబునకు వచ్చినంత 56

హిమవత్పర్వత వర్ణనము

మ. కని రావాణియుఁ గీర్తికాంతయు లసత్కాంతిచ్ఛటాచ్ఛాదితా
వనిదిగ్విష్ణుపదోష్ణభానుకిరణ వ్యాపారభూరిద్రవ
ద్ఘననీహారశిలాతలోల్లసితవాగ కల్లోలితస్వర్ణదీ
జనితోదారజగత్త్రయీనుతయశస్సాంద్రమ్ము గోత్రేంద్రమున్

మ. బయలేరు న్నెల రాయుకూటశిరముల్ పశ్చాతద్గశ్యామలో
చ్ఛ్రియతాపింఛవనద్విపాజినము భ స్వద్విస్తృతప్రాణసం
చయగర్భంబమలాంగముంబొదలసాతత్కారముంజేయుశూ
లి యనంబోలఁగఁదోఁచె వారలకుఁ బ్రాలేయాచలంబయ్యెడన్.

తే. కాలు వెట్టినచోఁ జెల్లఁ గనకమణులు
ఘనతరౌషధులుం గన్నుఁ గవనుఁ దోఁప
మంచు దోషము గా వార లెంచ రెరి
తియ్యమావిపండునఁ జీడ్చి తెలియనట్లు. 59

వ. అట్లు దానియనుభావంబున కద్భుతంబు నొందుచు నావాణీ
కీర్తులు. 60

సీ. జగముల సృజియింపఁ జంపఁ బెంపం జాలు
నీశ్వరేశ్వరునకు నితఁడు మామ
కను మూసెనేని లోకము నశింపఁగఁ జేయు
నాదిశక్తికి నితం డనుఁగుఁదండ్రి
గోరూపధర నైన మహారత్నదుగ్ధము
లిచ్చుధరాదేవి కితఁడు బిడ్డ
తారకాదుల గిట్టి దైవతాధులఁ గొట్టు
నింద్రున్నిదళవాయి కితఁడు తాత
తే. ముజ్జగంబులను బవిత్రముగ నొనర్ప
నవతరించినగంగామహాస్రవంతి
కితఁడు పుట్టినయిల్లు సంస్తుతవిభావుఁ
డగునితని వైభవం బెన్న నలఁతి యగునె. 61

మ. అఖిలారాధ్యనికాళులం గడిగి కన్యాదానముం జేసి చి
త్సుఖవృత్తిం దనయింట నిల్లటముగా శంభత్ర[illegible]వంబునన్
మఖిభుజ్నాథముఖాఖిలామరగణానందంబు గా నిల్పి తా
సుఖియైయీహిమవన్నగేంద్రుఁడెసఁగుఁ స్తోత్రాతిపాత్రంబుగఁ

వ. అన్ని ప్రశంసించుచుం గొంత చని గంగానదిం గనుంగొని
సరస్వతి కీర్తికాంత దిక్కు మొగం బై యి ట్లనియె. 63

గంగావర్ణనము.

మ. పరఁగం దొల్త హిరణ్యగర్భునిశుభవ్యాపారపాత్రంబునన్
వరనీరం బయి పిమ్మటన్ హరికి సత్పాదోదకం బై యనం
తర మీశానునిశీర్షభూషణము నై తర్వాత శ్రీజహ్నుస
ద్వరకన్యామణి యై ప్రకాశిలెడు నీభాగీరథీగంగ యే. 64

సీ. అతఁ డంతదనుక స్వర్గతి నొందు నిం దెంత
దనుక నెవ్వనియమ్మ లోనరుచుండు
నతఁడు జగద్వంద్యుఁ డై శివరూపుఁ డౌ
నేతత్తటమునందు నెవ్వఁ డీల్గు
నతఁడు సవితృగోళమం దుండు నెవఁ డిందు
సావిత్రి జపియించి సంధ్య వార్చు
నతఁడు పితృప్రీతి నమరత్వమును బొందు
నిందుఁ బిండము లెవ్వఁ డిడునొ పిత్రుల

తే. కిందు వారాణసీక్షేత్రమందు మరణ
మంద నెంతు రింద్రుం దొట్టియమరు లెల్ల
మూఁడుకన్నులు నైదుమోములును బొంది
నిలుపు పేరుల్లు నెలసగల్ చేకొనంగ. 65

వ. అని యభినందనం బాచరించి యించుక చని. 66

క. ఇది వారాణసి యనుచుం
బొదలెడునత్తనము శిష్యుఁడు ముద మెదఁ గదురన్

గదిసి వసించెడు సతితో
నిది కల్పాంతమునఁ జెడక యొసకంబెసఁగున్. 67

తే. తనదుకడుపునఁ బడునట్టిజనుల నెపుడు
వెండిఁ గూర్చుండి బంగారు వ్రేల నంటి
యష్టభూతు లనుభవింప నాచరింతు
ననుచుఁ గైఁ గంకణము గట్టుకొనియెఁ గాశి. 68

చ. దురితలతాలవిత్ర మయి దుర్నయగాఢతమిస్రమిత్ర మై
పరమపవిత్ర మై సుజనవర్యులకెంతయు జ్ఞానసూత్ర మై
గురుతరమోక్షసత్ర మయి కోరికచేలను బెంచుక్షేత్ర మై
పరఁగెడు కాశికాపురము పద్మదళాయతచారులోచనా. 69

వ. అని తదనుభావంబున కచ్చెరుపడి మెచ్చుచుం ద్ర్యంబక
మ్మునకుం జని గోదావరిం దర్శించి. 70

శా. బమ్మం గన్నమ కమ్మ వై హరికినిం బాదమ్మునం బుట్టి గౌ
రమ్మం బ్రక్కకుఁద్రోసి యీశుశిరమందావాసముంగాంచిపా
పమ్ము ల్బాపి ధరిత్రి గౌతమమునిం బాలింప వేంచేయుమా
యమ్మా!గంగమతల్లి! మమ్మరయ రావమ్మా!శుభాకారతన్.

వ. అని ప్రార్థించి తన్మార్గంబు వట్టి చని భద్రగిరిరామభద్రుఁ
దర్శించి. 72

భ ద్రా చ ల రా మ వ ర్ణ న ము

సీ. ఇతఁ డఁటే జగ మెల్ల నెసఁగింపఁ గౌసల్య
కడుపుచల్లఁగఁ గన్నకొడుకుకుఱ్ఱ
ఇతఁ డఁటే సోఁకుల నెదిరించి జడదారి
యజ్ఞంబు గాచినయట్టిబిరుదు
ఇతఁ డఁటే వేనవే లెత్తఁగలేనియీ
శ్వరునివిల్ విఱిచినబల్లిదుండు
ఇతఁ డఁటే శబరి దా నిడినయెంగిలి సూడి
దని ప్రీతితోడ మెక్కినదయాళుఁ

తే. డితఁ డఁటే వారినిధిఁ గట్టి యెసఁగినాతఁ
డితఁ డఁటే రావణునిఁ జావనేసినాతఁ
డితఁ డఁటే విభీషణుని గాచి యేలినాతఁ
డితఁ డఁటే జగ మేలు లక్ష్మీశ్వరుండు. 73

సరస్వతి జయపురారణ్యాదులువర్ణించుట

వ. అని ప్రశంసించుచు నట నుండి ప్రాఙ్మార్గంబుఁ బట్టి మహార
ణ్యాంబు లరయుచుం జని చని జయపురంబు దరియ న్వచ్చి
సరస్వతి కీర్తిగాత్రం గాంచి యంగుళినిర్దేశంబు సేయుచు. 74

శా. నాకంబెన్నఁడు క్రిందికిఁ బడక యుండన్ వేల్పులూహించియ
స్తోకప్రజ్ఞ రసాతలం బరయుపాతు ౹౹౹ నీభూమి భూ

ర్యాకారంబులు స్తంభముల్ నిలిపిరా యన్నట్టులీభూధ్రముల్
నాకుంబోల్పఁగదోచుసాధ్వసమునున్సంతోషముంగూర్చుచున్

వ. అదె చూడు చూడు మాక్రోలుపులి. 76

ఉ. మోముబిగించి కన్నుఁగవమోడ్పకచూచుచునిప్పులొల్కఁగా
నీమెయి దృష్టి సాచి యొకయింతటిలో నిల దద్దఱిల్లఁ బె
ల్లామహమ్రోయగాండ్రుమని యార్చి వియత్పథమంటునోయనన్
దీమసమొప్పఁగా దవుడు దీయు గ్రసించియు నోట జంతువున్.

ఉ. అండజయాన! చూచితివె హర్షమొసంగెడు దంతిసంతతుల్
పిండులు గట్టి బిట్టడరి పెద్దలు ముందు నడంగ నల్లనన్.
దొండము లెత్తి ఘూత్కృతులతో విలసిల్లుచు నల్లచాయలన్
గొండలసందులన్ నడమకొండలొకో యనఁజూడనొప్పెడున్

మత్తకోకిలము.

కాలకేయు లెఱుంగ కప్పుడు కంథి డాఁగిరి గాని యీ
సాల తాల తమాల బిల్వ రసాల ముఖ్యమహాద్రుమా
భీలకానన మిందు డాఁగిన బీతొకింతయు లేక యుం
డ్రోలతాంగి! రవిద్యుతుల్ పడియుండ వీగహనంబునన్. 79

మ. అదె వీక్షింపు తలోదరీ! జయపురప్రాంతంబులం గొండలం
దుదయంబందిననీటిధార సది వై యుప్పొంగి పాఱంగ నొ
డ్లదరిన్ రాపాడి యేరి మూస నిడి వండం గాంచనం బబ్బని
ష్పదమందుంగల వెన్ని యేనియు గను ల్బంగారమ్ముం దీయఁగన్,

మ. జలపాతం బదె చూచితే సుకేశి! యశ్రాంతంబు నెత్తైనకొం
డలపై నుండి మహాస్వనంబునను గ్రిందం బడ్డనీళ్ళాకసం
బలమం బోమెడునట్లు పై కెగిరి ముత్యాల్చల్లున ట్లెల్లెడం
గలయం జల్లుచు నేత్రపర్వ మగుచుం గన్పట్టు నిప్పట్టునన్.

ఉ. పట్టుపుఱుంగులం బెనుచుపట్టది చూచితె కీర్తికామినీ!
పెట్టినగ్రుడ్లనుండి కసుఁ బిన్నలు పెద్దలు పెద్దపెద్దలుం
బట్టినకోశము ల్విరియ బాఱెడుచిల్కలు గన్నుపండువై
యిట్టె యెడం గలంచు మది కెంతయు వింతగఁ దోఁచియిప్పరిన్.

చ. కనుఁగొను మల్లలోయల నఖండగతిం బ్రవహించువాఁగులన్
బనుపడునాగరంగములు పచ్చఁగఁ బండినపండ్ల నిండి పైఁ
జనుమన కిప్డు తోఁచెడి వసంతువిరాకకు వేచి మోములన్
వనవనితామణుల్ పసపు పూసి నెసంగఁగఁ దాల్చిరో యనన్.

మ. పసపుంబయ్యెద లొప్పుపుప్పొడిగముల్, పాలిండ్లుపూగుత్తులు,
ల్లసదంగంబులుపోవుతీవలు, కురుల్ పైనాడుతేఁ, ట్లంఘ్రులుం
గిసలంబుల్ నగవుల్ సుమంబులగుచుం గీర్తింపనై యొప్పఁగాఁ
బసమీఱ న్వనలక్ష్ములున్ వనితలున్ పర్తింతురేకాకృతిన్. 84

మ. సెలయేళ్ళం గను మల్లవే గిరులలోఁ జెన్నారుటాచాళ్ళపైఁ
గలగల్లాడుచు వాకపండులగతిన్ గన్పట్టిపార్న్నీళ్ళలన్
గళముల్వ్రాంచిజలంబులానుమృగముల్ కందోయిపైఁదుంపురుల్
కలయంబడ్డ విదిర్చ్చెడిన్ మొగములం గంటే కురంగేక్షణా.

తే. గానికేఁగుచుఁ దరుశాఖ గదలి తాఁక
ఝుమ్మని రేఁగ మధుమక్షికమ్ము లంతఁ
పెరలనుండి కారెడుతేనె
గులు వ్వేయు క్రోఁతుంగ గంతు లాగ. 86

మ. వనమాకందఫలంబులు ముక్కునం ద్రుంచి జాఱి పాదంబునం
గొని శాఖైకము కొమ్మపై నిలిపి చెక్కుల్చేసి భక్షించుచున్
బనితప్రక్రియఁ బల్కుచుం బికము లింపారంగ మాధుర్ధి పెం
గినుకం జూపుచుఁ జిల్క గుల్కు నదె వీక్షింతే సరోజేక్షణా.

వ. అని మఱియు ననేకవిధంబుల వనవైభవం బభివర్ణించుచు జయపురరాజ్యంబు నతిక్రమించి కీర్తికాంతాసరస్వతులు కథానాయకుండు విశాఖపత్తనంబున నుండె నని తెలియ వచ్చుటంచేసి తజ్జన్మస్థానం బగుపర్వతాలుపేటమార్గంబున ముఖలింగక్షేత్రంబును, నగరికటకంబును, శ్రీకూర్మంబును జిత్తగించి కిందిదూరంబున నున్నవిశాఖపురంబునకుం జని రదియును. 88

సరస్వతి విశాఖపురికి వచ్చుట.

చ. తుదిపవలస్వ డస్వరము త్రోరపు మేడలు మేటిమాడుగుల్
సదనములున్ మహీజములు శాంతసముద్రజలాంతరంబునన్
బ్రదిలినసూర్యకాంతి ప్రసరించుటచేఁ బ్రతిబింబితంబులై
మదులకుఁ దోఁపవచ్చు గరిమం దగుపన్నగలోకమో యనన్.

మ. మధుమాసంబున గేయునుంబవ ఆసామాన్యంబుగాఁ దెమ్మరల్
మధితోష్మప్రభవంబులై జలధిదాణ్మధ్యంబునం దుండి వి

వ్యథితంబుల్ జలశీకరంబులు జగద్వ్యాప్తంబుగాఁ జేసి సు
ప్రథితంబుల్ చలువల్ జనించునటు లేవ న్నెట్టు నష్టట్టునన్.

తే. భక్తసంప్రార్థనంబున స్వామిమలకు
నల్లకైలాసముననుండి నరుగునావి
శాఖుఁ డటఁ జల్లగాలికి సౌఖ్య మొంది
పురము తనపేర నటఁ గట్టి పోయె మున్ను. 91

మ. కలివేళన్ సకలార్థసంతతులకుం గళ్యాణహార్మ్యాళికిన్
విలసన్న్యాయసభాస్థలంబులకు సద్విద్యాప్రదానాఢ్యసం
స్థలకున్ సజ్జనకోటికిన్ నిలయ మై తల్లోకముత్తు నంచు న్వరం
బెలమిం జేసె విశాఖుఁ డప్పరికిదా నెంతేఁ బ్రియం బేర్పడన్.

వ. అట్టివిశాఖపత్తనంబునకుఁ గీర్తికాంతాసరస్వతులు విజయం
చేసి వాయురూపంబున నందు విహరించుచు విక్రమదేవుని
విడిదకుం జనుదెంచి మించినవేడ్క సమ్మోహనకళాస్త్రనావేశించి
రంత నతండును. 93

విక్రముని విద్యావిశేషము

సీ. ఎంతచెప్పినఁ గాని యెఱుఁగఁ బడనివిద్య
నుపదేశమాత్రన యూహ చేసె
నొకదారచెంగట పురాణవిద్యయు నొక
వైయాకరణుచెంత వ్యాకరణము
నొక్కదైవజ్ఞునిచక్కి జ్యోతిషము నిం
కొక్కతార్కికుచెంత నొక్కముక్క

రియొక్కలాక్షణికునియొద్ద గణంబుల
గురుతులం దెలిపెడిగురులఘువ్రలు
తే. చదివి లోకమునం గలసకలవిధము
లయినగ్రంథములం దెచ్చి యప్పు డప్పు డొ
క్కొక్కపరి చూచి చూడనిక్కక్కం జూచి
యన్నివిద్యాలం బండితుం డయ్యె నతండు. 94
తే. ఇట్టు లారాచబాబల్లి పుట్టి నేర్చె
నొక్కొ పుట్టక నేర్చెనొక్కొ యటంచు
జనులు నుతియించువడువున సకలధర్మ
ములను నేర్చెను దనుదాన పొలుపు మీఱ. 95
క. తా నిల్లినాండు విద్యా
దానము గావించియున్నధన్యుండు విద్యా
మానవతీకరుణాన్వితుం
డైనట్టేడు గాన విద్య లబ్బె నతనికిన్. 96
తే. అతం డోఘ్రిము సగస్కృత మాంధ్రి మింగి
లీషు హింందియు ననునైదుభాషలందు
నేర్పరియుం బండితుం డయి కూర్పరి యయి
విద్వదభినందితుం డయి వినుతిం గాంచె. 97
మ. చతురత్వంబున రక్తినుక్తిమొద లాషడ్వింశతిచ్ఛందసుల్
ప్రతివారమ్మును బ్రస్తరించి తెలియన్ భావించి వృత్తంబు లి
ప్పతి సాహిత్యము వేలు మే లని కవుల్ వర్ణింప సర్వేశ్వరుం
బ్రతిపాదించుప్రబంధములున్ సలిపెడిన్ రాజేంద్రచంద్రుండిలన్.

గ్రంథకర్తృత్వము

సీ. వరకవి యై శ్రీనివాసకళ్యాణనా
టక మాంధ్రమునఁ జేసె సుకవు లెన్న
నవలికాలమున మానవతీచరిత్ర మనఁ
దృశ్యకావ్యము చేసెఁ దెలుఁగుబాస
గీతపద్యంబుల సీతిగీతతతి యనఁ
వరకృతి యొం డాంధ్రభాషఁ జేసె
నాంధ్రపత్రికలలో వ్యాసంబులే కాక
విడిపద్యములు వేలు కడిమిఁ జేసె
తే. ననఘుఁ డలమంత్రిప్రెగడ సూర్యప్రకాశ
సత్కవిక్రుతకృష్ణార్జునచరిత ద్వ్యర్థి
కావ్యమున కాంధ్రమునను టీకఁ రచించె
దివ్యగుణవర్మ విక్రమదేవవర్మ. 99
సీ. చాతుర్య మెసయఁ సంగీతరాధామాధ
వమ్ము నాఁ బహునాటకమ్ము మఱియు
సరసగీతావళీసన్నామకృతి పద్య
ములును బాటలు శ్లోకములును గలుగ
భక్తిరత్నావళీపరికృతియుఁ దులసీ
విక్రమరామాయణగ్రంథంబు
నాచమనవిధాన మున్నగు గ్రంథోక్తియు
సంధ్యాప్రయోగ మనఁ సద్వచనము

తే. సరసకాదంబరీకథాసారవచన
మాదిగా నోఢ్రిమునఁ జెక్కు లైనగ్రంథ
రాజములు సల్పె సత్కవిరాజు లెన్న
సాధుసద్గుణపాళి రాజ్యశ్రీకాళి. 100

తే. ఆంధ్రమున నోఢ్రమునను ద్విజావచనుని
ధానమున భగవద్గీతఁ దగుమహాత్వ
మమర గోవిందమంజరికావళియును
విష్ణు లెన్న రచించె సర్వక్రముండు. 101

క. జాతకముహూర్తముఖ్య
జ్యోతిషభాగములయందు సగమానుం డై
భూతభవిష్యద్వర్తము
లాతెఁడు సరి దాఁకఁ జెప్పె నడిగినమాత్రన్. 102

తే. తన కొకప్పుడు జ్వరబాధ కలిగినంతఁ
దానె గ్రంథంబు లరసి వైద్యంబు చేసి
కొని మహావైద్యుఁ డయ్యె నాసునుఁడు ధాతు
వును బరీక్షించి చెప్పఁ జూడఁగ విధమున. 103

తే. వాతపిత్తకఫశ్లేష్మధాతుగతుల
నెఱుఁగు టెన్నఁగ బ్రహ్మంబు నెఱుఁగునట్టి
దయాగు నట్టిధాతుపరీక్ష నస్ప్రాంకును
బురుఁడుగాఁ జెప్ప వచ్చు నాసరవనేశ్య. 104

వి వా హా ది క ము

వ. సరస్వతీప్రసాదంబున నిట్లు వివిధవిద్యలం బండితుండై వండి
కెక్కి విక్రమదేవుండు విరాజిల్లుచున్న సమయంబున. 105

•సీ. వార ణాంబర వసు ధారణీసంఖ్య నౌ
నబ్దంబునందుఁ జౌహాణవంశ
భవనిరాకారసింగ్బహాదరునకును హీ
మకుమారిదేవికిఁ సుకృతఫలము
గా జనించినపుత్రికామణి యైనహీ
రాదేవిఁ బెండ్లియై రాజమాన్యుఁ
డైనవిక్రమదేవుఁ డామె కాల్పెట్టిన
దాదిగాఁ బ్రబలుఁడై యతిశయిల్లె

తే. అతనికి సువర్ణరేఖ యనుసుత జనించె
నారమణిని నిచ్ఛారాకుమారుఁడైఁ బ్ర
సిద్ధిఁ గనినవిద్యాధరసింగుదేవ
ప్రభునకు నొసంగి వేడుకఁ బెండ్లి చేసె. 106

క. శ్రీయుతుఁ డగువిద్యాధరుఁ
డాయల్లుఁడు జగము మెచ్చ నధికాభిఖ్యన్
బీ- యే- బీ- యల్- యం- ఆర్
ఏ- యస్ బిరుదంబు లంది యొసఁగం బెసఁగున్. 107

తే. ఆసువర్ణరేఖకును విద్యాధరునకు
జనన మైరి పద్మావతి యనెడుకన్య

• వార ణాంబర వసు ధారణీసంఖ్య = 1808

యును బ్రతాపనారాయణుఁ డనఁగ మఱియు
విజయనారాయణుం డన వెలయు సుతులు. 108

క. పుత్రికయు నల్లుఁడుఁ దా
హిత్రులును గళత్ర మెపుడు హితమతిఁ గొలువన్
మైత్రిం జేయుచు విక్రమ
ధాత్రీశ్వరుఁ డెసక మెసఁగుఁ దాత్పర్యమునన్. 109

విక్రముని ధర్మగుణ ప్రశంస

వ. అట్లు కుటుంబవంతుం డై దండి కెక్కిన శ్రీవిక్రమదేవవర్మ
మహామహేంద్రుం డజ్జయపురంబునుండి మాసైకసహస్రముం
బడయుచు. 110

చ. క్షుధమునఁగఁ గట్ట లేక కడుఁ గొందల మందెడుపేదవారి నె
వ్వఁడు గసినన్ దయారసము పొంపిరిపోవఁగఁ జేరఁ దీసి లోఁ
గొడుకులకన్న మిన్నయగుకోరికఁ గన్గొనుచుం దదిష్టముల్
తడయక తీర్చి ప్రోచెడు సతతం బొనరం దనశక్తి పెంపునన్.111

సీ బీదలఁ బాడఁగన్నఁ బెరిమతో వారల
కన్నపానము లిచ్చి యాచరించు
విద్యార్థులకు మాసవేతనములు పుస్త
కము లిచ్చి యెంతయుఁ గరుణ నరయుఁ
గవులును బండితుల్ కానిపించినయంతఁ
దగినంత ధన మిచ్చి తనియఁ జేయుఁ
బత్రికలం గొని పత్రికాధిపతుల
కర్థాదు లొసఁగి సాయం బొనర్చు

తే. నెవ్వఁ డేయుపకృతిఁ గోరి యేగుదెంచి
వినిచినంతన కాదు పో దనక వాని

కోరిక ఫలింపఁగాఁ జేసి గౌరవమున
నంపి పుచ్చెను విక్రమార్కాఖ్యవిభుఁడు. 112

తే. అంతిశాఖపురిఁ గాను లో నదునఁగ
సను జగన్మిత్ర నాటకసమితి నిలిపి
దానిఁ బోషించుభారము తాన పూని
నాటకప్రియుఁ డజ్జనాయకుఁడు. 113

క. శ్రీరామలీల యని మెడు
పేరున శ్రీరామనవమి. పేరోల్కాని మహముం
గోరిక గావించెడు నా
ధీరుఁడు ప్రతివత్సరంబు దివ్యాలు మెచ్చఁగ. 114

వ. అని చెప్పిన నని శ్రోత లవ్వాలివృత్తాంతంబు సెప్ప మని
కథకు నడుగుటయును. 115

ఉల్లాసాంతము

ఉ. లే దనృతోక్తి, లేదు వెఱ, లేదు ముఖస్తుతి, లేదు క్రౌర్యమున్
లేదు ఖలప్రసంగమును, లేదు దురూహయు, లేదు లోభముఁ
లేదు పరాపవాదమును, లేదు జడత్వము నట్టిఁ డయ్యునుఁ
లే దన కిచ్చు నర్థులకు లేవడి వాఁ నలవిక్రముం డిలఁ. 116

గద్యము.

ఇది శ్రీమత్కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి
ప్రణీతం బైన విజయలక్ష్మీవిలాసం బను
నపూర్వప్రబంధంబునఁ
జతుర్థోల్లాసము.




శ్రీరస్తు.

విజయలక్ష్మీవిలాసము

అను

విక్రమాభ్యుదయము.

పంచమోల్లాసము.


మద్రాజకులార్ణవ
సోముం డై విభవతులితసుత్రాముం డై
భూమి నగు కల్పవృక్షం
బై మించెడువిక్రమక్షమాధిపుఁ డలరున్. 1

వ. అక్కథకుండు శ్రోతల కిట్లనియె నట్లు విశాఖపట్టణంబున విక్రమదేవవర్మ విరాజిల్లుచున్నసమయంబున విశ్వస్రష్టనందనుండు వివిధలోకంబులం బరిభ్రమించుచు విప్రవేషంబున నట వచ్చి విద్యావంతుఁ డై యమ్మహారాజు కౌమారదశం బొందియున్నవాఁ డని యెఱింగి యితండు ఝూడుఖండు పాదుషా యైనం గాని తనయుపకారంబునకు ఫలంబు చేకూ

ర్పం జాలం డనియు నప్పదంబు యౌవనప్రాదుర్భావంబునం గాక యంతదనుకం గాకుండుటకుం దంద్రితపంబునందలిరాజ సం బనియు నిశ్చయించి తా నొక్కజ్యోతిష్కుండనని చెప్పుచు నతనికడకు వచ్చి జాతకచక్రంబు పరీక్షించి గ్రహంబులస్థితి గతులంబట్టి ప్రజాపతివత్సరంబున నాశ్వయుజశుద్ధంబున దశ మీనాదినంబున రాజ్యలక్ష్మీసమేతుండ వయ్యె దవు ధర్మంబు లుద్ధరింతు వని చెప్పి యొప్పించి యప్పుడ వికుంఠమ్మునకుం బోయి వైకుంఠుం డడ యై యున్నయప్పు డప్పద్మాలయం గాంచి ప్రస్తుతించుచు నిట్లనిమె. 2

నారదుండు లక్ష్మీకడకుం బోవుట

చ. ఇలం గలయెల్లతీర్థముల నేర్పడునట్టు లెఱింగి వచ్చితిం
గలిగినమాట చెప్పటకుం గౌతుక మయ్యెడు గాని చెప్పినన్
వల నతి యెట్లు పోయి యెటు వచ్చెడి నో యని లోం దలంకెదం
గలహమునం బ్రియుం డనెడికంటకముం బడం జాల నమ్మరో.

క. కావున విరమించితిం గా
నీ వెనుకటిరీతి నీకు నీకోడలికిన్
వావులు చెల్లుచు నున్నవి
యే వేఱుతెఱంగు నాకు నెఱుంగంగ వచ్చున్. 4

క. అనిన నమ్మహాలక్ష్మి సంశయించుచు, 5

చ. కలిగినమాట యంటి వది కాసిదియో తలఁ కేల వచ్చెనో
తెలిపిన నేరి కేమి యగుఁ దెప్పక యుండిన రిత్త పోవునో
పలుకువెలందిమాట గొని వచ్చితి వాయమ తోఁటియట్లు గా
కలరెడు నెట్లు కొంక కది యంతయు వింతగ నాసతీమవే. 6

ఉ. పొత్తములేవియో యెదుటఁ బ్రోవులు సేయుచుఁ గూరుచుండుఁ బ
ల్లెత్తగునోటిమాటకు సహింపక పెద్దల గద్దరించెడుం
బెత్తన షేను జూప వినిపించుకొనంగఁ దలంప దెప్ప నే
నత్తయుఁ దాను గోడ లనునంతర మింతయు నెంచకుండెడిన్.

క. చిఱుచిఱులుం బురపురలుం
గఱకఱలుం గలుగ నెపుడు గరువముకలిమిన్
జుఱచుఱఁ జూచెడు నన్నుం
గఱకులు మితి లేవి వయ్యెఁ గదె కోడలికిన్. 8

క. గయ్యాళితనము హెచ్చెన్
వెయ్యారులలోన నైన విసవిసఁ జనుచున్
బ్రయ్యం దిట్టుచు నాపైఁ
గొయ్యతనం బెచ్చ నెదురుకొనుచున్న దయో. 9

చ. అడఁకువ సేయుదానివలె నాడినమాటకు హద్దు మీఱదే
నడుగక యున్న నావలయునన్నియుఁ గ్రన్ననఁ దెచ్చి యిచ్చు నె
క్కడఁగి మడంగియుండుమనునాచెలి యిప్పుడు నాద మాట నా
నడరెడునగ్గిమంటవలె నై యొకవేళ్ళిడిఁ గాల్పఁ జూచెడున్.

క. మును పేమన్నను మార్పలు
క నెఱుఁగుదు చచ్చి నట్లు గాఁ బడి యుండుర్
గనుసన్న మెలఁగు నూఁడిగ
మొనరించుచు నుండు నాకు నోడబాటు మెయిన్. 11

ఉ. ఆకుమఱుంగుపిందెవలె నై తనకోటరికంబునందు లో
శేకడ నింతయుం గలుక నీయ కడంకువతో మెలంగు నా
కాకల కోర్చు నన్నలువ కామినికామిని వోలె నేఁ డిదే
మోకదె మండిమండిపడుచున్నది గర్వ మవార్య మయ్యెడిన్.

క. నాకంటెఁ బడుట ప్రాజ్యం
బై కానఁగ వచ్చునెచటి కరిగెడి నో తా
నేకరణి గరువ మో యది
వాకొను మో మునివరేణ్య! వగ పుపుగంగన్. 13

వ. అనిన నక్కలహాశనుండు. 14

నారదుఁడు లక్ష్మికి బోధించుట

మత్తకోకిలము.

అత్తకాలము కొన్నినాళ్ళగు నంత కోడలికాల ము
న్నెత్తుగాఁ జనుదెంచు నన్నను వేల తప్పెడుఁ దల్లిరో
తొత్తుగాఁ గనుచుండు నామెను దొల్లి నీ విపు డామెయుం
జిత్తమందది నిల్వ నిన్నటు చేయఁ బూనెడు నేమొకో. 15

ఉ. అప్పటికోడ జే యనుచు నాయమ నెంతువ యేమొ యట్లు కా
దిప్పుడు లచ్చి గిచ్చియు మ తెవ్వరు నెవ్విధి నైన పోటి రా
రొప్పుదు నుత్తమత్వమున నొక్క నెలంతుక లెక్క సేయ నే
నొప్పులకుప్ప నైతి నని యుబ్బెడుఁ బ్రబ్బెడు గర్వ మేర్పడన్.

వ. అని మఱియును. 17

సీ. చాపలంబునఁ బెరజనుఁ జేరుచుండునీ
ర్వామికన్నియ యెంతపాటి దనుచు
మగనిపావేను వోఁ వెగఁ డీసికొనియుండు
కొండపుట్టువ యెంతగొప్ప దనుచు
మాఱుమగనిఁ బొంద మాట యిచ్చినపేద
రా లైనశచి యెట్టిరాణి యనుచుఁ
బూతిగంధముతోడి పుట్టపేరులు దాల్చి
పొలుచుకాళిక యెట్టి పొలఁతి యనుచుఁ

తే. బరిహాసించుచు నెల్లభువనములందు
వైభవప్రభవాదుల భాగ్యభోగ్య
ములను దనకుఁ జాలినసతుల్ గలుగ రనుచుఁ
గన్నుఁ గనకుండె నీకోడ లన్నుమిన్న. 18

ఉ. నావుడు లచ్చి యిట్లనియె నారద! కుక్కినపేను చోతెనై.
చావున నైసదానివలె సన్నిధిఁ బాయక కన్నుసన్నలం

బోవుచునుండువాని యిటు పోలనిపోకలఁ బోవుమంటకుం
గావర మేని దాన మది కావలయుం జుమి సంయమీశ్వరా.

తే. లేక యుండిన నింతలో లేనిపోని
పోకడలఁ బోవుచుండెడుబుద్ధి వోడమ
దట్లు గా కెద్దియేనిమహత్తర మగు
కారణం బున్నఁ జెప్పవే కలతెఱంగు. 20

వ. అనిన నారదుండు. 21

ఉ. కారణహీనకార్య మది కల్గదునే త్రిజగజ్జనేశ్వరీ !
కారణ ముండె శారదకు గర్వము పర్వుటకున్ వచింతు నా
ధారణి విక్రముం డనఁగ ధార్మికతల్లజుఁ డొక్కరుండు వి
ద్యారతుఁ డుండు నాతనివదాన్యత నీవు నెఱుంగ కుందువే.

శా. ఆరాజన్యునిపోషకత్వమున విద్యాదేవి కత్యంతమున్
ధీరత్వమ్మును సుందరత్వమును వాదిత్వమ్ము సత్వమ్ము సం
చారిత్వమ్ము విభుత్వముం గలిగె నైశ్వర్యమ్మునందూఁగుచున్
వేరి న్మెచ్చ కహంకృతి న్మెలఁగు వాగ్వైర్యం బవార్యంబుగన్.

మానినీవృత్తము.

విక్రముఁ డామెకు వేడుక మీఱఁగ విశ్రుతగౌరవవిస్తరతన్
సక్రమపద్ధతి సర్వశుభంబు లెసంగ నొసంగుచు సంతతమున్
ప్రక్రియ లెచ్చఁగఁ బర్వము లెప్పుడుఁ బ్రబ్బగ జేయుచుఁ బ్రత్యహము
న్జక్రి జగత్త్రియి సాఁకువిధంబున సాఁకుచునుండెవిశాలనుతిన్.

క. స్థానబలంబునఁ ద్రిజగ
త్స్థానంబుల నుండు వెట్టిసాధ్వులకైనం
గానని తెఱఁగున గర్వ
స్థానం బై యుండె నామె తలపోయంగన్. 25

వ. అని చెప్పి మఱియును. 26

శా. ఏమో చెప్పితి నంచు పేక్షు నీకుఁ జూతేనిం గడుం దక్షమై
మీమీసంపద లెల్లఁ గొల్లగొను నామీనాక్షి కక్షీణమై
నీమీఁదం గల దీరసం బట యశోనీరేజపత్రాక్షియున్
మోమోటంబఱి చెప్పఁ గొండెముల వెన్నో జానుగుం జేరఁగన్.

ఆ. వాణికంటెఁ గీర్తి వైరంబు మెండయి
యుంటఁ జెంతఁ జేరి యున్న విన్ని
లేని విన్ని చెప్పి నీనిత్యగౌరవ
మరుగఁ జేయుచుండె గరితమిన్న. 28

వ. ఇంతకును విక్రమునిప్రాపకంబు మూలంబు గావున నీ వాతని పై విద్వేషంబు పూనక నయమ్మున నమ్మహీపతిం జిక్కఁ బట్టుకొని తానే నీవు గా నుండి సరస్వతికి సభాస్థలిం దక్కఁ దక్కినచోట్ల నడుగు వెట్ట రా దని కట్టడి చేసి కీర్తికాంత నింతలోఁ బల్లెలు పట్టణమ్ములు దేశమ్ములు పర్వతమ్ములు వనమ్ములు సంద్రమ్ములు దాఁటిపో వెడలఁగొట్టించి విజ

యంబు గాంచు మిప్పటి కిదియేనా చెప్పనైనచో ప్పని చెప్పి
నారదుండు యథేచ్ఛం జనియెనంత నామంగళదేవతయు. 29

లక్ష్మీదేవి తనలో నాలోచించుట

మ. పలుకుం బోటి నిరంతరంబును ననుం భక్తిం బ్రదర్శించుచుం
బలుకం బోవక మున్న నానోడులు సల్పం బూనియున్ నాపదం
బులకున్ మ్రొక్కియు సేవఁ జేసియు ననుం బూజించియున్నానుడు
ల్తలపైఁ దాల్చియు నాకు దాసి వలెనై తానుండు నెల్లప్పుడున్.

క. నే నింతకూడు వెట్టిన
దానికి జీవనము గలిగి దైవారఁగ నై
కానఁబడు గాకయుండిన
నానాఁడే చెల్లినట్టి దగు నోచెల్లా. 31

ఉ. దీనముఖంబు వెట్టికొని దేవురులాడుచు నాముఖంబునం
గాననియట్లు నేనయిన కాలమునం గయిమోడ్చి మ్రొక్కుచున్
నానోడికిం బ్రతీక్షణ మొనర్చుచు నిట్టన నిల్చి యుండు న
ద్దానికిఁ బోతరం బిటులు దాపర మయ్యెనె నైననిర్మితిన్. 32

క. ఇచ్చల కెక్కితి నిన్నుం
బచ్చడి సేయింతు ననుచుఁ బలికినఁ నాతోఁ
నిచ్చకమాడ కడఁకువ
హెచ్చున్ రక్షింపు మనుచు నెంతయు వేఁడున్. 33

తే. ఇంతక్రొవ్వెక్కి యుండుట కేకతం బొ
కో! యనఁగ నేల విక్రముఁ డోమి చెంతఁ
జేర్చుకొంటన గరువంబు పేర్చి దానఁ
గన్నుఁ గానక యున్న దాసన్నతాంగి. 34

ఉ. వేడుక లోడి కొత్తగను వేల్పువెలందులు గారిలోనివా
రాడుచుఁ బాడుచుం గుతుక మందుచు వైభవ మొప్పనుండిరే
నోడినదాని బోలెఁ నిటు లుంటి విభుత్వము సన్నగిల్ల నా
కూడిగ మాచరించునదియున్ నను మించి తిరస్కరించెడిన్

క. గ్రహబలము సన్నగిల్లెన్
బహువిధముల నాదుమదికి బాధ జనించెన్
సహనము గలుగుట లేద
న్వహమును గన నేఁ గృశింప నయితిం గట్టా. 36

ఆ. బలఁగ మెంతొ కలదు భాగ్యభోగ్యంబులు
కలవు వైభవంబు గలదు ప్రాభ
వంబు గలదు నీదువర్తనంబున లోప
మింత లే దటందు రెఱుఁగ కకట. 37

చ. కలఁగెడు పుట్టినిల్లు చెడి కందెడు మెట్టెడునిల్లు పాపి నై
బలమఱు తోడు పాపమెయిఁ బండెడు తేఁడిది సంస్మరించినన్
జలనము నొందు నామన మజస్రము దానిని బట్టి లక్ష్మి చం
చల యని పేరు వచ్చినది సర్వజగంబులఁ గష్ట మక్కటా, 38

మ. ఎవ రెట్లున్నను వారితోడఁ బనియే మీకుండు తా నొప్పియు
న్నవరారోహకు లోపమేమియనుకొన్నన్నాదునాథుండు ఘో
రవిషజ్వాలలఁ గ్రక్కుపాముపయి నిద్రం జేయుచుం గ్రద్ద నె
క్కివడిం బాఱుచునుండురక్కసులతోఁగీడ్పాటులేమెప్పుడున్.

క. దినదినగండం బనుటకు
ననువగు నానాథుచరిత మది యుండఁగ ని
మ్మనఁ జీమ చిటుకు మన్నన్
నను విడి ధరఁ బుట్టుచుండు నా కితవగునే. 40

క. తలపోసికొన్న నెన్నో
కల వన్నియు నొక్కయెత్తు గవ్వకు నైనన్
వెల గానిపలుకుబోఁటికిఁ
దలఁకుచు మను టొక్కయెత్తు తలపోయంగన్. 41

తే. ఏయుపాయము పన్నియే నాయుడీగపు
టతివనుం దాసిచలికత్తె నైనకీర్తి
నడఁగఁ ద్రొక్కక యున్ననామెడఁద కించు
కంత శాంతియు లేకుండు టది నిజంబు. 42

వ. అని యంతలో విక్రమదేవునివృత్తాంతము తలంపునకుం
దెచ్చుకొని, 43

లక్ష్మి విక్రముని వరించుట

సీ. నడయాడ నేర్చిననాఁడె పున్నెము నాలు
గడుగుల నడిపించెఁ బుడమియందు
నత్త తాత యటంచు నాడనేర్చిననాఁడె
యలహరిశ్చంద్రునిహరువుఁ దాల్చె
నోనమాల్ నేర్చెడునానాఁడె చాగంపు
టాకుల వ్రాయుచో ప్రసికొనిమెఁ
జీఱలు గట్టనేర్చిననాఁడె కుడికేల
బీదలఁ బ్రోవంగ బిరుదు గట్టె
తే. హీరమణిదేవిఁ బెండ్లియై యింపుమీఱ
వీథులం దేగఁ బెండ్లికై వెడలునాఁడె
వెడఁదయన మనసకి నేల వెడల నడఁచెఁ
దెలియ నొప్పఁడె విక్రమదేవవర్మ. 44

శా. నే నావిక్రమదేవుమైత్రిఁ గొని నిర్నిద్రప్రభావంబునన్
దానిం గ్రొ వ్వడఁగించి పుచ్చెదను దత్సఖ్యంబునం బొల్చి బ్ర
హ్మానందంబున నొప్పుకీర్తికినిఁ బ్రాయశ్చిత్తముం జేసి త
త్స్థానంబు న్విడి దేశదేశములు వోఁ దంత్రంబు గావించెదన్.

తే. విక్రముఁడు విక్రమాంశము వెలయ నవత
రించె నాతని వరియించు టెంచి చూడ

సముచితం బగు నందున సర్వకార్య
ములును సాధింప వచ్చు నా కెలమి హెచ్చు. 46

మ. గరువం బెల్ల నడంచి వైచి స్నుషకుం గట్టళ్ళు గల్పించి నా
కరమం దుండెడు రాజచంద్రమునిచేఁ గర్జంబు లన్ సాధనాం
తరముల్ పర్వఁగఁ జేసి దాయ కట నుండం దావు లేకుండఁగాఁ
దరలింతున్ బరభూము లెల్లఁ దిరుగన్ దంత్రంబు గావించుచున్.

మ. ఒకఁ డొక్కండగు తంత్రమున్న డుపఁగా నొక్కండు నొక్కండుగా
సకలక్ష్మాతల దేశముల్ మఱియు నస్వప్నాదిలోకంబులున్
సుక మింతేనియు లేక మెట్టునది నై చూడంగ నొప్ప న్మహో
త్సుకతం గూర్చు చునాకు దాసియయి మెం దుండాన నైయుండఁగన్

చ. జయపుర రాజ్యలక్ష్మి నయి చంచలతన్ విడి నేను విక్రముని
నయమునఁ జేరి శారదను నావశవర్తిని యై మెలంగున
ట్లయమును గూర్చు చుండు నటులాజ్ఞ యొసంగి సమస్త భాగముల్
ప్రియమున నాక్రమించుకొని పెంపెసలార గనుందు బొందుగన్.

క. పదుగురఁ గూడెడు నొకచోఁ
బదిలంబుగ నుండఁ బోదు పద్మాలయ యన్
కదరిననింద దొలంగఁగ
ముదమున నావిక్రమార్కు పొంతన యుందున్. 50

వ. అని నిశ్చయించుకొని సపరివారంబుగా నప్పుడ వికుంఠంబు
విడిచి కొంత చని చెలికత్తెం గని. 51

లక్ష్మి లోకసంచారము చేయుట

మ. ఇది గోలోకము గోప్రదాత లగువా రీలోకమం దెప్పుడున్
ద్రి దశాధీశముఖాఖిలానఘసుర శ్రేష్ఠార్చితాంఘ్రిద్వయా
పదు లై వారనివైభవంబున జగత్ప్రఖ్యాతినిం గాంచి స
త్యదయాశౌచసమేతు లై సతతసౌఖ్యం బందుచుం ద్రోచెలీ.

వ. అని కొంతదూరంబు నడచి. 53

ఆ. ఇద్ది సత్యలోక మిందుఁ జతుర్ముఖుఁ
డెల్లప్రాణికోటి సృష్టి చేసి
మనెడుప్రొద్దు లెపుడు మానక వానినొ
సళ్ళ వ్రాయుచుండుఁ జతురమతిని. 54

వ. అని చెప్పుచు నంతలోన. 55

మ. ఇది మార్తాండునిలోకమో చెలియ! యిందెల్లప్పు డుష్ణంబు వా
యదు నానావిధజంతుసంతతులు తద్వ్యాప్తిం గడుం దప్తమై
పదనుం దప్పినరూపముం గలిగి ఘూప్రాంతంబులం దొప్ప ని
య్యది యే తేజమొసంగులోకములకుం బ్రాంచత్స్వతేజంబునన్.

వ. మఱియు నింత చని. 57

చ. చలువఱేనిలోక మిది చల్లదనంబున నెల్లజంతువుల్
మెలఁగెడు నిందు సౌఖ్యమున మిక్కిలినై యుడయుష్ణభానుదీ

ఫ్తులఁ దపియించులోకచయమును దనచల్లనఁజేసి తాపముఁ
దోలఁచి సుఖింపఁ జేయుఁ గనుఁదోయికి విందగునట్లుమాచితే.

వ. అని యింత చని కొంతలో స్వర్గలోకంబు లోచనగోచరం
బగుటయు నిందిరాదేవి వెండియు. 59

సీ. సప్తసంతానముల్ సలిపినవారును
ధానధర్మంబులఁ దవినవారు
సమలయజ్ఞంబుల నాచరించినవారు
తగినయుద్ధంబులఁ దెగినవారు
భూతదయాళులై పొదలినవారును
సత్యమార్గంబునఁ జనినవారు
సంగంబు విడి తపస్సంగతి నగువారు
సదమలచిత్తులై చనినవారు

తే. వచ్చి యిటఁ గాపురం బుంద్రు వనజనేత్ర!
సురవిభుఁడు దీనిఁ బాలించుఁ జూడు మిందుఁ
గోర్కె లీడేర్చుచెట్లును గోవులు మణు
లొప్పుచుండెడు నెంతయు నొప్పు మిగుల. 60

వ. అని యభివర్ణించుచున్నంతదవ్వులయమలోకంబుఁ బొడఁగని.

మ. ఇలఁ బాపం బొనరించుదుర్జనులె కా దేప్రొద్దు పుణ్యక్రియల్
సలుపం బోయెడునట్టిసజ్జనులుఁ బెంపేర్చ దీని దర్శించియే

వెలలం జెల్లెడు ధర్మరాజనిపుఁ డై వీక్షించి తత్తద్గతుల్
గలుగంజేయునువారివారికిజగత్కాళ్యాణముం గూర్చుచున్.

సీ. పరధనపరదారపరిహర్త లగువారు
పరులను వంచింపఁ దిరుగువారు
కులధర్మముల నేటఁ గలుప నెంచినవారు
పుల్కసాదుల నంటఁ గుల్కువారు
వేదశాస్త్రము లన్న వెక్కిరించెడువారు
బ్రహ్మవేత్తల బడ ల్పఱచువారు
భూతదయాళు రై పోనరనివారును
బాపకార్యంబులఁ బడినవారు

తే. లోనయిన దుష్టు లెల్ల నీలోకమందు
భయద మై యుండునసిపత్రవనమునందు
నంధతామిస్రమునయందు నధికకుంభి
పాకమునయందు దుగఖింత్రు పంకజాక్షి. 63

వ. మఱియు రౌరవాదు లెన్నో నరకంబులు గల వవి పాపాత్ముల
పాలింటి వని కదలి వారుణాదిలోకంబు లరయుచు భూలో
కంబున కవతరించుచు మేరువుం దిలకించి. 64

సీ. గ్రహ తార కేందు భాస్కర గంధవహు లెప్డు
వలగొన్నుచుండు రిప్పర్వతంబు

బంగారుభవనముల్ రంగారు నిక్కొండ
 యంతటఁ బుష్పఫలాన్వితమ్ము
గరుడగంధర్వరాక్షససురాసురు లిట
 నప్సరోగణముతో నాడుచుండ్రు
బ్రహ్మరుద్రాదు లీబంగరుకొండపై
 వివిధయాగంబుల విస్తరింత్రు

తే. నారదాదులగానంబు దీరు నిందుఁ
గశ్యపాదులు సప్తర్షిగణము పర్వ
పర్వములఁ వచ్చి కొల్తు రిప్పర్వతంబు
కాపురంబుండెఁ గావ్యుఁ డీఘనగిరిపయి. 65

చ. రతనములుఁ సువర్ణములు రాసులు రాసులు గాఁగ నిమ్మహా
క్షితిధరమందు బొందుపడుఁ జేకొనియందుఁ జతుర్థభాగ మా
శితిగళమిత్రుఁ డుర్విపయిఁ జెన్నలరారుమనుష్యకోటికిన్
సతతము సన్నుతింపఁగ నొసంగుచునుండుఁ గళాంశమాన్యుడై.

వ. ఇప్పర్వతరాజంబు నాశ్రయించి యెల్లలోకంబులుం దీపించు నం దీభూమండలంబున జంబూ ప్లక్ష కుశ క్రౌంచ శాక శాల్మలి పుష్కరంబు లన నేడుద్వీపంబులును, లవ ణేక్షు సురా సర్పి దధి క్షీర జలంబు లను నేడుసముద్రంబులును, గలవు, జంబూద్వీపంబుకంటెం ధక్కునుం గల ద్వీపంబులును లవణసముద్రంబుకంటె నవ్వలిసముద్రంబులును నుత్తరోత్తర

ద్విగుణప్రమాణంబు గలవై యున్నయవి లవణసముద్రపరి
వేష్టితం బగు నీజంబూద్వీపంబు జంబూవృక్షంబువలన లక్షితం
బగుదీనివిష్కంభపరిమాణం బెనిమిదివేలునాలునూర్లు యోజ
నంబులు దాని కినుమడి యై లవణసముద్రంబు భద్రం బగు
నిందు భరతాదివర్షంబులు, జనపదంబులును, పురంబులును,
వనంబులును, నదీనదంబులును, బెక్కులొప్పు చుండు నని
వర్ణించుచు హిమవన్మార్గంబున హిందూదేశంబున దిగి పరి
భ్రమించుచుం జని యాంధ్రదేశంబునందలి విశాఖపత్తనంబు
నకు వచ్చి విక్రమదేవు నావహించె ననంతరంబ. 67

విక్రమరాజ్యప్రాప్తి

చ. జయపురరాజ్యపీఠమున సర్వవిధంబులఁ బూర్వరాజధ
ర్మయుతము గాఁగ నేలుదొరమాన్యుఁడునాలవరామచంద్రదే
వయమునుగోరిమంత్రివరులాప్తులుభృత్యులుగూడిరా మహో
చ్ఛ్రియమునవొప్పులక్ష్మణపురంబునుజూడఁగఁబోయె వేడుకన్.

తే. కాలవశమున వేఁకి యామాన్యవిభునకుఁ
*దాఁకి తీవ్రతరంబుగా ధాత్రి వహ్ని
ధాతృ భూసంఖ్య నొప్పువత్సరమునందుఁ
బిబ్రవరి నిర్వవనాఁడు వెడలె దివికి. 69

---

* ధాత్రి వహ్ని ధాతృ భూసంఖ్య = 1931

క. ఆవార్త తెలియ వచ్చిన
పై వడిఁ జని దొరతనంబు వా రారాజ్య
శ్రీ వశము చేసికొంచున్
భూపన దామూవికొఱకుఁ బరఁగించి రొగిన్. 70

ఉ. స్వాస్త్వము లేనివారు కులవారును వారలిరాజ్యకాంక్ష ని
త్యాస్త్వము గొందఁ దెల్పుటయుఁ దద్విభువిష్ణుప్రభుతెల్లజుచ్ తగం
దస్వ మెఱింగి తత్కులమునం దగువిక్రమదేవవర్మకుం
తిస్వము నిశ్చయించి నృపతిత్వ మొసంగిరి వాని కిచ్చమై.71

వ. అట్టిశుభోదంత మాలకించి విక్రమదేవవర్మ నిజపరివారపరీ
వృతుండై జయపురంబునకుం బ్రయాణం బయ్యె నయ్యెడ.

ప్రజలు విక్రమదేవు నెదుర్కొనుట

చ. తమప్రభు వేగుదెంచు నని తత్పరతన్ జయపూర్వరప్రజా
సముదయముల్ ప్రధానులును సద్భటసంఘములుం జమూసమూ
హములును నేన్గు లందలము లశ్వములున్ శకటంబులుం గరం
బమరఁగఁ జేసి వాహినియై సత్వమునం దెదు రేగి రిచ్చమై.

సీ. వైశాఖపురిదాఁక వచ్చిరి కొందఱు
కొంద ఱప్పలదేవుకొండవఱకు
విజయనగరునకు వెడలిరి కొందఱు
కొందఱు సాలూరుకోటవఱకు:

దూరపుంగనుమలఁ జేరిరి కొందఱు
కొందఱు కోటపాడు గోర్జవలకు
తిరుకొరాపుట్టి కేతెంచిరి కొందఱు
కొందఱు మునికొండసందువలకు

తే. ఇట్లు గుంపులు గుంపులై యెల్ల ప్రజలు
కూడుకొని వచ్చి వేడుక లొడిగిల్ల
మార్గమధ్యమున న్మహీమండలేంద్రు
రాకకై వేచి నిలిచి రాత్రి పవలు. 74

వ. అట్టియవసరంబున. 75

క. చలువల నీనెడువారల్మై
కళలం గుప్పుచును దమము గడతేర్పఁగ నై
విలసిలు రా జెల్లరకనుఁ
గలువలు వికసింపఁ దోఁచెఁ గడుముద మొదవన్. 76

వ. అట్లు దర్శనం బిచ్చిన నమ్మహారాజచంద్రుండు. 77

సీ. సంభాషణంబులు సాఁగించి కొందఱఁ
గొందఱఁ జిఱునవ్వు పొందుపఱచి
హస్తవిన్యాసంబు లమరించి కొందఱఁ
గొందఱఁ గనుబొమకుదురు గదిపి
పావలుఁగ మూర్ధము గదలించి కొందఱఁ
గొందఱ. క్రేగంటికొనలఁ జూచి

తనలోని యానందమునుజూపి కొండలుం
  గొండలు నూఁ యని కుదురుకొలిపి

తే. తన్నుఁ గనవచ్చునందలు ధరణివిభుఁడు
తగినసన్మానమునఁ జేసి తనియఁ జేసి
మెఱుపుజంత్రపుబండిపై మెఱపి జయపు
రమున కేతెంచె వాద్యఘోషములు సెలఁగ. 78

నర్మసచివులు పురవిశేషంబు లెఱింగించుట

వ. అయ్యవసరంబున నర్మసచివు లమ్మహారాజుం దిలకించి. 79

మ. అదె కన్గొంటివె సూత్రపట్టినటులై హర్మ్యేందుబల్వీథులుం
దుదల న్మింటిని రాయుమేడలు వనస్తోమంబులుం జెర్వులుం
బొదలన్ స్వర్గపురంబు పోలెఁ గనుఁగో మోదంబు సంధించెడిం
గదె క్రంద్రై జనకోటితోఁ బురమహాకందోయికిన్వేడ్కగన్.

తే. సూత్రపట్టినవీథులఁ జూడ నొప్పఁ
గ్రందుకొని పార్శ్వములయందుఁ గాక నడుమ
నడుమఁ జిత్రరూపులతోడ నడరుచిత్ర
తోరణంబులు కనుపండువై రహించి. 81

సీ. జిలుగువ్రాఁతలతోడిచిత్రచిత్రపుం
  బనులు గల్గినచిత్రఫలకము లవె
యం దందఁ జూపట్టు నతిసుందరంబు గా
  నక్షరపంక్తుల నతిశయిల్లి

పరమేశ్వరుఁడు జయపురరాజచంద్రు వి
క్రమదేవవర్మను గాచుఁ గాక
కనకదుర్గాదేవి కనికరంబుగ విక్ర
మక్షమాపాలుని మనుచుఁ గాక

తే. జయము చేకూరు విక్రమక్ష్మావిభునకు
స్వాగతము విక్రమార్కభూజాని కఖిల
సంపదలు గల్గు శ్రీకృష్ణచంద్రసుతున
కనుచుఁ జూచితివే దృష్టి నచ్చొచ్చి సాచి. 82

మ. అలదీపావళినాఁటిదీపము లనేక హర్మ్యంబులం గోపురం
బుల గుళ్ళన్ గృహమండలంబులను బెంపుంగాంచనౌ చత్వరం
బులయందుం బురవీథులందు దశకమై పొందంగ దీపావళుల్
వెలుఁగుం జూచితె రాజచంద్రమ! జగద్విఖ్యాతతేజంబునన్. 83

తే. మినుకుమినుకనుఁ దారలు మింట వాని
పోల్కె మా కేటి కని కడు నల్కఁ జేసి
చుక్కలం దాఁకఁ జని మొదుకొక్క నాఁగఁ
జున్న లవె లేచుఁ జున్నవి చూచితె రాజ. 84

తే. మిాశతఘ్నులు మాత్రోడ లేశమైన
సాఁటి రావని తమపెంపు సాటి చెప్ప
నవఁగ డామ్మని ప్రేలెడు నోటుగుండ్ల
పెంపు గనుఁగొనుచుంటివే పృథ్వినాథ! 85

క. రే యెల్లఁ బట్టపవ లై
పోయెడు నన వివిధవర్ణముల మహాతోఁబల్
పోయక వెలిగెడుఁ గనుఁగొం
టే యెంతో వింత గా మహీశ్వరతిలకా. 86

రాజేంద్రుని పురప్రవేశము

వ. అని మఱియు ననేకవిధంబులు గా నభివర్ణించి చెప్పుచుండ
నప్పృథివీపురందరుండు పురప్రవేశంబు గావించి రాజమార్గం
బునఁ జనుచప్పు డప్పురాంగనలు రాజదర్శనలాలసలై సౌధో
పరిజాలకంబుల నావరించి రట్టిసమయంబున. 87

చ ఇ. కులవార్ధిచంద్రుని సమీక్షణముం బొనరించుపెంపునం
దసరినవీటిచేడియలు దారు సుధామయసౌధవీథుల౯
ఘనతరజాలకంబులను గమ్రముఖంబులు నేర్చి యున్నెడ౯
గనఁ దగె స్వర్ధునిం గనకకంజము లెల్లెడ నుల్లసిల్లు నా౯. 88

చ. తనచెలు లెల్ల రాజుఁ గనఁ దారి రటం చతిసంభ్రమంబున౯
వనిత యొకర్తు పాదముల వ్రాయుచు లత్తుక నప్డు కేలు గ
ట్టినవసనంబునం దుడిచి శీవిమొఘుం జనుఁదేర నెచ్చెలుల్
కని కదియంగ రాకనుచుఁ గైకసఁ గొట్టిరి రాగ మొప్పట౯.

చ. అతివ యొకర్తు దిద్దుకొన నాయిత మయ్యెడు నంతలో క్షమా
పతి చనుఁదెంచె నంచు విని వైభవ మారయుతత్తరంబు లో

గతికిన దాపుమాణుపడ నాభరణంబులు మేనఁ దాల్చి యు
న్నతనిజసౌధ మెక్కెఁ గని నాతులు చేతులు దట్టి బెట్టుగన్.

చ. వడిగ గవాక్ష కేగు నొకవారిజలోచన కొప్పు వీడి మే
నడరఁగఁ గప్పిన న్మృదువ నైనఁ దలంపడ పోనఁ బెన్నెరుల్
జడదము, మేనితళ్కు చపల, ల్విడిరాలెడుపూలు చిన్కు,లం
చడుగునఁ జూచువారలకు నాసమయంబునఁ దోచె నెంతయున్.

చ. చని మొడు రా జటంచు విని చానయొకర్తు పిఱుందుదోయియుం
జనుఁగవ కొప్పును న్నగలు చాల భరం బగుటన్ జవత్వమొం
దినవడ సౌధ మెక్కుటకు వేరఁ చో మది యూఁతఁ జేసి తో
డ్కొని చని చూపితాను వడిడోల్లిపడెన్ బయినుండి రాజుపైన్.

వ. ఇట్లు మందగమన లమందానందంబునం బొందుచుండ మంద
మందగమనం బంగీకరించి రాజచంద్రుండు వందిసందోహ
సంకీర్తనంబును, మాగధమధురగానంబును, బాఠకపఠనరవం
బును జెలంగఁ బుంఖానుపుంఖశంఖభేరీమృదంగవేణువీణాదిని
క్వాణంబులు రోదసీకుహరంబున రాణ లెసఁగం జని హాజా
రంబుకడ విద్యుచ్ఛకటావరోహణంబు గావించి మంత్రిసామం
తాదు లడుగడుగునం బరాబరులు సేయఁ బ్రకృతిప్రధాన
వర్గం బడుగులకు మడుగు లొగ్గఁ, బ్రధానపరిచారకుం డాత
పత్రంబు వట్టి, నిష్టభృత్యు లిరుగడ వీవచోప్పు లిడుచునుండన్

బుధమిత్రేల్పులు జయజయశబ్దపూర్వకాశీర్వచనమాత్రంబులు
చదువుచుండ గృహప్రవేశంబు గావించె నంత. 93

మండలాధిపతి రాజ్య మొసంగుట

చ. జయపురరాజ్యలక్ష్మి నృపచంద్రుని విక్రమభూతలేంద్రునిం
బ్రియమునఁ జెందె నాఁటిసభ వేడుక కన్యను మండలేశ్వరుం
డయమును గోరుచుం బలికె సభ్యుడు గొప్పకవీంద్రులెందఱో
నయమునఁబద్యరత్నములునాల్కలఁగాన్కలనిచ్చి రెచ్చుగన్.

సీ.. రథహస్తిపత్తితురగములును నగళ్ళు
ప్రాకారములును నావరణములును
సకలోపకరణముల్ స్వర్ణమణిగణ
ఖచితవిభూషణప్రచయములును
జన్తరంతయానముల్ ఛత్ర చామరములు
సింహాసనము రాజచిహ్నములును
రాజధానియు నూళ్ళు గ్రామముల్ పురములు
గోవృషభాదులు గోష్ఠములును

తే. నదులు వనములు గిరులునానానిధులును
గలిగియుండినజయపురలలితరాజ్య
మెల్ల విక్రమదేవన రేశ్వరునకు
సంక్రమించె నదృష్టవశమ్ముకలిమి. 95

వ. అంత. 96

శరదృతువర్ణనము

క. శరదాగమమ్ము గురుతర
పరితోషాగమము హంసవారమ్ముంకున్
స్మరదివ్యాగమ మొప్పెను
బరివర్ధితసప్తపర్ణభవ్యాగమ మై. 97

సీ. పదు తెల్ల నిర్మలానందకందము లయ్యె
నంచల కానంద మతిశయిల్లె
నాకసంబు వినిర్మలాకారమును గాంచెఁ
దీరి నక్షత్రముల్ తేజరిల్లెఁ
బండువెన్నెల కాచె నిండి రేల్ కన్నుల
పండువై కమలముల్ పరిఢవిల్లెఁ
బొలము లెల్లను సస్యకలితమ్ము లై యొప్పెఁ
గ్రపసంటులు కదుఁ దలిర్చె
తే. నలినగర్భమరందపానప్రమత్త
భృంగసంగీతనాద మొసంగె దెసల
భూమిసతి కిడ్డమేటివిఁజామరములు
నాఁగఁ దగ జెల్లుపూల్ శరదాగమమున. 98

చ. తెలతెల నోయె మేఘములు తేఱె కృశత్వమునొందెవాఁకల్గుఁ
గలకల లాడె హంసములు కాంతములై కమలంబు లొప్పెడుఁ

జలజల రాలె మంచు మృగజాతికి సంతస మయ్యె నప్పు డిం
పలరఁగ రేలఁ బట్టపవ లట్టులు తీరిచి కాచె వెన్నెలల్. 99

చ. ఇలపయి నెల్లవర్ణములు నేకవిధం బయి తన్నుఁ జేరఁ దా
నల రెడు బ్రహ్మమో యనఁగ నంతట నిండి విశుద్ధకాంతిమై
వెలసి సమస్తజీవులకు వేడుకఁ గూర్చుచుఁ దీర్చి కాచె రేల్
నలిగఁ జకోరపాళి కళనం బయి శారదచంద్ర చంద్రికల్.100

మ. ఎలమిన్ గార్తికమాధవుండు త్రిజగద్వ్యాపారస్వాంతుఁ డై
యిలపై మెట్టఁగ రాఁ దదీయు లపు డెంతే భక్తి భావించి ర
త్నులసీకాంతసహస్రదీపములతోఁ దోతెచ్చె నెత్తమ్మి పూల్
సెలఁగం జల్లె ననఁటి పంక్తిడె వహించెన్ తెల్లు విఁజామరల్.

తే. సారసపత్ర నేత్రలు నిజప్రమదావనసౌధవీధులన్
చేరి మనోరథంబునను జెల్వము మీఱఁగఁ దీరి బాఱులై
శారదపూర్ణిమానిశల సారెకు వెన్నెలవత్తు లాడుచున్
మారునిదీపములోయనఁ గనం దగి రందము చంద మేర్పడన్.

తే. తమకు నాకాశధర్మంబు దవిలికొనఁగఁ
గలక దేఱి వినిర్మలగతులు గలిగి
సరసు లుల్లసిలున్ శరత్సమయమునఁ బో
వరుపరమహంసల కగుమానసము లట్లు. 103

ఆ. తనయుజన్మదినము దాఁ పయి వచ్చినం
జెంచి సంతసమున మించు సనఁగ

శరవణంబు పూచె సంపూర్ణపూర్ణిమా
చంద్రకాంతి కెనయఁ జాలుకాంతి. 104

వ. అట్టి శరదాగమంబున. 105

ఉ. విశ్వమెఱుంగ బస్త రని విశ్రుతి గాంచినపీటినుండి పృ
థ్వీశ్వరు నాజి నోరిచి గ్రహించినమేటిశితధ్వజంబు న
య్యాశ్వయుజాదివారమున నజ్జయపూర్వరమందుఁ గోటలో
శాశ్వతకీర్తికిఁ నిలిపి శాంకరిపూజలు చేసి రాజనుల్. 106

ఆ. నాఁడు మొదలు గాఁగ నవరాత్రములు దేవి
పూజ రాజవరులు బుధులతోడఁ
గూడి వేడుకలకుఁ గొదవ లేకుండఁ గా
వించి రెల్లవారు వినుతి సేయ. 107

వ. అంత నవ్విజయదశమీదినంబున. 108

పట్టాభిషేకమహోత్సవము

సీ. మునుమున్న కరిఘటల్ ముచ్చటఁ గూర్చుచు
నడగొండలో యన నడచుచుండ
వెనుచక్కి నంచలపిండో కో యన వెలి
మావులు నడయాడి పోవుచుండ
వెనువెంటఁ జెవి కింపు వెంపఁ దౌర్యత్రిక
మును మహోన్నతముగా మొఱయుచుండ

వందిమాగధులు కైవారముల్ సేయుచు
జయజయశబ్దముల్ సలుపుచుండ

తే. మంత్రిసామంతముఖ్యులు మాన్యజనులు
పాదచరు లయి చెంగటం బరంగుచుండఁ
బైడిపల్లకిపై నెక్కి పార్థివుండు
వీథులం దేగుబెండ్లి గావించె నపుడు. 109

వ. అట్లేగుబెండ్లిమహోత్సవం బైనపదంపడి. 110

తే. రత్నమాణిక్యఖచిత మై రమ్య మై వి
మానతుల్యప్రభాభాసమాన మైన
భద్రసింహాసనంబునఁ బ్రాజ్ఞు లెల్ల
విక్రమార్కమహారాజు వెలయఁ జేసి. 111

సీ. ఉభయపార్శ్వములందు నుండి సామంతులు
వరభక్తి ఛత్రచామరము లిడఁగఁ
బరమమంత్రీశ్వరుల్ పరివారయుక్తు లై
ముద మొప్ప నిటునటు మూఁగి కొలువ
వందిమాగధులు కైవారముల్ సేయుచుఁ
నదటుగుండెలతోడ నెదుట నిలువ
నచ్చరలకు దీటు వచ్చువారాంగనల్
నృత్యగీతాదులు నెరపుచుండఁ

తే. గడలఁ దోరులు బందుగుల్ గనుచునుండ
రమణ మెఱయఁగ వివిధతూర్యములు మొరయ
బ్రహ్మలంతలు వేదమంత్రములు పలుకఁ
బట్టభద్రుఁడై విక్రమప్రభు వెసంగె. 112

వ. ఇట్లు పట్టాభిషిక్తుం డైనవిక్రమదేవవర్మ మహారాజచంద్రుండు రాజ్యసింహాసనాసీనుం డై ప్రజలం గన్నప్రజ లట్లు కాచి రక్షించెద నధర్మం బడంగఁ ద్రొక్కి ధర్మం బుద్ధరించెద వేద శాస్త్రమ్ములకుఁ బ్రవర్తనంబు గలిగించి వర్ణాశ్రమధర్మం బులు సమగ్రంబునఁ బాలుపొందఁ బరిపాలించెద నని పలికి లోకంబున కభయహస్తం బిచ్చె నయ్యనంతరంబ. 113

పట్టభద్రుం గవిసార్వభౌము లాశీర్వదించుట

శ్లో. శ్రీమద్విక్రమదేవవర్మనృపతి స్సామ్రాజ్యసింహాసనే
భూదేవేంద్ర ఇవ ప్రభూతవిభవ స్థిత్వా ప్రజాః పాలయన్
నానాదేశకవీశ్వరా ననుదినం సమ్మాన్య విత్తాదిభి
ర్విద్యా న్విద్వదభిష్టుతః కవివరః ప్రాప్నోతి భవ్యోన్నతిమ్.

శ్లో. లక్ష్మీ ర్దిశ త్వనేకసంపద మాబ్జతారం
నారాయణాంకముదితా మునిమాననీయా
శ్రీకృష్ణచంద్రతనయాయ మహోన్నతాయ
శ్రీవిక్రమాయ కవిరాజసమంచితాయ. 115

శ్లో. లక్ష్మీం తనోత్వాశ్రితవత్సలస్య
శ్రీకృష్ణచంద్రాత్మజసత్తమస్య

విచ్ఛిద్య విఘ్నా న్సకలాం స్గణేశ
స్సామ్రాజ్యకార్యేషు మహాప్రభావః. 116

శ్లో. జగజ్జాలం యస్యా స్సకల మకలంకై స్సకరుణైః
కటాక్షక్షోపాతై ర్భవతి వద తీతి శ్రుతిచయః
తత స్సా సర్వేశీ ప్రథితవిభవా వైభవకరీ
మహాశక్తిః పాయా జ్జయపురపతిం విక్రమవిభుమ్. 117

శ్లో. దిశతు భువనభర్తా మంగళం భూమినేత్రె
ప్రణుతవిమలరాజన్యాన్వయే విశ్రుతాయ
కవికులసహకారశ్రీవసంతాయ నిత్యం
జయపురవరరాజ్యశ్రీయుతా యానఘాయ. 118

వ. అని కవిసార్వభౌము లాశీర్వదించి రాజేంద్రుం జేర్కొని. 119

రా జ ధ ర్మ క థ న ము.

సీ. నీపితృపైతామహోపితం బైనమ
హారాజ్యమున సౌఖ్య మందవయ్య
నీరాష్ట్రమున నున్ననిఖిలప్రజల నీవు
గన్నప్రజలయట్లు గావవయ్య
నీయొద్ద నుద్యోగు లైయున్నవారల
సహకారు లఁ జేసి సాఁకవయ్య
నీబంధుమిత్రుల నెన్నఁ బలెం జూచు
కొని విడనాడక మనుపవయ్య

తే. నీపయిఁ బ్రబంధములు సెప్పి నీయశంబు
సకలదిక్కులు మోఁగియంగ సల్పు సత్క
వీంద్రచంద్రులయిక్కట్టు లేగఁ జేసి
చెలిమికాండ్రవలెం కటాక్షింపవయ్య. 120

శా. నీరాజ్యం బిది కోటిరూప్యములకున్ హెచ్చైనకష్టంబుచే
కూర్పం జేసికొనంగఁ జాలినది పెక్కుల్ సెప్పఁగా నేల బం
గారంబుం గనునేలు లున్నయవి తత్కార్యానుసంధానమున్
ధారాళంబుగఁ జేసి విత్తపతి వై ధాత్రిప్రజం బ్రోవుమా. 121

తే. రయితు రాష్ట్రంబునకు మూల మయినవాఁడు
రయితు లేకున్న లేదు రాష్ట్రంబుపెంపు
రయితులం దెచ్చి నీదురాష్ట్రంబునందుఁ
బొందుపడఁ జేసి యభివృద్ధి నొందవయ్య. 122

ఆ. పువ్వు నొవ్వకుండఁ బూదేనె లానెడు
షట్పదంబురీతి జనవిభుండు
ప్రజల నెల్లవేళ బాధించి నొప్పింప
కుండఁ గరధనంబు నొంద వలయు. 123

సీ. ఇంద్రియబంధంబు నిష్టధీసచివవా
క్యప్రవర్తనమును విప్రవిహితము
పురదుర్గరక్షణంబును బ్రజారామాది
పాలనంబును మహీపాలజయము

కాలోచితవ్యయ మాలయమునం దిచ్ఛ
మతరక్షణంబును మనుజహితము
నశ్వేభ మానంబు నస్త్రశస్త్రకలాప
పరిచయంబును గవివరులమైత్రి

తే. మఱియు నవరోధజనరక్ష మంత్రగుప్తి
కొడుకులకు చేవి స్వాతంత్ర్య మిడకయుంట
యెఱింగికొన రాజనర్మము లివి యె మిహిర
వంశమణిదీప విక్రమవర్మభూప. 124

క. పుడమిం గలతనదుప్రజలను
గొడుకులబలె నెమ్మి నేలుకొని నేర్పలరన్
గడుసరివారలం బ్రిగడల
విడికొనం దగుం దనదుచెంత నెకిమీని కొగిన్. 125

ఆ. కప్ప మీంగ లేక యప్పులం బడి నిస్వుం
డై చెడంగ నున్నయట్టివాని
నుద్ధరించి రాజు లోమంగం దగుం జెట్టు
మొదలు నఱక నగునె మొగడకొఱకు. 126

క. తనకడం దిరిగెడుమనుజుని
గొనము పరీక్షించి కాని గొబ్బున సఖ్యం
బొనరింపం జనదు దానం
దనకు నపాయంబు ధర్మతత్త్వజ్ఞమణీ! 127

తే. వానిపై వీఁడు వీనిపై వాఁడు లేని
పోనిమాటలు కల్పించి పోరలు పుట్టఁ
గొండెములు సెప్పుదురు దాన నొందుగాఁక
తత్త్వమెఱిఁగి ప్రవర్తింపఁ దగును బతికి. 128

శా. నీయాస్థానమునం బదస్థులపయి న్నీభారముం బెట్టి భా
గ్యాయత్తంబుల సమస్త మంచు విముఖత్వాసక్తి నీ వుండరా
యంబున్వ్యయముం బదస్థితియు రాజ్యాంగంబులందన్నియున్
రేయుం బ్రొద్దును బద్దకంబు విడి గుర్తింపంగ నౌ తేనికిన్.

వ. భూమీశ్వరుం డగువాఁడు జాగరూకుం డై సప్తవ్యసనాది
దోషంబుల కెడ యై దేవతాప్రతిమాను లగు భూదేవతల
మన్నించి పూజించుచు ననద లగుబీదల సాఁకుచు నాన
మీఱినదురాచారుల దేశదూరులం గావించుచు నారామ
తటాకాదుల నిర్మించి పరిపాలించుచుఁ జతురుపాయంబుల
నరుల నరికట్టి ధనార్జనంబు చేసి బొక్కసంబు నిండించుచుఁ
బరదారాసక్తిం బరిహరించి వర్తించుచు నెప్పుడును దైన్యం
బెఱుంగక ధైర్యంబునం బొంది సర్వజనసమ్మతంబు గా రాజ్య
పాలనంబు సేయురా జిహపరసౌఖ్యంబు నొందు నని మఱి
యును. 130

సీ. కని పెంచుటం జేసి కదె తల్లిదండ్రులు
సము లెరి బిడ్డ కాచందమునను

బుట్టితి వీ వాంధ్రమునఁ బెఱిఁగితి వాంధ్ర
మున సమంబులె రెండు ననఁగ వచ్చు
నయిన నీరాజ్య మాంధ్రావనికిం జెందె
నీ కుటుంబా లాంధ్రమే కదయ్యా !
యాంధ్రమే నేర్చితి వాంధ్రకృతుల్ సేసి
తాంధ్రులే నీమిత్రు లైరి పెక్కు-

తే. రట్లు గావునఁ దలిదండ్రులందుఁ దండ్రి
యధికుఁ డైనట్లు లాంధ్రులయందుఁ బ్రీతి
యధిక మై యుండు టది నీకు నార్యధర్మ
మనుచు విన్నప మొనరింతు మవనినాథ. 131

వ. అని విన్నవించిన నవధరించి విక్రమదేవధరణీపురందరుం
డానందకందళితహృదయారవిందుం డై సభాసదులం గలయఁ
బరికించి. 132

శా. మీయాశీర్వచనప్రభావమున నే మీ చెప్పిన ట్లెప్పుడున్
వ్యాయామం బొనరించి పూర్వు లగుమా వా రెట్లు వర్తించిరో
యాయారీతుల నట్టివర్తనములన్ హర్షింద యత్నించెదన్
శ్రీయున్ విష్ణువుదుర్గయున్ శివుఁడుసాక్షీభూతు లై యుండఁగన్.

వ. అని పలికి యెల్లవారికిం దగినసత్కారంబులు గావించి విద్వ
త్కవుల నాదరించి మంత్రివర్యుల మన్నించి సామంతుల
సంతరించి బంధుమిత్రాదులం బాలించి భృత్యులం బుజ్జగించి

ప్రజావారంబుల నాలించి లోకోత్తరమహోత్తరంబు గాఁ బూజ్యసామ్రాజ్యంబు పరిపాలించుచుండె నని చెప్పిన విని శ్రోత లట్లు విక్రమదేవవర్మ నావహించినరాజ్యలక్ష్మి విజయలక్ష్మి యెట్లయ్యె నవ్వలికథావృత్తాంతం బెట్టిది సెప్పు మని కథకు నడుగుటయును. 134

ఉల్లాసాంతము.

మ. పదికాసుల్ గలవాఁడుమూఁడుజగముల్ పాలించువాడుంబలెన్
మదిలో గర్వ మవార్య మై మొఁవ నేమాన్యుం బ్రశంసింప కె
ప్పదమందుం గనుగాన కుండు నఖిలప్రఖ్యాతభూమండలే
ట్పదమం దుండియుగర్వమొందడుతలంపన్విక్రముం డెప్పుడున్.

గద్యము.

ఇది శ్రీమత్కవిసార్వభౌమ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి
ప్రణీతం బయిన విజయలక్ష్మివిలాసం బను
నపూర్వప్రబంధంబునఁ
బంచమోల్లాసము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీరస్తు.

విజయలక్ష్మీవిలాసము

అను

విక్రమాభ్యుదయము.

షష్ఠోల్లాసము.

మద్రాజ్యరమాంచితుఁ

డై మహిమం దనరి వైభవాధికతన్ సు

త్రామసముఁ డైనవిక్రమ

నామమహీవల్లభుండు నలువొందు నిలన్. 1

వ. అవధరింపు మక్కథకుండు శ్రోతల కిట్లనియె నట్లు విక్రమ దేవవర్మమహారాజు మహారాజ్యపట్టాభిషిక్తుం డైర్ఘాడుఖండు ఫాదుషా యైనపదంపడి రాజ్యలక్ష్మి తనమనంబున. 2

రాజ్యలక్ష్మి తనలో నాలోచించుట

చ. సురమునిపంపునన్ ధరణిఁ జొచ్చితి విక్రమదేవు మెచ్చితిన్

ధరణివిభుం డతండు ననుఁ దన్నుఁగఁ జూచుచు నావశంబునం

దిరుగుచు నాడుపంపులు మదిం బదిలంబుగ నిల్పి చేయుచుం
గర మనురక్తి నన్ గనుచుఁగన్నులఁగప్పుకొనుం బ్రియంబునన్

మ. విడి వైకుంఠము వచ్చినందులకు నావేశ్యాల్ ఫలించె న్ననుం
గడుగారాబముతోడ నేలుకొని సత్కారంబునంగాంచుచున్
గడిమిన్ సత్కృతులందుఁ బొందుపడ విఖ్యాతిం బ్రవర్తిల్లుచుం
బుడమి న్నాకుఁబ్రతిష్ఠగల్గుగరిమన్ బొల్పొందునాతండొగిన్.

ఉ. సర్వవిధంబులన్ సుఖ మెసంగుచు నుండెడుఁ గాని కోడలే
గర్వముతో మెలంగు నది గన్గొనిదంతన నామనంబునం
దార్వము వోలెఁ బ్రజ్వరిలు నట్టి దగుం బ్రతిఘా ప్రకార మీ
పర్విసచింత దీఱఁగ నుపాయము సన్నఁగ నొప్ప నొప్పగన్.

క. కోడలికంటెం గోడలి
తో డగునయ్యాసముమీఁదఁ దోరం బగు నీ
సీడంబోవని దయ్యెడు
నోడనిమది వెడలఁ గొట్ట నొప్పం దానిన్. 6

వ. ఇట్టిసమయంబున సామం బనుసంధించియు దానంబు దగిలిం
చియు భేదంబు గల్పించియుఁ గార్యంబు సాధించు నది యట్లు
కానినాఁడు దండంబు దప్పనిద యగుఁ గాని దండంబు తుదీ
యోపాయం బని తలంచి ప్రథమోపాయంబునకఁ బ్రయ
త్నించితి నది వ మ్మయ్యె నెవ రెట్లు చెప్పినను సరస్వతి విని
పించుకొననిచందంబు నుం దెల్ల మయ్యెఁ గీర్తికాంత కా దని

వాదంబు లాడె నంత ననంతం బగుసర్థం బిచ్చితిఁ బుచ్చు
కొనియుం బెచ్చుపెఱిఁగిన మచ్చరంబున నమ్మచ్చెకంటి నన్ను
గెంటసంబు లాడె ద్వితీయంబు నిట్లయ్యె నింకఁ దృతీయో
పాయం బది యే మూలంబునం బ్రయోగింతునో యని చింతా
సాగరనిమగ్నుండై మిన్ను వంకఁ గన్ను పెట్టి వెట్ట నూర్చు
చుండె నప్పు డుప్పరంబునఁ జల్లనివల్లకీనాదంబు శ్రవణామో
దం బొసంగుటయు నది మహతీవీనాదం బని మహానందంబు
నం బొందుచుండె నంతలోన. 7

నారదదర్శనము

సీ. వేదోపనిషదర్థవేత్త పురాణేతి
హాసకల్పన్యాయభాసురమతి
ధర్మతత్త్వజ్ఞుఁడు ధర్మార్థకామమో
క్షవినిశ్చయజ్ఞానకలితచిత్తుఁ
డంగషట్కవిధిజ్ఞుఁ డైక్యసంయోగనా
నాత్వాదిసమవాయనయవిదుండు
పంచావయవయుక్తవాక్యదోషగుణజ్ఞుఁ
డుత్తరోత్తరవక్త సత్తపస్వి
తే. కవి ప్రగల్భుండు మేధావి భువనదర్శి
సర్వశాస్త్రప్రవీణుఁడు సంధివిగ్ర

హాదిషాడ్గుణ్యతత్త్వజ్ఞుఁ డనఘమూర్తి
నారదుం డఖిలకలావిశారదుండు. 8

తే. మెఱుపు మెఱసినచందాన మింటినుండి
పంటవలఁతిమొగంబు బయలు వచ్చి నిచ్చ
విక్రమునికొల్వుకూటము వీథివట్టి
మహతి వాయించుకొనుచుఁ గ్రమక్రమముగ. 9

వ. ఇట్లు వచ్చి పద్మాలయకడం బ్రత్యక్షం బై ప్రదక్షిణపూర్వక
ప్రణామంబుగావించి మించినవేడ్క నిట్లనియె. 10

శా. తల్లీ యుల్లములోనితల్లడము వోఁ దాత్పర్య మెల్లన్ శుభ
ప్రోల్లాసంబునఁ జెల్లెనే నృపతి నీ వూహించిన ట్లుండెనే
చల్లారంబడనట్టిద్వేషముల నిన్ సైఁపంగఁ బోకుండువా
క్కల్లాబేక్షణత్రుళ్ళు ద్రెళ్ళిపడెనే పో రేగ భోగింతువే. 11

క. జయపురపతి నేఁ జెప్పిన
క్రియ నొప్పెడుప్రోడ యనుచుఁ గ్రియల నెఱిఁగితే
నయవిదుఁడు వానిపాలన
మయమునఁ బొంచెదునె చెప్ప మతికుతుకముగన్. 12

వ. అనిన నమ్మహాలక్ష్మి యిట్లనియె. 13

రాజ్యలక్ష్మి సరస్వతివృత్తాంతము చెప్పుట

చ. యతివర! నీ వసత్యము నొకప్పటికేనియుఁ జెప్పవాఁడవే
క్షితితలమందు నానృపతిశేఖరుఁ బోలినపూరుషుండు లే

దతికరుణాసముద్రుఁడు సమగ్రకలాకలితుండు సత్యవా
క్చతురుఁడు దానతత్పరుఁడు సర్వసమర్థుఁ డతండు సూడఁగన్.

సీ. విద్వత్కవుల కెల్ల వివిధార్థము లొసంగి
సత్కార మొనరించె సాధుగతుల
సంగీతసాహిత్యశాస్త్రవిద్వర్యులఁ
బూజించి పుచ్చె వే లోజ నిచ్చి
గాయకపరిహాసకప్రభృతుల కిచ్చెఁ
గోరినవిత్తంబు కోర్కి మీఱ
వివిధదేశాగతవిప్రసంఘములకు
భూరిదక్షిణ లిచ్చె భూతి మెఱయ

తే. బధిర పంగ్వంధ భిక్షుక ప్రభృతిసకల
వర్ణములవారికిని రేయుఁ బవలు నాఁక
యిష్టమృష్టాన్నము లొసంగెఁ దుష్టి గలుగ
విక్రముఁడు పట్టభద్రుఁ డై వెలసినపుడు. 15

ఉ. ఆతఁడు పట్టభద్రుఁ డయినప్పుడు నేనుఁగు నెక్కినప్పుడున్
భూతలనాథు లందఱును బ్రోఁగయినప్పుడు కొల్వుకూటముం
బ్రీతిఁ బొనర్చినప్పుడును వేడుక లెన్నియొ చేసినప్డు నే
నాతనినీడ నై కుతుక మందుచు నుంటి మునీంద్రచంద్రమా.

క. దేవేంద్రాదులు నన్నున్
సేవించుచు నుత్సవంబు చేసినప్డు నే

నేవంవిధహర్షోత్క-
ర్షావేశముఁ బొందినెఱుఁగ నమరమునీంద్రా. 17

ఉ. ఇన్నియు నాకు హర్షమునకే యగుచుండెను గాని సత్ప్రమదిగ
గన్నడ సేసి నాయెడల గౌరవభావము పూనకీసునన్
గన్నను మిన్నుఁ గానక నికార మొనర్చెడువాణి పోణిమిన్
సన్నగిలంగఁ జేయుటకుఁ జాలనిదానన నైనఁ దలంగెదన్. 18

తే. విక్రముఁడు గారవింపఁగ వివిధవైభ
వము లనుభవించుచున్న సర్వమున కేన
ప్రభ్వి నై యున్నఁ బ్రభుదయాపాత్ర మైనఁ
బలుకుచెలిమాట దలఁపు రాఁ దలఁకు వొడము. 19

క. ఎటు లైన దాని వంచిం
చుటకుం జాలమిని బొందు సూచించుచు నే
బటిమ మెయి మాట లాడితిఁ
గటకటపడి యదియు నన్నుఁ గసరి గమించెన్. 20

క. మెత్తనిచిత్తము గలుగుట
నత్తన్విం జెందనాడ నాతఁడు నేర్వం
డెత్తఱి మాసఖ్యమునకుఁ
జిత్తముఁ గావించుఁ గాని చేకుఱదయ్యెన్. 21

చ. కవులును బండితోత్తములు గాదిలి చుట్టలు వాణి కంచు భూ
ధవునకుఁ జెప్పె వారలకు ద్రవ్య మనంతముగా నొసంగి ప్రాం

దవుగతి చేయుఁ డంచు వినయంబునఁ జెప్పితి దాన లాభ మే
లవమును లేకపోయె నది లాఘవకారణ మయ్యె నియ్యెడన్.

తే. తొంటివైరము లన్నియుఁ దొలఁగఁ ద్రోచి
నీవు నేనును మైత్రిమై నెగడుచుంద
మనుచుఁ జెప్పితి బతిమాలుకొనుచు నెంత
చెప్పినను గాదు పో దని యొప్ప దాపె. 23

ఆ. మనము పాలు నీరు మాడ్కి విక్రమునింటఁ
గలసి మెలసి యుంద మెలమి గదుర
ననముపడఁతిపొత్తు పొసఁగదు దానిని
వెడలఁ దోలు మనుచు నొడివితి నయొ. 24

తే. ప్రభువు విద్యాప్రియుఁడు గానఁ బలుకుబోఁటి
గారవించెడు నందున నధికగర్వ
దుర్విదగ్ధ యై యది నన్నుఁ దొలఁగఁ ద్రోయఁ
దలఁచు చుండినజాడలుఁ దెలియ వచ్చె. 25

ఉ. దండము గాని సాధనము దానికి నొండొకఁ డుండఁ బోవ దా
దండము నిశ్చయించుకొని దానికి ముందును భేదతంత్ర ముం
దండితనంబునన్ నడపి దానిపయిం దుదిమాటఁ జూచికో
నుండితి నింతలోన నయనోత్పలముల్ మునిచంద్రునిం గనెన్.

నారదుఁడు దండోపాయముం జెప్పుట

తే. అనుడు మునితల్లజుండు నీయభిమతంబు
నే నెఱిఁగి భేదతంత్రము నెఱపి వచ్చి

నాఁడ నదియును సఫల మై కూడి రామిఁ
దెలుపుటకు నాదునెమ్మది తలఁకుచుండె. 27

చ. చదివిన సంధ్య వార్చినను సన్నియమవ్రతముల్ పొనర్చినన్
దుద కేది చేసినన్ ధనముతోఁ బని లేనిజనుం డొకండు లే
డదియె ప్రధాన మన్నిటికి నయ్యది లేనిమనుష్యుఁ డెట్టిస
త్పదమున నున్నవాఁ డయినఁదానొకగవ్వకుమాఱఁడుర్వరన్.

ఉత్సాహావృత్తము.

ఏను మేటి ననుచు గర్వ మింతమాత్ర మేని నీ
మానసమున మాను మింక మానినీశిరోమణీ !
మానవేశ్వరుండు నిన్ను మాన్యదృష్టిఁ జూచినం
గాని రాజ్యలక్ష్మిమీఁదఁ గలదు నెయ్య మియ్యెడన్. 29

ఉ. ఏయెడ నిన్నుఁ గట్టుకొని యేమిఫలంబును బొందఁ గల్గె తే
డాయమచెట్టుఁ బట్టినది యాదిగ నాజగదీశుఁ డట్టు లా
ఖ్యాయుతుఁడై ప్రపంచమునయందుఁ బ్రసిద్ధినిబొందుచుండెరా
రాయఁడు తాన యై శుభపరంపరలం గొనుచుండె నంగనా.

సీ. ఏనుంగు నెక్కి పెక్కేనుంగురౌఁతులు
వెంట రాఁ బురి నేఁగుఁబెండ్లి సేయు
గుఱ్ఱంబు నెక్కి వేల్ గుఱ్ఱంపుసరదార్లు
వెనువెంట రా స్వారి వెడలుచుండు
నందలంబున నెక్కి ముందువెన్కల బరా
బరు లయి ప్రజలు రా జరుగుచుండుఁ

బైఁడిబెత్తులవారు బహుపరాకులు చెల్పఁ
బేరోలగం బుండుఁ బేరు మోఁ్రియ
తే. వందులును మాగధులు స్తోత్రపాఠములను
జదువఁ జోఁపుదారులును హెచ్చరికఁదెలుప
మంత్రిసామంతు లెవ్వేళ మంతనములు
సలుపఁ బొలుపొందు విక్రమలక్ష్మీవిభుండు. 31

క. నీజోలి రవంతయు లే
దాజగతీశ్వరున కిప్పు డబ్జముఖి! నీ
రాజసము తొంటియట్టులు
రాజిల్లదు గర్వ ముడుగ రాదే యింకన్. 32

వ. అని సరస్వతి ననేకవిధంబుల బోధించి బుజ్జగించి బెదరించి యదలించి మందలించి మంచి యని చెడ్డ యని యౌ నని కా దని పంతంబు మాను మని పట్టు విడువు మని గుట్టు పోఁ గొట్టుకొనకు మని రట్టు తెచ్చుకోకు మని వైరంబు కూడ దని నేరంబు సేయకు మని నయమున భయమునఁ బ్రియమున రయమునం జెప్ప వలసినంత చెప్పితి నెంత చెప్పినను దాఁ బట్టినకుందేటికి మూఁడె కాళ్ళనుచున్నది కాని నా మాట విన్నది కాదు కావున నీ వింక దండోపాయంబునఁ గార్యంబు సాధించుకొనుదానవు గమ్ము "ధనమూల మిదం జగ"త్తనుటం జేసి నీపరివారంబును సేవ కూర్చుకొనం గలవు సంగ్రామంబునఁ గీర్తికామిని నేఘుచేసెనం జేయుదువు గాని

నిన్నుఁ ద్వేషించి జాగమై రచ్చ లెక్కినను నీకుం గోడ
లును నీవంగసంబున కెల్లఁ బేరు దెచ్చునదియుం గావునఁ బలు
కుంగలికిపయిఁ గనికరించి నీవశంబునం బెట్టుకొనుము నీపై
చలం బూనినయశఃకాంత దేశాంతరంబుల కేగ వెడలంగో
ట్టించుచని కాకలికి సాయంబును నీకుఁ గావలసివచ్చు నని
చెప్పిన నప్పువ్వుంబోఁడి మఱియును. 33

క. ధనమూలము జగ మని నీ
వనుటం బసదన మొసంగి యవనీస్థలిపై
ఘనకార్యంబులకుం ద
జ్జనులను నావంకఁ దరుగ సమకూర్పఁ గలన్. 34

క. అసమునకు మనికిపట్టునఁ
బసమీఱం గూరుచుండు పని చో నెపుడున్
వెస గలిగి తిరుగుచుండెడు
దెస గల్పించెదను నాదు తేజం బెసఁగన్. 35

క. తలవాకిళ్ళ మొలంగెడు
పొలఁతికి గరువంబు మెండు పోం బెంచి ననుం
గలియంగ వచ్చునె నా
పలుకుఁబడి న్నడువఁ దలఁపుఁ బాటించు నొకో. 36

ఆ. వేల్పుఁదపసి! నీకు వెఱ్ఱియా? పిచ్చియా?
నిబ్బనిల్గుచుండు నలఁత యేమి

నన్నుఁ గలియు కేమి నా కిది సందియ
మనిన దేవహూతి యనియె నిట్లు. 37

మ. తన ప్రేమించినయెల్లవారలును నీద్రవ్యంబునం దృప్తులై
నిను నగ్గించుచు నిన్నె కోరుచు నినుఙ్ సేవించుచు న్నీదయం
గొనఁ గాంక్షించుచుఁ దన్నుఁ జూడకునికింగొండంతగోరంతయై
చన గర్వం బది యెల్లఁ దెల్లముగ నాచార్యంగి నిఙ్ జేతెడుఙ్.

ఆ. ఆదరించువారు నరయువారును మాట
లాడువారు లేమి నాలతాంగి
కట్టఁ బట్టకైనఁ బొట్టకైనను గఱ
వగుటఁ నిన్నుఁ జేర నరుగుదెంచు. 39

వ. తల్లీ! నీయుల్లంబునం గల యుద్యమం బంతయు మహీకాం
తునిమదికి దోఁపం జేసి వాసిం బ్రవర్తించుచుఁ దన్మూలంబున
సంపూర్ణసిద్ధి సమకుఱునట్లు సంవిధానంబు సంతరించి కార్యం
బు నిర్వహింపు మని రాజ్యలక్ష్మి నామంత్రణంబు చేసి నార
దుండు నిజేచ్ఛం జనియె నంత నామెయు. 40

రాజ్యలక్ష్మి సాధనములు సంతరించుట

తే. ఆంధ్రసాహిత్యపరిషత్తు నాంధ్రలోక
విశ్వవిద్యాలయము నాఁగ వెలయుసంస్థ
లొప్ప నారెంటితో నాంధ్రమున్నది కద
వాని బోషించుభార మే బూనుకొందు. 41

ఆ. దాన నాంధ్రు లెల్లఁ బూని నామదివట్టి
మెలఁగఁ గలరు నాకు మేలు సేయఁ
గలరు నేను నాకుఁ గలసంజ్వరము వాయ
మిసిమిఁ గందు నెల్లమెలఁతలందు. 42

ఉ. ఆంధ్రులు ధైర్యసాహసములందుఁ బ్రసిద్ధిని గాంచినట్టివా
రాంధ్రులుసత్యసంధులనునాహ్వాయముంగొని యున్నయట్టివా
రాంధ్రులు లౌక్యవైదికములందు సమర్థతఁ గాంచి మించువా
రాంధ్రులు సర్వలోకవినుతార్జవముం గలవార లారయన్.

క. ముందడు గాంధ్రుఁడ వేయున్
సందేహము లేద యెట్టిసమయములందున్
మందమతి గాఁడు ప్రాణము
నందు న్వీడనాఁడు నాస యవసర మైనన్. 44

తే. ధరఁ "బరోపకారార్థ మిదం శరీర"
మనెడున్యాయ మయ్యాంధ్రునియందె కలదు
వానినిం జెప్పి చెప్పఁగ వలయుఁ గాదె
యన్యుఁ డగువాని నెవ్వాని నైనఁ గాని. 45

సీ. ననుఁ గొల్చి మెప్పించి నాదయాపాత్ర మై
తొడరునాచార్యుఁ డాంధ్రుండ కాఁడె
దిగ్విజయముచేసి దేశదేశములఁ జే
ఠ్పొందినరాయ లాంధ్రుండ కాఁడె

కటువుకాలమున బంగరువానఁ గురియునో
రుంగల్లునాథుఁ డాంధ్రుండ కాఁడె
రాజేంద్రుచెఱఁ బాపి రాపాడి సుల్తానుఁ
దోకొన్నమంత్రి యాంధ్రుండ కాఁడె
తే. వేనవే లయి శాత్రవసేన చుట్టి
ముట్టి పోరాడ నెల్లర మట్టుపెట్టి
యనిమొనం బ్రాణములు వాయనైన బల్లి
దుండు రంగావనీంద్రుఁ డాంధ్రుండ కాఁడె. 46

వ. మఱియు నెందఱో కల రాంధ్రులు సర్వసమర్థు లట్టివారు నాకుం దోడుపడినాకార్యంబు నిర్వహింతు రని నిశ్చయించి విక్రమున కది యంతయు నంతరంగంబునం దోఁపఁ జేయుటయు నతం డాంధ్రవిశ్వవిద్యాలయమునకుఁ బ్రతివర్షంబును నూఱువే లిచ్చునట్లును సాహిత్యపరిషత్తుం బ్రోచునట్లునుం బలికె దానం జేసి మంగళదేవత తలంచిన ట్లాంధ్రలోకం బంతయుఁ దన ప్రక్కకుం దిరిగి తఱుగనితమకంబున సైన్యం బై దైన్యంబు దక్కి యెక్కువోనిపరాక్రమంబు సూపుచుండుట కంత రంగంబున సంతసించుచు మఱియుం గొంతబలంగముం గూర్చుకొన జతనించుచుండె విక్రదేవుండును వదాన్యుం డను పేరువడసి తనధనం బర్థిసాత్కృతంబు గావించుచుండె నంతం గొంతకాలంబునకు. 47

వసంతర్తువర్ణనము

లయ. అంతట వసంతము నిరంతరశకుంతరుత
శాంత మతికాంతము నితాంతకృతపాంథ
శ్రాంతము కృతాంతదిగుపాంతమలయాంతరిని
శాంతభవసంతతసుశాంతతరవాతా
క్రాంత మతిశాంతహిమవంతము వనాంతతరు
కాంత మలకంతునకు సంతసము సింధు
క్లాంతము పొలంతులకుఁ గాంతిద మనంతగుణ
వంత మొగి అంతుగొనె నెంతయు ననంతన్.

మ. చిరకాలాత్తవనాంగనావిరహముం జిత్తంబునన్ సైఁప లే
కురుసంతాపమును న్వెలార్చుటకునై యొండొక్కచోనుండి స
త్వరుఁడై సర్వపదాధినీసహితుఁడై ప్రద్యుమ్నుడుం దోడురా
సరగన్ మాధవుఁడేగుదెంచికవిసెన్ వ్యోమమండలంబంతయున్.

సీ. మావిపూఁదేనెల మత్తిల్లి యలిగాయ
కాలి సుస్వరముల నోలిఁ బాడె
శుకశారికాదిసచ్ఛకునసంతానవై
తాళికాళి ఘనశబ్దములఁ బలికెఁ
జివురాకులను మేసి చిరరవంబున వన
ప్రియకోటి కాహళఁ బ్రీతిఁ బట్టె
తెక్క లల్లార్చుచు నొక్కొటఁ గొలఁకుల
హంసకాంతాళి నాట్యంబు లాడె

తే. నట్టియామని సంతస మావహిల్ల
మన్మథోత్సాహ జనకుండు మాధవుండు
సొగసులకు నెల్లఁ దానక మగుచు నెపుడు
వెలయుచున్నట్టివనలక్ష్మిఁ బెండ్లియాడె. 50

ఉ. కమ్మనిమావిపూవులను గాలువ గట్టెడుతేనె లాని జుం
జుమ్మని తేంట్లు వాడెఁ గడు సొంపలరార నిగుళ్ళు మేసి కో
కొమ్మని గండుకోయిలలు గూసెను జిల్కలు గోరువంకలున్
ముమ్మఱ మైనపండ్లు దినిమొత్తముగా వగఁబల్కె నత్తఱిన్.

చ. కొలఁకుల నీటబోఁటులను గూడుచు వేఁడుక నాట లాడుచున్
గొలకొలమంచుఁ గూయుచును గోపులు సూపుచుఁ దమ్మిగద్దెలన్
నిలుచుచు నావులించుచును నిక్కుచు నీల్గుచు ద్రుంచి తూండ్లము
క్కుల నెగిరించుచుండి కనుగోఁ దగె నంచలు కన్నుపండువై.

చ. మెలిగొనియొండొకండొరయ మిక్కిలి చిక్కఁగనున్న మావితో
పులనలవోక మొత్తముగఁ బుల్గులు గూయఁగఁ బూవుఁ దేనియల్
జలజలరాలి నేలపయిఁ జాల్కొన నెమ్మలు సూచి కాఱుమ
బ్బులుఱుముచున్నవున్గురియుబోయిపుడన్చుమనాడు నత్తఱిన్.

చ. పొలుపుగ నొక్కెడ న్విరియఁ బూచినమల్లెపొదం గడంగి తేఁ
టులు గలయంగ వ్రాలి యెపుడు న్విడకుండఁగ నొప్పె నప్పు డెం
పలరఁగఁ బెండ్లియాడి యటనామని వెన్నుఁడు తోటలచ్చియున్
దొలికటితాలు ముత్తెములును దలఁబ్రాలుగఁ గొన్న ప్రోవనన్.

వ. అట్టిసకలశృంగారసమ్యోగమం బగువసంతాగమంబున జయ్య

పురేశ్వరుండు నవరాత్రోత్సవంబు సేయ నెంచి ప్రకటించుటయు దేశదేశంబులం గలయెల్లవర్ణములవారు నమ్మహిం బరయ వచ్చి రాసమయంబున. 55

ఉ. వచ్చినవారి కందఱకు వాసవవైభవుఁ డన్నరేంద్రుఁ డిం
పెచ్చఁగ షడ్రసంబుల నహీనముగా నగు శాకపాకముల్
పచ్చడులున్ ఘృతంబు దధిశర్కరలున్ గలపాయసాన్నముల్
నిచ్చలుఁ బెట్టెఁ జుట్టములటులఁ దలంచుచు నెమ్మనమ్మునన్.

సీ. మఱియు గోవుల నిచ్చె మాన్యంబు లిచ్చె ధా
న్యంబుల నిచ్చె రత్నంబు లిచ్చె
వస్త్రంబు లిచ్చె ద్రవ్యము లిచ్చె భూషణం
బుల నిచ్చె మళ్ళిచ్చె భూము లిచ్చె
నగ్రహారము లిచ్చె నశ్వంబులను నిచ్చె
గజముల నిచ్చె నంగనల నిచ్చెఁ
నందలంబుల నిచ్చె నావాసముల నిచ్చెఁ
గమ్మకప్రపుఁదమ్ములమ్ము లిచ్చె

తే. వడుగులం బెండిలులు సేయ వలసినంత
ద్రవ్యసముదాయ మిచ్చె నాధరణివిభుఁడు
కలశముం బెట్టి నవరాత్రముల మహేశి
వ్రతము సేయుచు వచ్చినవారి కెల్ల. 57

వ. ఇట్లు నవరాత్రోత్సవం బత్యుత్సాహంబునం గావించి వచ్చిన వారి నెల్ల నంపిపుచ్చి యనంతరకాలంబున. 58

విక్రముని ధర్మకార్యములు

తే. సత్రములు వెట్టె నందందుఁ జలువచప్ప
రములు నెలకొల్పె గుడిగోపురములు గట్టె
బావులుం జెరువులును ద్రవ్వె వైద్యశాల
లేర్పఱచె నెల్లచోట్ల భూమీంద్రుఁ డతఁడు. 59

మత్త. అన్నశాలలు ధర్మశాలలు నాలశాలలు మందులన్
వన్నె కెక్కినవైద్యశాలలు పాఠశాలలు దేశదే
శోన్నతిం జను గ్రంథశాలలు నూళ్ళఁ బల్లెల నిల్పి తా
నెన్నఁ డారయుచుండె విక్రమపృథ్వినాథుఁడు శ్రద్ధ మై. 60

క. జీవనయంత్రంబులకున్
జీవనములు నిలువరింపఁ జెప్పఁగ నగునా
జీవనయంత్రము లెల్లెడఁ
గావింపం గలిగె నృపశిఖామణి పుడమిన్. 61

ఆ. జయపురాధినాథు సత్కారముల కిచ్చఁ
బొగడుచును విశాఖపురవరమున
వివిధసంస్థలందు విపులాభినందన
సభలు చేసి రెల్ల జనులుఁ జేరి. 62

ఉ. ఉత్కలమందుఁ బేరుపడియుండిన బ్రహ్మపురంబునందు సం
పత్కర మై మహాజనసమంచిత మై ఘనవైభవంబు నై
సత్కవిరాజసేవ్య మయి సర్వమహీశ్వరగుప్త మై సప
ర్యోత్కటమైన పెద్దసభయొప్పెనుతించుచువిక్రమప్రభున్.

క. ఒకయూ రొకపల్లియమఱి
యొకపట్టన మనుచు ననఁగ నొప్పనె జగతిన్
సకలస్థలముల సభలై
సుకలుని విక్రముని మెచ్చె సురుచిరగరిమన్. 64

క. ఏతాదృగ్విధసత్కా
ర్యాతతమతి యగుచు విక్రమార్కమహారా
జేత డేఁ బ్రజలం బ్రోచుచు
భూతల మేలుచును సుగుణభూషితుఁ డయ్యెన్. 65

క. ఆతనిసత్కారములకుఁ
బ్రీతిం గొని యెల్లవారు విజయపురశ్రీ
జేతముల మెచ్చి తద్వశు
లై తఱిమిరి కీర్తికాంత నటు నింగి పరవన్. 66

మ. కృతు లెన్నో రచియించినసత్కవులు తత్కీర్తిం దిగంతంబులన్
సతమున్ మెట్టఁగఁ జేయువా రగుచు నా క్ష్మానాథునిం జేరి సం
స్తుతు లొప్పం గృతు లిచ్చి రాతఁడును సంశోధించి చేకొంచుఁ దా
నతిసత్కారము లాచరించిమనిచెన్ హాహా యనన్ లోకముల్.

క. ధనవాంఛారతమతులై
తనకవులును దన్నుఁ జేరి తత్పరతఁ గనుం
గొన నైరి దాన భాషా
వనితయు గర్వంబు విడువ వలసిన దయ్యెన్. 68

కీర్తికాంత సరస్వతితో సంభాషించుట

వ. అట్టియవసరంబునఁ గీర్తికాంత సరస్వతిచెంతకుం జని జయపు
రాధినాథుండు లోకంబునం గలయెల్లవారికి ననికార్థంబు లొ
సంగుచుండుటం జేసి వారెల్లరును శ్రీదేవిపక్షంబువారై
నిన్నుసరకుగొనక నన్ను వెడలం గొట్టుచున్నవారు నాగతికి
నీ వేమిచెప్పెదవు నీవు నలంతివి కావు నీకును బెద్దబా
గంబు కలదు కావున నాలసింపక నీవారి నెల్లం బిలువం బంచి
వారి నెల్ల నడంప జతనింపుము నీకును నాకును స్థిమితత్వంబు
నిలువరింపు మని ప్రార్థించినఁ బలుకుంబోఁటి మేఁటి యయ్యొ
నాఁటికి సిరస్థితి నొందవలసినదానై కుందుచు మందమందం
బుగా నమ్మందగమన కిట్లనియె 69

ఉ. ఓడితి నేను నాదుబల మోడిగిలెన్ గదె నాకు నిల్వఁగా
నీడయు లేకపోవుటలు నిశ్చయ మయ్యెను గాన నియ్యెడన్
మోడుపుఁ గేలు ఫాలమున మోపుచు నోపికతోడ లచ్చినిన్
వేఁడి మనంగ నాతలను వీరిడిబమ్మ లిఖించె నక్కటా. 70

చ. నినుఁ గన నాకు నమ్మలిక నిల్వఁగ వచ్చెడు నీకు నిల్వఁగా
నను వగఁ బోటు లేనిగతి యయ్యెను లచ్చి నిను న్వెలార్పఁగా
మన మొనరించు టబ్బురమె మానిని నేనును నీకు నట్టికీ
డొనరుచుదాన నయ్యెదన యో కృతః లక్షఘునసాధనంబులన్.

వ. నేను నీచెలిమిం బెడబాయుటయ కాక యేకాలంబు నంతః
పురంబు నకుం బోక పేరోలగంబున మాత్ర మాయామయను

గ్రహంబు కోరి సేవించుచు నుండునట్లు సమయంబు నడపి వచ్చితి నీ వి.క నన్నుం బాసి నీయిచ్చ వచ్చినచొచ్చునం తా మ్మని వేగిరించిన నమ్మింంచుఁబోఁడి చేయున దెద్దియు లేక యేమియు నొండు వాకొక వీఁకమెయి వెలవెల్లనై మాఱు మొగంబు వెట్టి వెడలి చనియెనంత. 72

కీర్తికాంత దేశదేశములు పరిభ్రమించుట

ఉ. వేదురు వోలె వీథిఁ బడి వెక్కలు సూచుచు నేగుదానినిం
వేఁ దరుమంగ వెన్కొఱిరి వెక్కలు సూడకు నిల్వఁ బోకు నీ
వీదరి నాడఁ బోకు మని యిందిరబంధుగు లెల్లదిక్కులన్
జోఁ దరలించి రెచ్చఁగఁబ్రమోదముతోఁగరతాళసంగతుల్.

వ. అంత నక్కాంతయు. 74

క. ఆయూరినుండి యొకయూ
రాయూరను నట్టులైన నవల మఱొకయూ
రాయూర నుండఁ బట్టమి
నీయూ రాయూరను నాక యెల్లెడఁ దిరిగెన్. 75

చ. ఒకగడి నైన నొక్కకడ నుండెద నో యని విశ్రమింపఁ బో
నొకరుఁడు గాక పెక్కగట నుండఁగ నీయక పాఱఁ ద్రోలఁగా
సకలధరాతలంబునను సారెకు మెట్టుచు నూళ్ళు ప్రోళ్ళు నొ
ద్దిక చెడ నూర్పువుచ్చుటయుఁ దీరని దమ్మ్యఁబరిభ్రమించుటన్.

చ. జనవిభుఁ డొక్కసత్కృతి నెసంగఁగఁ జేసినఁగీర్తికాంతయున్
జనవతి యొక్కదేశము వెసం జనునట్టిద యమ్మ్య నెమ్మ్యడన్

గనుఁగవ ఱెప్ప వ్రాలిచెడికాలము మాత్రము నైన నేద వా
వను దిరముండ లేఁదయి బమ్మరిలుక్ సకల ప్రపంచముక్.

సీ. జనపదంబుల కేగ జను లుండ నీ రని
వనుల కేగిన నట మునులు గలరు
కోయగూడెముల నేగొంద లేద యనిన నా
గరకత వాస్త్రకుం గలిగియుండెఁ
గొండలోయలఁ జేరి పండి యుండెద నన్న
వ్యాధు లందందు వేటాడుచుండ్రు
నీర్వాములకు నేగి నిలిచి యుండెద నన్న
నోడబేహారు లం దుందు రెపుడు

తే. ధరణిఁ దల దాఁచుకొనుట కేతలమునందు
దా వొకింతయుఁ గానక తల్లడిల్లి
ప్రబల జవసత్వములు దినక్రమమున నది
తత్తఱంపడి సంద్రముల్ దాఁటి పోయె. 78

సీ. కడఁగి పాల్కడలితోఁ గౌఁగిలింతలఁ దేలి
కైలాసగిరిమీఁదఁ గాలుపెట్టి
మలపట్టి ఱేనితోఁ జెలికారు మొనరించి
గిబ్బరాయనిమీఁదఁ గెరల కక్కి
జిక్కరాయనితోడ నెక్కసక్కెము లాడి
యలవేలుపుంగారు నక్కుఁ జేర్చి
వెలిమ్రాఁకుతోఁ గోరికలనెల్ల నెలకొల్పి
చిలువమ్రేలికతోడఁ గలసి మెలసి

తే. నారదమునీంద్రులం దొట్టివారిఁ గెలిచి
యలుముకొని ముజ్జగంబుల యందు విరిసి
ప్రోడ యై తిరు గాడుఁ బ్రభూతసుగుణ
వర్తి యయి పొల్చువిక్రముకీర్తికాంత. 79

అలక్ష్మీలక్ష్మీసంవాదము.

వ. ఇట్లు విక్రమదేవమహీమహేంద్రునికీర్తికాంత దినదినప్రవర్ధమానయై సవనవత్వంబు నొందుచు జగత్త్రయం బాక్రమించి నిత్యసంచారము గావించుచున్న దనియు వాగ్దేవత మంగళదేవతం జేరి బ్రదుకుచున్న దనియు మంగళదేవత మహోన్నతిం గాంచి మహారాజవల్లభ యై వేసివేయక మహావైభవాతిశయంబునందులఁదూఁగుచు నిజప్రభుత్వంబుఁగ్గడింపఁజేయుచున్న దనియు విని జ్యేష్ఠాదేవి తనకును విక్రమదేవుని వీర్యంబున న్నిలువ నీడ లేకపోవుచున్న దనుసాధ్వసంబున నొక్కనాఁడు తన చెల్లెలికడకు వచ్చి తదత్లాడం బంతయుఁ దేటతెల్లంబు గావించుచు ని ట్లనియె. 80

ఉ. ఎల్లెడ నేను సత్కవులయిండ్ల మనీషులయిండ్ల నొండ్ల కీ
నుల్లము సేయుచు న్మెలఁగుచుండెడువారలయిండ్లసత్క్రియల్
దెల్లముగా నొనర్చుటకుఁ దీరినవారలయిండ్ల సత్యవా
క్సల్లలితాత్ములై చనెడుసాధులయిండ్ల వసించుచుండుదున్.

సీ. వీరియిండ్లు నాకు వారిజగర్భుండు
వ్రాసి యిచ్చెఁ గాపురంబు లొనర్ప

సందుఁ గవులయిండ్లు లానందజనకముల్
సతతవాసమునకు సారసాక్షి. 82

శా. ఈవే విక్రముఁ బ్రోత్సహించిననునా యిండ్లన్ సదావాసముం
గావింపన్ గతి లేనియ ట్లొనరుపం గా నెంచి తట్టే మదిన్
నీవు న్నేనును దోడఁబుట్టువుల మై నీర్వాయికిం బుట్టమే
యావిన్నాణము వీటిఁబుచ్చి నను రాయం జెల్లునే చెల్లెలా!

ఉ. నీవు వరింతు కొండఱను నేను వరింతును గొందఱన్ జగం
బీవగఁ బంచుకొంటిమి కదే సమయం బది వమ్ము చేసి నీ
వీవరుసన్ మదీయుల గ్రహింపఁగ వచ్చుట రాచపాడియే
నీవిధ మెవ్వఁడైన వినెనే నిది కా దని బుద్ధి చెప్పఁడే. 84

క. నీవారియిండ్ల కెపుడే
నే వచ్చితినే గయాళి! నీ వేమిటికే
నావారియిండ్ల కరుదే
నీవిధ మది నాకుఁ జూడ నివ్వెఱ గయ్యెన్. 85

ఆ. అక్క యనెడిమాట యొక్కింతయు
లేకపోయె నీకు లోకమందు
నాకు నిలువ నీడ లేకుండఁ జేయుట
యగు నటంచుఁ దలఁచి తట్టె చెట్ట. 86

సీ. కవులయిండ్లకుఁ బోవఁ గలవు నీ వని నన్నుఁ
వైభలింగ నడచిరి గడుసువాళ్లు

సాధుసజ్జనులపంచం జేరుకొనఁ బోవఁ
బోఁ పొమ్మనుచు నన్నుఁ బొడిచిపుచ్చి
చేజోలికిం బోవ కెపుడు బొంకనివారి
కడ కేగ రాకు పొకాలు మనిరి
కులధర్మకర్మముల్ సలుపువిప్రులపొంతఁ
బోయిన మెడఁ బట్టి పొయ గెంటి
తే. లేవని నే మున్ను ప్రేమింతు నెవరు హితులొ
వారివారియింట్లకుఁ బోవఁ జేర నీక
త్రిట్టి దిగపాఱఁ బోసి పో నెట్టి రింక
నేమి సేయుదు నెటు చొత్తు నేది దిక్కు. 87

వ. అని మిగుల వగలం బొగలునలక్ష్మిం జూచి మహాలక్ష్మి
గర్హించుచు ని ట్లనియె. 88

క. నీ వక్కవనుట నిక్కము
నీవర్తన మెంత యేని నీతివిహీనం
బై వెలయు నీపయిం గృపఁ
గావించుట పాపహేతుకము గదె సుమతీ. 89

శా. తోడంబుట్టినదానవైన నినుఁ జేతోవీథిఁ బ్రేమించి నీ
తోడం గూడి మెలంగినన్ దురితముల్ తోతెంచెడిం. దొయ్యలీ
పాడం జొచ్చితి ధర్మసన్నములు పాపం బన్న పక్కద నీ
వేడ న్నాప్రజఁ గూడఁ బట్టుకొన లేదే విన్ము వాక్రుచ్చెదన్.

సీ. సత్యహరిశ్చంద్రుసామ్రాజ్యము హరించి
వల్లకాటం బెట్టి వంప లేదె
నలచక్రవర్తినిఁ గలధనంబు హరించి
బానిసీనిగఁ జేయఁ బూన లేదె
ధర్మరాజాదులద్రవ్య మెల్ల హరించి
తలఁ దాఁచుకొనియుండఁ జలుప లేదె
వీరరుద్రునిరాజ్యవిభవ మెల్ల హరించి
కారాగృహంబునఁ గట్ట లేదె
తే. ప్రతియుగంబున నీ విట్లు ప్రతిఘఁ బూని
నాకుఁ బ్రేమాస్పదులసర్వలోకవిదుల
నెందఱినో పట్టి పల్లార్చి తిట్టినిన్ను
నక్క యని గిక్క యని మెంచు టర్హ మటవె. 91
శా. నీకేలోకమునందు నేగృహమునం దింతేని తా వుండ దో
రాకాసీ! చను మెందుభూములను జేరం గాని-చో విక్రముం
డీకాలంబున నీవినాశమున కై యేప్రొద్దు చింతించెడిన్
లోకాతీతపరాక్రముం డనుచు నీలోనెంచు మాభూపతిన్.
తే. నీదుపే రన్న నాతఁడు నేయి వేల్వ
బగ్గు మని మండునగ్గి నాఁ బ్రబలు నిన్నుఁ
గాంచె నేనియు నినుఁ బట్టి కాల్చి పుచ్చు
బ్రదుకుపై నిచ్చ గల దేని కదలి పొమ్ము. 93
క. పోకున్న నిన్ను జే నా

లోకేశ్వరుతోడఁ జెప్పె లోలోపున నే
పోకాఱి. పో నోనగ్చెద
వాకొన కొం డేగు మిచటు వాసి వడి వడిన్. 94

రాజ్యలక్ష్మి విజయంబు గాంచుట

వ. అని కిసిసి పలికినం బలుక నోడి వాడినమోముతోడఁ దల వంచుకొని చేష్టలు దక్కి జ్యేష్ఠాదేవి బ్రదికి యున్నం జూచు కొంద మని ప్రాణభయంబునం బాఱి పరభూములం జేరు కొనియె నట్లు పెద్దమ్మం బాఱఁ ద్రోలి కీర్తికాంతం బ్రపంచం బెల్లఁ బరిభ్రమింపం జేసి ఢామడాంబరాదులం బరవిషయం బులఁ బరిభ్రమింపం జేసి సరస్వతిం దనపరిచారికం గావించు కొని విజయంబుగాంచి భూదేవితో సఖ్యంబు చేసికొని వాసిం గాంచిన రాజ్యలక్ష్మి విజయలక్ష్మీనామంబు వడసి భూమండ లాఖండలుం డైన విక్రమార్కమహారాజుం బేడఁబాయక.

సీ. అంతఃపురములందు నాస్థానములయందు
నాదంబులయందు సతివలందు
వాహనంబులయందు వారణంబులయందు
నాలమందలయందు సజములందు
గోష్ఠంబులందును గొలఁచుకొట్టులయందు
వనములయం దుపవనములందుఁ
బ్రాసాదములయందుఁ బ్రాకారములయందు
మాడుగులందను మఱిగలందుఁ

తే. జప్పరంబులయందు రాచవీథులందుఁ
గాయమానములందు మార్గంబులందు
రాజభూషలయందు విరాజమాన
యగుచుఁ దిరముండి లోకవిఖ్యాతిఁ గాంచె. 96

వ. అట్లురాజ్యలక్ష్మీసమేతుండైనవిక్రమమహీమండలాఖండలుండు

విక్రమదేవుని రాజ్యపాలనము

సీ. మంత్రియుగంధరు మాద్రివా గని పేర్మి
గలమంత్రులం జెంత నిలుపుకొనియుఁ
ద్రిదివేశుగురునకు దీఁటు వచ్చినవిద్వ
దగ్రేసరులఁ జెంత నాఁగికొనియుఁ
గాళిదాసాదిసత్కవులకుం బురు డైన
కవిశల్లజులఁ జెంతఁ గట్టుకొనియుఁ
దుంబురునారదాదుల కైన వచ్చుగ
యకముఃఖుల జెంత నలుముకొనియు
తే. నుక్కుతునుకలై కత్తియు మొక్కపోని
వీరభటులఁ బెక్కురఁ జెంతఁ బెట్టుకొనియుఁ
బూజ్యసామ్రాజ్యమును బొందిపొలుపుమిగిలి
విక్రమార్కమహారాజు వెలయుచుండు. 98

ఉ. అక్షరలక్ష లిచ్చి కవితాంగనఁ బ్రోచినభోజరాజు నా
నక్షయ మైనవిత్త మిడి యార్యకవీంద్రుల నాదరించి ప్ర
త్యక్షరసప్రపూరితమహాకృతులన్ రచియింపఁ జేసి య

ధ్యుతిఁ గాంచి మించె వసుధాధిపుఁడాతఁడు విక్రమాఖ్యుఁడై.

శా. షట్ఛాస్త్రంబులఁ బ డితోత్తములఁ బజ్జన్నిల్పుకొంచున్ ధరి
త్రీట్ఛాస్త్రంబులఁ బోనిశాసనము లెన్నే చేసి ధర్మంబు లు
ద్వీట్ఛాత్రోగ్రగభక్తిసాక్షికముగాఁ బృథ్విం బ్రతిష్ఠించి భూ
రుట్ఛోచ్చాయ్యాఘము లెల్లఁ బాపి యతఁ డారూఢప్రతిష్ఠుండగున్.

తరుతటాకాదిసంతానము లందందు
సకలోపయోగ ప్రాసరణి నిలిపి
వ్యవహారదక్షు లై హారువుమీజినకులీ
నులఁ బదస్థులనుగా లలి నొనర్చి
తనరాజ్యమున నున్న జనుల నందఱఁ గన్న
జను లట్లు చూచుచుఁ జనువు చేసి
పదియు నెన్మిది యగుపరగణాలం గల
మేలుకీళ్ళం దాన మిసిమిఁ గాంచి

తే. రామరాజ్యంబు పోలికి రాజ్య మెసఁగ
ధర్మసంస్థాపనము చేసి నిర్మలగతి
నేలుచున్ విక్రమక్షమాపాలుఁ డలరు
నాయురారోగ్యపుత్రపౌత్రాభివృద్ధి. 101

క. అని కథకుఁడు శ్రోతలకున్
వినిపించె వీను లలర విక్రమదేవా
వనినాథదివ్యచరితము
వినినం జదివినను మిగుల విజ్ఞాన మగున్. 102

ఉల్లాసాంతము.

మ. శతమన్యుం బురుడించుచుం జయపురీసామ్రాజ్యసింహాసన
స్థితుం డై సర్వజనానురంజకముగా దేశంబుం బాలించుచుం
క్షితినాథాగ్రణి యై మహోన్నతగతిం జెన్నొందుచుం సత్కవీ
ణ్ణుతుం డై విక్రమదేవవర్మ జగతిం నూఱేండ్లు వర్ధిల్లుతన్.

క. కవిసార్వభౌములం దన
దవునాస్థానమ్మునందు ననుఁగులు వోలెం
దవిలించుకొంచుఁ గృతులం
భువి నెన్నిక కెక్కి విక్రముఁడు పెంపొందున్. 104

శ్లో. దిశతు భువనభర్తా మంగళం భూమినేత్రే
ప్రణుతవిమలరాజన్యాన్వయే విశ్రుతాయ
కవికులసహకారశ్రీవసంతాయ నిత్యం
జయపురవరరాజ్యశ్రీయుతా మాసఘాంశు. 105

గద్యము.

ఇది శ్రీమత్కవిసార్వభౌమ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి
ప్రణీతం బయిన విజయలక్ష్మీవిలాసం బను
నపూర్వప్రబంధంబున సర్వంబును
షష్ఠోల్లాసము.